సమావేశము - III
వాల్యూము - III
నెం. 7

వెల : రూ. 11-00
7 అక్టోబర్, 2015
బుధవారము,
(శక సం. 1937,
అశ్విన్ - 15)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రశ్నోత్తరాలు | ... | 01 |
| 2. | లఘు చర్చ : | | |
| | (1) వాటర్ గ్రిడ్‌పై చర్చ | ... | 13 |
| | (2) వాటర్ గ్రిడ్‌పై పంచాయితీ రాజ్ శాఖా మాత్యుల సమాధానం | ... | 31 |
| 3. | గణాంక వివరముల పట్టిక | ... | 45 |

# తెలంగాణ శాసనసభ పరిషత్

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

(మూడవ సమావేశపు రెండవ విడత సమావేశము – ఏడవ రోజు)

## బుధవారం, అక్టోబర్ 7, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

I. ప్రశ్నోత్తరాలు :

**జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో పార్కింగ్ ఫీజు**

ప్రశ్న నెం.836(1)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జిహెచ్ఎంసి పరిధిలో పార్కింగు రుసుం వసూలుకు అనుమతించిన ప్రాంతాలేమిటి?

ఆ) ఏ ప్రాతిపదికన పార్కింగ్ రుసువమును నిర్ణయించడమవుతుంది, అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా వుందా?

ఇ) కార్పోరేటు ఆసుపత్రుల వద్ద పార్కింగ్ రుసుం వసూలుకు అనుమతించడమయిందా?

ఈ) లేనట్లయితే, అనధికార పార్కింగు రుసుం వసూలుపై తీసుకుంటున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు తరపున గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు): అ) జిహెచ్ఎంసిలో 53 పార్కింగ్ ప్రదేశాలు ఉన్నాయి. అవి నాంపల్లి, గోల్కొండ, చాచా నెహ్రూ పార్క్, ఆయకార్ భవన్, బిఆర్కె భవన్ రోడ్డు, ఆబిడ్స్‌లోని మెట్రో షూజ్, ఆబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, పుత్లిబౌలి, కలెక్టరేటు దూరసంచార్ భవన్, సింగర్ కామత్ లేన్, కామత్ హోటల్, ఫిరోజ్ గాంధీ పార్క్, సుల్తాన్ బజార్, కెఎఫ్‌సి హిమాయత్‌నగర్, నారాయణ గూడా ఫ్లై ఓవర్, హిమాయత్ నగర్ స్ట్రీట్ నెం.2, హిమాయత్ నగర్ స్ట్రీట్ నెం.19, ఇందిరాపార్కు 2వ గేట్, అప్పర్ ట్యాంక్‌బండ్, జిహెచ్ఎంసి ఖైరతాబాద్, యూసఫ్‌గూడ, 53 నెక్లెస్ రోడ్డు, 85 ఐసిఐసిఐ ఖైరతాబాదు, జినాబ్ కాంప్లెక్స్ అమీర్‌పేట్, రోడ్డు నెం.1 బంజారాహిల్స్, రాజ్‌దూత్ హోటల్, రవీంద్రభారతి ఎదురుగా, షాదాన్ కళాశాల ఖైరతాబాద్, చందానగర్ బిహెచ్ఇఎల్, అపోలో చందానగర్, చైతన్య కళాశాల చందానగర్ మొయిన్ రోడ్డు, స్వాగత్ హోటల్ చందానగర్ మొయిన్ రోడ్డు, మియాపూర్, స్వప్నలోక్ కాంప్లెక్స్, సర్దార్ పటేల్ రోడ్డు, ఎస్.డి.రోడ్డు, పి.జి.రోడ్డు, ఆర్.పి.రోడ్డు, ఘాష్ మండి రోడ్డు, క్రొత్త పాస్‌పోర్టు కార్యాలయం, రాణిగంజ్ వీధి, సికింద్రాబాద్ పాత జైలు, సికింద్రాబాదు జనరల్ మార్కెట్, ప్యారడైజ్ క్లాసిక్ పోలో, యశోద ఆసుపత్రి, పాంటలూన్స్, ఎస్.డి.రోడ్డు ఎదురుగా, జస్ట్ ఫర్ యు, కామత్ హోటల్, పాత గాంధీ ఆసుపత్రి, మలక్‌పేట చర్మాస్, ముసారామ్‌బాగ్ ప్రాంతం, అఫ్జల్‌గంజ్‌లోని నేషనల్ లాడ్జ్ ముందు.

ఆ) గడచిన సంవత్సరాలలో నిర్ణయించిన ధర కన్న 10 శాతం అదనపు ధరను నిర్ణయించి టెండర్ల ద్వారా పార్కింగ్ స్థలాలను కేటాయించడమయింది. జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని ప్రదేశాలలో పార్కింగ్ రుసుము ఒకే విధంగా వుంది.

ఇ) అవునండీ. వారి సొంత వాణిజ్య వ్యవహారాల ప్రకారం వారి సొంత ఆవరణలలో కార్పోరేట్ ఆసుపత్రులు పార్కింగు రుసుములను విధిస్తున్నాయి.

ఆసుపత్రుల వెలుపల, అధీకృత పార్కింగ్ ప్రదేశాల విషయంలో, జిహెచ్ఎంసి టెండర్ల ద్వారా కేటాయించిన పార్కింగ్ ఫీజును వసూలు చేస్తున్నది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా,

పార్కింగ్ రుసుము వసూలు చేయడానికి అనుమతించిన ప్రాంతాలేవని అడుగగా, గౌరవ మంత్రివర్యులు వివరాలన్ని కూడా ఇవ్వడం జరిగింది. దీనిలో ప్రధానంగా మాకు కొట్టవచ్చినట్లుగా కనబడేది ఏమిటంటే, రోడ్లు వెడల్పు చేయాలనే సదుద్దేశంతోటి లిబర్టీ నుండి నారాయణగూడా వరకు రోడ్డు వైపున ఉన్నటువంటి ఇళ్లన్నీ కూలగొట్టి రోడ్డును వెడల్పు చేశారు. కానీ, వెడల్పు చేసినటువంటి స్థలాల్లో మొత్తం కూడా పార్కింగ్‌కి కేటాయించడం జరిగింది. అసలు రోడ్లు వెడల్పు చేసిన ఉద్దేశం ఏమిటి? మినర్వా హోటల్ దగ్గర ఫుట్‌పాత్ మీదనే పార్కింగ్ స్థలం పెట్టడం జరిగింది. అసలు ఫుట్‌పాత్‌లు ఉంటాయా, ఉండవా? అసలు ఫుట్‌పాత్‌నే పార్కింగ్ స్థలాలుగా నిర్ణయిస్తున్నామా? ఫుట్‌పాత్ స్థలాలు గానీ, పార్కింగ్ స్థలాలు గానీ నిర్ణయించేటువంటి నియమాలు ఏమిటనేది ప్రత్యేకంగా తెలియజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉదాహరణకు ఆబిడ్స్‌లో ఉన్నటువంటి పార్కింగ్ స్థలంలో ఇంత సమయానికి ఇంత రుసుం వసూలు చేయబడుతుంది అన్నట్లుగా నిర్దిష్టంగా ఒక పద్ధతి ఉంటుంది. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా గుర్తించినటువంటి పార్కింగ్ స్థలాల్లో ప్రైవేటువారు ఇష్టారీతిగా రుసుం వసూలు చేస్తున్నారు. ఒకరు రూ.10/- వసూలు చేస్తరు, ఒకరు రూ.20/- వసూలు చేస్తరు, ఒకరు రూ.50/- వసూలు చేస్తరు. దాంతో రుసుం వసూలు చేసేటువంటి పద్ధతిలో ప్రభుత్వానికి అజమాయిషీ అనేటువంటిది లేకుండా ఉన్నది. కాబట్టి, నిర్దిష్టంగా ఈ ప్రమాణాల ప్రాతిపదిక మీద ఎంత పార్కింగ్ ఫీజు నిర్ణయించాలనే ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? దానిని కనీసం వార్తా పత్రికల ద్వారా నైనా ప్రకటన చేసినట్లయితే ప్రజలకు పార్కింగ్ రుసుముపై అవగాహన కలిగేటువంటి అవకాశం ఉంటుంది.

అదేవిధంగా, ఆసుపత్రుల వద్ద వసూలు చేసేటువంటి పార్కింగ్ రుసుం మున్సిపాలిటీకి వెళుతుందా, ఆసుపత్రుల యాజమాన్యానికి వెళుతుందా? అసలు వసూలు చేసినటువంటి రుసుం నిర్దిష్టంగా ఎవరికి పోతుందనేది తెలియదు. ప్రత్యేకంగా ఏ, ఏ ఆసుపత్రుల్లో మున్సిపాలిటీ వసూలు చేస్తుంది. ఏ, ఏ ఆసుపత్రుల్లో, ఆసుపత్రుల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి అనేటువంటి సమాచారం ప్రజలకు తెలిస్తే ప్రజలకు కొద్దిగా ఉపయుక్తంగా ఉండేటువంటి అవకాశం ఉంటుంది. ఈ ప్రశ్న వేసిన ఉద్దేశం కూడా ప్రజలకు సరైనటువంటి సమాచారం ఉండాలనే దృక్పథంతోనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. అందుకని గౌరవ మంత్రి వర్యులు పార్కింగ్ రుసుం వసూలుపైన సవివరమైన సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, పార్కింగ్ స్థలాలనేవి గతంలో ట్రాఫిక్‌ను బట్టి, అక్కడ ఉండేటువంటి స్థలాలను బట్టి ఎంత రుసుం వసూలు చేయాలని నిర్ణయించడం జరిగింది. ప్రతి సంవత్సరం దానికి అదనంగా 10శాతం రుసుం పెంచి టెండర్‌లు పిలిచి, వాటి ద్వారానే సదరు టెండరు దారులకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది. ప్రైవేటుగా ఎక్కడా కూడా పార్కింగ్ ఫీజు వసూలు చేసేటువంటి పద్ధతి లేదు. అదేవిధంగా పబ్లిక్ స్థలాల్లో నిర్ణయించినటువంటి పార్కింగ్ స్థలాల్లో వసూలు చేసేటువంటి రుసుం ఏదైతే ఉందో, అదే రుసుం పట్టణంలో ఉన్నటువంటి మొత్తం ఆసుపత్రుల వద్ద కూడా వసూలు చేయడం జరుగుతుంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో వసూలు చేసేటువంటి పార్కింగ్ రుసుం విషయం ఇంతవరకు ప్రభుత్వం దృష్టికి రాలేదు. ప్రైవేటు ఆసుపత్రులు పార్కింగ్ రుసుం వసూలు చేసే విషయంపై గౌరవ సభ్యులకు ఏమైనా సమాచారం ఉంటే, దానిని ప్రభుత్వానికి అందజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

అదేవిధంగా ఒకటి, రెండు స్థలాల్లో ఫుట్‌పాత్‌ల్ని పార్కింగ్‌గా వాడుతున్నారని గౌరవ సభ్యులు తెలియజేయడం జరిగింది. అటువంటి స్థలాలను గుర్తించి గౌరవ సభ్యులు రాతపూర్వకంగా ఇస్తే, తప్పకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపడతామని, అదేవిధంగా, కేవలం కేటాయించినటువంటి పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్కింగ్ రుసుం వసూలు చేసేటువంటి చర్యలు చేపడతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### స్కైవేస్, మల్టీ లెవల్ గ్రేడ్ సెపరేటర్లు మొదలైన వాటి నిర్మాణం

ప్రశ్న నెం.887(3)

సర్వశ్రీ కొంపల్లి యాదవ రెడ్డి, డా. పల్ల రాజేశ్వర్ రెడ్డి, సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.లు, :- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జంట నగరాలలోని రద్దీని తగ్గించడానికి స్కైవేలు, మల్టీ లెవెల్ గ్రేడ్ సెపరేటర్స్, ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే ఆ ప్రయోజనం కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక వివరాలు ఏమిటి; ఈ విషయంలో గురించిన ప్రదేశాలు ఏవి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరపున గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):

అ) అవునండీ.

ఆ) హెచ్ఎంఎ–2041 కోసం సమగ్ర రవాణా అధ్యయనం (సిటిఎస్) ఆధారంగా, గ్రేటర్ హైదరాబాదుకు అత్యంత ప్రాధాన్యతా ప్రాజెక్టుగా వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించడమవుతున్నది. నగరంలోని దీర్ఘకాల అవసరాలను తీరుస్తూ హైదరాబాదును గ్లోబల్ స్మార్ట్ సిటీగా తయారుచేసే గొప్ప లక్ష్యంతో మల్టీ ప్రాంగ్డ్ డెవలప్‌మెంటు ఫిట్టింగ్‌గా స్కైవేలు, ప్రధాన కారిడార్లు, ప్రధాన రోడ్లు, ఇతర రోడ్లు, గ్రేడ్ సెపరేటర్లు, ఫ్లైఓవర్లను కలిగివుంది. ఈ ప్రాజెక్టును దశలవారీగా చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

తదుపరి 1వ దశలో 20 కూడళ్లలో మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్లను నిర్మించాలని ప్రతిపాదించడమయింది. ఇప్పటికే టెండర్లను పిలవడమయింది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇటువంటి మంచి ఆలోచనలు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. It is a commendable decision. ఎందుకంటే, గత రెండు, రెండున్నర దశాబ్దాలుగా ట్రాఫిక్‌తో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, ఇది చాలా గొప్ప నిర్ణయం. కానీ, దీనిలో ఇర్వై కూడళ్లను తీసుకున్నామని అన్నారు. వాటిని ఏ ప్రాతిపదిక పైన తీసుకోవడం జరిగింది? What was the mechanism adopted to select these junctions? ఇర్వై కూడళ్లు అని చెప్పారు మంత్రి గారు. వాటి పేర్లు కూడా తెలియజేస్తారని ఆశిస్తున్నాను.

అదేవిధంగా ఈ ఇర్వై కూడళ్లు పూర్తి చేయడానికి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల సమయం కేటాయించింది. ఈ ఇర్వై కూడళ్ల పని పూర్తి చేయడానికి చాలా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కానీ, ఖచ్చితంగా ఈ రెండున్నర సంవత్సరాల్లో ఈ పనులను పూర్తి చేయాలి. ఒకవేళ చేయకుంటే, అగ్రిమెంట్‌లో ఆ కంపెనీల నుండి ఫైన్ వసూలు చేసేటువంటి షరతులు ఏమైనా ఉన్నాయా అనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్(నామినేటెడ్) : అధ్యక్షా, 20 కూడళ్లల్లో Multi level fly overs నిర్మించడం జరుగుతుందని గౌరవ మంత్రి వర్యులు వారి స్టేట్‌మెంట్‌లో తెలియజేయడం జరిగింది. ఏ, ఏ ప్రాజెక్టుల్లో ఈ ఇర్వై కూడళ్ల నిర్మాణం చేపడుతున్నారనేది వివరంగా తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, లకిడీకపూల్ నుండి బి.హెచ్.ఈ.ఎల్. వెళ్లడానికి దాదాపు గంటన్నర సమయం పడుతుంది. అలాగే లకిడీకపూల్ నుండి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లడానికి రెండు గంటలు పడుతుంది. ఇటువంటి ప్రాంతాల్లో ప్రయాణించే సమయంలో ప్రజలు కాలుష్యానికి గురవుతున్నారు. అందుకని పక్కాగా ఎప్పటిలోగా ఈ ఇర్వై కూడళ్లలో Multi level fly overs నిర్మించడం జరుగుతుందనేది తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి ఒక ప్రాశస్త్యం, చరిత్ర ఉంది. హైదరాబాద్ నగరం భారతదేశంలో నడిబొడ్డున ఉండటం, సమతుల్య ఉష్ణోగ్రత ప్రదేశం అవడం, విశ్వనగరంలోని ప్రజలు విభిన్న ప్రాంతాలకు అతీతంగా శాంతితో, సద్భావనతో కలిసిమెలిసి జీవించేటువంటి పరిస్థితి ఉంది. విశ్వనగరం యొక్క కీర్తిని, ప్రతిష్టను నిలపడం కోసమే ఈయొక్క బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి ఆలోచనల మేరకు ప్రవేశపెట్టడం జరిగింది.

దీనిని ప్రజల యొక్క అవసరాలైనటువంటి రవాణా, విద్య, నీటి సరఫరా, వైద్య, రిక్రియేషన్ మొదలగు సౌకర్యాల కోసం, అలాగే ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా, సకల సౌకర్యాలతో ఉండడం కోసం తీసుకున్నటువంటి ముఖ్యమైన కూడళ్లలో అక్కడ పని చేస్తున్నటువంటి సంస్థల నివేదిక ఆధారంగా అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి ఈ కూడళ్ల ఇంప్రూవ్‌మెంట్ కోసం ఈ సంవత్సరం కెబిఆర్ పార్క్ ఎంట్రెన్స్ కూడలి ఐబిఎం–రూ.47.98కోట్లతో అదేవిధంగా మహారాజ ఉగ్రసేన్ కూడలి, క్యాన్సర్ ఆసుపత్రి కూడలి, ఫిల్మ్‌నగర్ కూడలి, రోడ్డు నెం.45 కూడలి, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు కూడలి, ఎల్‌బి నగర్ కూడలి, బైరామల్ గూడ కూడలి, కామినేని ఆసుపత్రి కూడలి, చింతలకుంట చెక్‌పోస్టు కూడలి, రసూల్‌పూరా, ఉప్పల్ బయో డైవర్సిటీ పార్క్ కూడలి, మైండ్ స్పేస్ కూడలి, రాజీవ్ గాంధీ స్టాచ్యూ కూడలి, అయ్యప్ప సొసైటీ, బహదూర్‌పుర మరియు ఓవైసీ ఆసుపత్రి కూడలి వంటి కూడళ్ల పనుల నిమిత్తం మొత్తం రూ.1096కోట్ల విలువ గల పనులకు టెండర్లు పిలవడం జరిగింది.

అతి త్వరలోనే టెండర్లు ఫైనల్ చేసి గౌరవ సభ్యులు శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి గారు చెప్పినటువంటి నిర్ణీత గడువులోనే పనులు చేపట్టేవిధంగా నిబంధనలు కూడా రూపొందించడం జరిగింది. ఈ కూడళ్లు improvement అయిన తరువాత పట్టణంలోని ఇంకా రద్దీగా ఉన్నటువంటి కూడళ్లు చాలా ఉన్నాయి. అటువంటి ప్రాంతాల్లోని కొన్నింటిలో 111కిలో మీటర్లతో 7–స్కైవేస్ రూ.11,100కోట్లతో, 166కిలో మీటర్లతో మేజర్ రోడ్డు కారిడార్స్–11కిరూ.3,320కోట్లతో, 348కిలో మీటర్లతో మేజర్ రోడ్డు

సెక్షన్స్-68కి రూ.4,445కోట్లతో అలాగే, Junctions for Grade separation కి, 54 నెంబర్స్ ఉన్నాయి వాటికి రూ.1,019కోట్లతో, మొత్తంగా ఇతర రోడ్లు వచ్చి 1400కిలో మీటర్లకి రూ.2,100కోట్లతో నిర్మాణం చేయబడుతున్నాయి. అలాగే ఈ పట్టణం మొత్తాన్ని బాగుచేయాలంటే మనకు కావాల్సినటువంటి నిధులు రూ.22,784కోట్లు. అందులో ప్రథమంగా రూ.1000కోట్లతో 20కూడళ్లని వెంటనే పూర్తి చేయాలనే ఆలోచనతో టెండర్లు పిలవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.819 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడం జరిగింది.

## అంబేద్కర్ ప్రవాస విద్యార్థి పథకం

ప్రశ్న నెం.891(6)

శ్రీ సభావత్ రాములు నాయక్ ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

A) "అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం క్రింద" అందిన దరఖాస్తులు, మంజూరైన స్కాలర్‌షిప్‌ల సంఖ్య ఎంత?

ఆ) స్కాలర్‌షిప్ మొత్తాన్ని రూ.10లక్షల నుండి రూ.25లక్షలకు పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరఫున గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):

అ) ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి 247 దరఖాస్తులు విద్యార్థుల నుండి అందాయి. వాటిలో ఇప్పటివరకు రూ.18.90కోట్ల మొత్తం వ్యయంతో 189 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయడమయింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సభావత్ రాములు నాయక్: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులకు అంబేద్కర్ విద్యానిధి పథకం క్రింద మొత్తంగా 247 ధరఖాస్తులు రావడం జరిగింది. అందులో 129మందికి గాను రూ.18.90లక్షలు స్కాలర్ షిప్‌గా మంజూరు చేయడం జరిగిందని చెప్పడం జరుగుతుంది. కానీ, విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవాలంటే ప్రభుత్వం నుండి పొందేటటువంటి రూ.10లక్షలు సరిపోవడం లేదు. ప్రభుత్వం మంజూరు చేసేటటువంటి రూ.10లక్షలను రూ.25లక్షల వరకు పెంచాలని గిరిజన శాఖ వారు ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖ వచ్చి దాదాపు 8నెలలు గడుస్తున్నాయి. కానీ, ప్రభుత్వం దీనిమీద ఇంతవరకు చర్యలు ఏమీ చేపట్టలేదు. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

అలాగే భారతదేశంలో పి.జి. చేస్తే ఇతర దేశాల్లో ఈ స్కాలర్‌షిప్ క్రింద పి.జీ. చేయడానికి వీలు లేదని ఇంతకు ముందున్న ప్రభుత్వాలు ఒక నిబంధన పెట్టడం జరిగింది. విద్య అనేది జన్మ హక్కు. ఎంత చదువుకుంటే అంత మంచిది అనే రీతిలో ఉండాలి. కానీ, భారతదేశంలో పి.జీ. చేసిన తరువాత బయటి దేశంలో పి.జీ. చేయకూడదు అనేది కరెక్ట్ కాదు. అనేకమంది విద్యార్థులు బయటి దేశంలో పి.జీ. చేయడానికి దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం బయటి దేశంలో డబుల్‌పి.జీ. చేయడానికి అవకాశం లేదనే నిబంధనతో దరఖాస్తులను తిరస్కరిస్తున్నాయి. అలాగే బయటి దేశాలకు ఎక్కువగా బీద వర్గాలైన ఎస్సీ/ఎస్టీలు వెళ్లడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో పథకాలకు బ్రహ్మాండంగా నిధులు వెచ్చిస్తున్నారు. కాబట్టి, విద్యార్థులకు అంబేద్కర్ విద్యానిధి పథకం క్రింద అందజేసేటువంటి రూ.10లక్షలను రూ.25లక్షలకు పెంచాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ప్రతిభావంతులైన ఆర్థిక స్తోమతలేని షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఇతర దేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించడానికి Ambedkar Overseas Vidyanidhi పథకాన్ని 2013లో ప్రారంభించడం జరిగింది. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే 129మంది విద్యార్థులు లబ్ధి పొంది ఉన్నారు. దీనిలో ప్రత్యేకంగా విద్యార్థులకు సంబంధించినంతవరకు వారి Communicative Skills ని మెరుగుపరచడానికి, ప్రత్యేకించి TOEFL, ILETS లలో శిక్షణను ఇప్పించేందుకు అయ్యే ఖర్చులకు గానీ, GRE, GMAT లకు అయ్యే ఖర్చులకు గానీ, వీసా ఫీజు గానీ అదేవిధంగా విమాన రవాణాకయ్యే చార్జీలతోపాటుగా రూ.10లక్షలను రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా విద్యార్థులకు అందజేయడం జరుగుతున్నది. వాస్తవంగా ఈయొక్క పథకం ప్రతిభావంతులైన విద్యార్థులకు మేలు చేసేవిధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్, 2015లో Minimum Course ఉంటేనే ఉదాహరణకు TOEFL లోగానీ, ILETS లోగానీ GRE, GMATలవంటి డిగ్రీలో కనీసం 60శాతం మార్కులు పొందినటువంటి విద్యార్థులను మాత్రమే ఉన్నత చదువుల కొరకు ఇతర దేశాలకు పంపించాలనే ఆలోచన చేయడం జరిగింది. అందులో భాగంగానే మన విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లి అకాడమిక్ పరంగా,

ప్రమాణాల పరంగా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతోని ఇక్కడనే అన్ని స్కిల్స్ నేర్చుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దీనిని ఉపయోగించుకోడానికి ఈ సంవత్సరానికి SC Development Department ద్వారా 500మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇద్దామని ప్రభుత్వం అనుకుంటుంది. ఇంకా దరఖాస్తులు పరిశీలిస్తున్నాము.

**10.20 ఉ.** ఈ సెప్టెంబర్‌లో అడ్మిషన్స్ అయిపోయాయి. మళ్లీ జనవరిలో స్ప్రింగ్ అడ్మిషన్స్ ఉంటాయి. సాధారణంగా అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్‌లో సంవత్సరానికి రెండుసార్లు అడ్మిషన్స్ ఉంటాయి. మేము కేవలం ఆదేశాలకు మాత్రమే అనుమతులు ఇస్తున్నాము. షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను. అయితే గౌరవ సభ్యులు సూచించిన విధంగా రూ.10 లక్షలు గ్రాంటు సరిపోవడం లేదని మా దృష్టికి వచ్చింది. చాలా మంది విద్యార్థుల వద్ద నుండి కూడా మాకు లేఖలు వచ్చాయి. దానిని మేము స్టడీ చేస్తున్నాము.

మొత్తం కాలేజీలో కట్టాల్సిన ఫీజు, లివింగ్ ఎక్స్‌పెండిచర్, ఫ్లైట్ ఛార్జెస్, అన్నీ లెక్కవేసి త్వరలోనే దీనిని రివైజ్ చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. షెడ్యూల్డ్ తెగలకు సంబంధించినంత వరకూ ఈ స్కీమ్ ఇంకా అమలు చేయలేదు. షెడ్యూల్డ్ తెగల వారికి కూడా ఈ స్కీమ్‌ను వర్తింపచేయాలని ఆలోచిస్తున్నాము. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా

ప్రశ్న నెం. 871(7)

సర్వశ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు, డి.రాజేశ్వర్ రావు, పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సిలు.:- గౌరవనీయులైన ఇంధన శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో రాబోయే ఖరీఫ్ కాలం నుండి వ్యవసాయ రంగానికి పగటి సమయంలో 9గంటలు విద్యుత్‌ను సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఇంధన శాఖా మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి): అ) అవునండీ, రాబోయే ఖరీఫ్ కాలం నుండి వ్యవసాయానికి 9గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ఆ) దీనిని ఒక ప్రణాళికా బద్ధంగా చేయాల్సి ఉన్నది. దానికొరకు ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఆదేశించిన వెంటనే ట్రాన్స్‌కో, ఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్ అధికారులందరూ కూర్చొని ఏర్పాట్లు అన్నీ కూడా ప్రారంభించారు. దీనికిగాను ట్రాన్స్‌కో వారు రూ.948.72కోట్ల బడ్జెట్‌తో, ఎస్‌పిడిసిఎల్ వారు రూ.676.95 కోట్ల బడ్జెట్‌తో, ఎన్‌పిడిసిఎల్ వారు రూ.474 కోట్ల బడ్జెట్‌తో లైన్లు, పిటిఆర్‌లు, అదనపు సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారని తెలియజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ : ఇంతకు ముందు ప్రశ్నకి సంబంధించి మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారి సమాధానంలో కొంత సవరణ ఉంది. దాన్ని వారు తెలియజేస్తారు.

శ్రీ కడియం శ్రీహరి : ధన్యవాదాలు అధ్యక్షా, ఇంతకు ముందు గౌరవ శాసనమండలి సభ్యులు అడిగారు, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకము షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి కూడా అమలులో ఉంది. మైనారిటీస్‌ది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అది కూడా ఈ మధ్యనే ప్రభుత్వ ఆమోదం పొందింది. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మైనారిటీస్‌కు సంబంధించిన విద్యార్థులకు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం క్రింద వాళ్లు ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నది.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, పగటి పూట రైతులకు కరెంట్ 9గంటలు వచ్చే ఖరీఫ్ నుండి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తూ, మొట్టమొదటి సారిగా ఎన్నో రోజుల నుండి పగటిపూట కరెంట్ ఇవ్వాలి, రాత్రిపూట ఇవ్వడం వల్ల పాముకాటుతో, కరెంట్ షాక్‌లతో ఎంతోమంది రైతులకు ప్రమాదం జరుగుతున్నది. మన ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం. రైతాంగానికి ఎంతో ఊరట కలిగించే నిర్ణయం. గత ప్రభుత్వాల హయాంలో ఎన్నోసార్లు పగటి పూట కరెంట్ ఇవ్వాలని, 6 గంటలు ఇచ్చే దానిని 9గంటలకు పెంచాలని విజ్ఞప్తి చేసినా ఇవ్వలేదు. ఈ రోజు మంత్రిగారు 9గంటలు కరెంట్ ఇస్తామని చెప్పిన సందర్భంలో, పగటి పూట కరెంట్‌ను ఎన్ని ఫీడర్ల ద్వారా ఇవ్వాలని అనుకుంటున్నారు. అదే విధంగా సబ్‌స్టేషన్ల స్థాయిగాని, డిస్ట్రిబూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ స్థాయి ఏవిధంగా పెంచి పగటిపూట 9గంటల కరెంట్‌ను ఏవిధంగా సప్లై చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు 9గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు, చాలా సంతోషం. గతంలో కరెంట్‌కు సంబంధించి ఏ శాసన మండలి సమావేశాలు జరిగినా లాంతర్లు పట్టుకుని వచ్చే పరిస్థితి

ఉండేది. అటువంటి పరిస్థితి నుంచి, ముందు మూడు సంవత్సరాలు అని చెప్పి, ముఖ్యమంత్రి గారు ఒక్క సంవత్సరంలోనే ఆ విద్యుత్ బాధలను తీర్చేశారు. అయితే నాయొక్క ప్రశ్న ఏమంటే 6గంటల విద్యుత్ ఇచ్చినప్పుడే విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తూ ఉండేవి. కానీ గౌరవ మంత్రివర్యులు 9గంటలు నిరాటంకంగా ఇస్తామంటున్నారు కాబట్టి ఎలా ఇస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.రాజేశ్వర్‌రావు (నామినేటెడ్): అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు చెప్పినది చాలా ఆశాజనకంగా ఉంది. రైతుల గురించి కరెంట్ విషయంలో నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వచ్చిన తరువాత మొట్టమొదటి సక్సెస్ అయిన స్కీమ్ విద్యుత్‌కు సంబంధించినది. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ విషయంలో ప్రపంచంలోని అందరూ ఈ రాష్ట్రం అధోగతి అవుతుందని భావించారు. కానీ అది తప్పని నిరూపించారు. ప్రజల మన్ననలను పొందినది. రాబోయే రోజులలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తారని రైతులు, పారిశ్రామికవేత్తలు, ప్రతీ ఒక్కరూ ఎదురు చూస్తున్నారు కాబట్టి 9 గంటల విద్యుత్‌తోపాటు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేందుకు ఎల్లప్పుడూ రైతులకు కరెంట్ ఇస్తారని పూర్తి విశ్వాసం ఉన్నది. రైతులకు, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా ఇంకా ఏమైనా మార్గాలు ఉంటే పొందుపరచి అమలు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు వచ్చే ఖరీఫ్ నుండి 9గంటల విద్యుత్ ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచన గురించి వివరించడం జరిగింది. ఉత్పత్తి, సామర్థ్యం పెంపుదలతోపాటు రైతులకు పగటి పూట కరెంట్ ఇస్తామన్నారు. ఇప్పటి వరకు న భూతో న భవిష్యత్. గతంలో 6గంటలు, 7గంటలు ఇస్తామనీ, రాత్రి పూట ఇచ్చారో ఇవ్వలేదో తెలియదు కానీ రైతులకు సంతృప్తికరంగా ఉండే విధంగా కరెంట్‌సరఫరా జరగలేదు. స్వయంగా నా గ్రామంలో 2013వ సంవత్సరంలో కరెంట్‌వస్తుంది అని ఎదురు చూస్తూ ఉంటే, ఎప్పుడో ఒక సారి వచ్చేది. మాది సబ్ స్టేషన్‌కు చివరి గ్రామం. ఆ వచ్చిన కరెంట్ వలన ఆ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయే పరిస్థితి ఉండేది. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయాక కొత్తది బిగిస్తారా అంటే ఒక వారం పది రోజుల తరువాత, పంటలన్నీ ఎండిపోయిన తరువాత అప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ బిగించే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం ఒకసంవత్సరం నుండి గమనిస్తే ఎంత చివరి గ్రామం అయినా విద్యుత్‌లో వచ్చే పరిమాణం కూడా సరిగ్గా ఉండి, దాని సామర్థ్యం కూడా బాగానే ఉండి, ఎటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోకుండా ఉండే విధంగా చూస్తున్నారు. మొన్నటి వరకు రిపేరు చేయడానికి మొత్తం లారీల నిండా ట్రాన్స్‌ఫార్మర్స్ ఉండేవి, కానీ నేను మొన్న కోదాడ వెళ్లినప్పుడు అసలు ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా కనిపించడం లేదు, ఎందుకిలా జరుగుతోంది అంటే ఇప్పుడు అసలు ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడం లేదని సమాధానం వచ్చింది.

కాబట్టి ఆ విధంగా విద్యుత్ యొక్క సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా చేశాము. ట్రాన్స్‌కో, జెన్‌కోల ద్వారా సరైన చర్యలు తీసుకోవడం జరిగింది. కానీ 9గంటలు సరఫరా చేసేటప్పుడు సామర్థ్యాన్ని సరిగ్గా చూసుకుని, ఇస్తున్నామన్న క్రెడిట్‌ను కాపాడుకునే విధంగా ప్రజల వద్దకు ఎక్కడికి పోయినా కూడా ప్రభుత్వాన్ని మెచ్చుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు కరెంట్ గురించి సరైన చర్యలు తీసుకున్నారనే మాట వచ్చింది. మా గ్రామంలో నేను చూశాను. కరీంనగర్ జిల్లా కోహెడ మండలం, బసవాపురం గ్రామం, ఎండాకాలంలో కరెంట్ ఇచ్చినా కానీ రెండు పర్యాయాలు ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోయాయి. అందుకేవారిని కోరేది మా గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఎందుకంటే గతంలో మాకు చాలా డిమాండ్ ఉందనే విషయాన్ని చెప్పుకుంటూ వచ్చాము, కాబట్టి మా గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లుగా వాస్తవానికి ఈ సంవత్సరం కంటిన్యూగా 6గంటల కరెంట్ ఇవ్వాలనే ఆలోచన ఉన్నప్పటికీ కూడా, లైన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, సబ్‌స్టేషన్ల ఇబ్బంది వలనే మూడు, నాలుగు గంటలు ఇవ్వాల్సి వచ్చింది. గౌరవ సభ్యుల అనుమానాలు నిజమైనవే, సమంజసమైనవే. ఎందుకంటే మూడు గంటలు ఇవ్వడానికే ఇబ్బందున్న పరిస్థితులలో 9గంటలు ఒకేసారి ఇవ్వడం సాధ్యమవుతుందా అనేది ఆలోచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నప్పుడు ప్రస్తుతం మనకున్న ట్రాన్స్‌మిషన్ కెపాసిటీ, డిస్ట్రిబ్యూషన్ కెపాసిటీ ప్రకారం పగటిపూట నాలుగు విడతలుగా, రాత్రిపూట మూడు విడతలుగా విద్యుత్ అందించాల్సిన పరిస్థితి ఉంది. కానీ వీటన్నింటిని అధిగమిస్తూ, ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితులలో ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల లోపు పగటిపూట 9గంటల విద్యుత్ అందించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాము.

గౌరవసభ్యులు సుధాకర్ రెడ్డి గారు అన్నట్లు ఇప్పటికే ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి పైన, మా శాఖ పైన మూడు రకాల వృత్తుల వారు గొణుగుతున్నారు. ఒకళ్లు ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ చేసే వారు, మరొకరు మోటార్లు కాలిపోతే రిపేర్ చేసేవాళ్లు, జనరేటర్స్ అమ్ముకునే వారు. ఇప్పటికీ లక్షలాది ప్రజలు ఆ విద్యుచ్ఛక్తిని పొందుతున్న

సంతోషంతో ఉన్నారు. దానితోనే ఆగకుండా పగటిపూట 9గంటల విద్యుత్ అందించడానికి దృఢ సంకల్పంతో ఉన్నారు. దానికి గాను ప్రస్తుతం ఉన్న సబ్‌స్టేషన్లు, లైన్లు పెంచడానికి ఎన్‌పిడిసిఎల్ ద్వారా 33/11కెవి పిటిఆర్‌లు ఉన్నవాటిని తీసి, వాటి సామర్థ్యం పెంచుతూ, 308, 33/11 కెవి సబ్‌స్టేషన్స్‌లో చేయాలని, అదేవిధంగా అదనంగా 33/11కెవి పిటిఆర్‌లు 452 నెంబర్లు ఇవ్వాలని, అదనంగా 33కెవి లైన్లు 655.65 కిలోమీటర్లు లైన్ వేయాలని, అలాగే 33/11కెవి సబ్‌స్టేషన్లు కొత్తవి 163 ఇవ్వాలని ఇప్పటికే దానికి సంబంధించిన ప్రణాళిక పూర్తి చేశాము.

అదేవిధంగా ఎస్‌పిడిసిఎల్ పరిధిలో కూడా 318, 33/11కెవి పిటిఆర్‌లు ఎన్‌హాన్స్‌మెంట్ చేయాలని, 321 నెంబర్లు అడిషనల్ 33/11కెవి సబ్‌స్టేషన్స్‌లో అమర్చాలని, అలాగే 1954 కిలోమీటర్లు 33కెవి లైన్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా 159 కొత్త 33/11కెవి సబ్‌స్టేషన్లు చేయాలని ఎన్‌పిడిసిఎల్ వారు రూ.474కోట్లతో, ఎస్‌పిడిసిఎల్ వారు రూ. 676 కోట్ల 95లక్షల రూపాయలతో ప్లాన్ చేయడమే కాకుండా, టెండర్లు వేయడం, దానికి సంబంధించిన సామాగ్రి కూడా తీసుకురావడం జరిగింది. నేనే స్వయంగా 50 సబ్‌స్టేషన్లకు ప్రారంభోత్సవం చేసి వచ్చాను. అదేవిధంగా ట్రాన్స్‌కో ద్వారా అదనంగా 32 నెంబర్లు 220/132 కెవి పిటిఆర్ పెట్టాలని, 220 అదనంగా 132/33 కెవి పిటిఆర్‌లు పెట్టాలని, 12 నెంబర్లు 132 కెవి లైన్స్‌ను బలోపేతం చేయాలని చెప్పి, దీని మొత్తానికి గాను 948.72 కోట్ల రూపాయలతో ఈ పనులను చేయడానికి టెండర్లు పిలవడం, అలాగే వారందరు కూడా పనిలో దిగడం జరిగింది. దీనికి పగటి పూటనే రెండు స్పెల్స్ ఇవ్వడం వల్ల ఎక్కడైనా రైతులకు కంటిన్యూగా విద్యుత్ వస్తుంది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఒకవైపు, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒక వైపు విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది.

అలాగే ఈ మధ్యకాలంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రమంత్రి ఒకే సమయంలో కూడా రైతులకు విద్యుచ్ఛక్తి ఇచ్చే పరిస్థితి ఉంది. దాని కొరకు ఎటువంటి ఇబ్బంది రాకుండా సబ్‌స్టేషన్లు, లైన్ల నిర్మాణం మరియు స్థానికంగా కావలసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడా అవసరం ఉంటే అక్కడ ఇవ్వాలనీ ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏ ఇబ్బందులు లేకుండా, గతంలో ఉన్న కొన్ని లైన్లు పాతవి వాటి సమయకాలం పూర్తయిపోయినవి కనుక పోల్స్ గానీ, లైన్స్ గానీ వెంటనే తీసి, రిప్లేస్ చేయాలనీ నిర్ణయం తీసుకునే కార్యక్రమం జరుగుతుంది. పెద్దలు సుధాకర్ రెడ్డి గారు కోరినట్లు, వారి గ్రామంలో గల ఇబ్బందులను గురించి వివరించారు. దానికి నేను వెంటనే ఎన్‌పిడిసిఎల్ అధికారులతో మాట్లాడి అక్కడ వారికి ఏమైనా అవసరాలు ఉంటే, తప్పకుండా అదనపు సబ్‌స్టేషన్ నిర్మాణానికి కూడా నేను ఆర్డర్ ఇస్తానని చెప్పి మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

### జి.హెచ్.ఎమ్.సి.చే టి.ఎస్.ఆర్.టి.సి. నిర్వహణ

ప్రశ్న నెం.908(8)

సర్వశ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ, డి. రాజేశ్వరరావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సిటీ సర్వీసులకు సంబంధించి, టి.ఎస్.ఆర్.టి.సి. రూ.218కోట్ల వార్షిక నష్టాన్ని ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) టి.ఎస్.ఆర్.టి.సి. సిటీ సర్వీసుల పర్యవేక్షణను గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, టి.ఎస్.ఆర్.టి.సి. సిటీ సర్వీసుల నిర్వహణలను క్రాస్ సబ్సిడీ చేయడానికి జీ.హెచ్.ఎం.సీ. పై ఆర్థిక భారం పడునుందా?

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు (శ్రీ పి.మహేందర్ రెడ్డి) ::- అ) అవునండీ. సిటీ సర్వీసులు వల్ల నిరంతరంగా నష్టాలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమే. 2014-15 సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాదు జోన్ ఎదుర్కొన్న నష్టం రూ.188.64 కోట్లు.

ఆ) లేదండీ.

ఇ) 2014-15 సంవత్సరం నుండి వచ్చిన మొత్తం రూ.188.64కోట్ల నష్టాన్ని రీయింబర్స్ చేయాలని కార్పొరేషన్ ప్రభుత్వం ద్వారా జి.హెచ్.ఎం.సి.సిని కోరింది.

10.40
ఉ.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! منسٹر صاحب نے ابھی جو جواب دیا ہے، اس میں دو تین چیزوں پر ان کی توجہ چاہوں گا۔ ایک یہ ہے کہ جو آپ کی city services ہے، آپ پوری دنیا کے metropolitan cities لے لیجئے چاہے ہندوستان کے یا دوسرے ملکوں کے، آپ کو وہاں پر پورا جو loss incurring ہے، آپ کو کہیں بھی city services میں profits ہونے والے نہیں ہیں۔ یہاں پر پہلے APSRTC تھی اور اب تقسیم کے بعد TSRTC ہے، اس کے خود کے losses ہو رہے ہیں، city services بول کر نہیں ہے، آپ کو پورا آر ٹی سی itself is incurring huge losses، اس کے لئے کئی وجوہات ہیں۔ اس کے لئے دو وجوہات یہ ہیں کہ ڈیزل پر آپ کا VAT بہت زیادہ ہے، اور آر ٹی سی کو بھی ڈیزل کے ریٹ پر جو VAT ہے، وہ ادا کرنا پڑتا ہے۔ Aviation turbine fuel پر آپ جو VAT کو reduce کرتے ہیں، آپ جو planes کے لئے VAT کو reduce کرتے ہیں، وہ آر ٹی سی بسوں کے لئے نہیں کرتے۔ آر ٹی سی بسوں پر جتنا بھی VAT ہے، 19%, 20%, 21%, 22% جو بھی ہے، وہ ادا کرنا پڑ رہا ہے۔ اور دوسری چیز آپ Motor Vehicle Tax جو آر ٹی سی کے اوپر impose کر رہے ہیں، وہ آر ٹی سی کے gross earnings کے اوپر ہے۔ ان کے losses میں آپ کچھ نہیں دیکھ رہے ہیں۔ Gross earnings پر آپ Motor Vehicle Tax وصول کر رہے ہیں۔ ان دو وجوہات کی وجہ سے آپ کے پورے آر ٹی سی کو city services میں losses ہو رہے ہیں۔ تیسری چیز یہ ہے کہ اگر کسانوں کو سبسڈی دی جاتی ہے تو ڈسکامس اور ٹرانسکو کو ریاستی حکومت سبسڈی کا پیسہ compensate کر رہی ہے۔ یہاں پر آر ٹی سی کو جیسا کہ city services ہیں، اس میں student bus passes کے اوپر اور NGOs passes کے اوپر اور جنرل بس پاسوں کے اوپر آر ٹی سی جو سبسڈی برداشت کر رہی ہے وہ سبسڈی جو ٹی ڈی پی حکومت کے دور میں تھی وہ جو بھی concessional bus passes ہیں، یہ سبسڈی دینے کا وعدہ حکومت نے کیا تھا تو جو بس پاسوں کو سبسڈی دے رہے ہیں، ڈیزل کے VAT پر کوئی concession نہیں ہے، Motor Vehicles Tax پر کوئی concession نہیں ہے، اس کی وجہ سے آر ٹی سی کو جو بہت losses ہو رہے ہیں، یہ صرف سٹی میں نہیں، بلکہ پورے services پر ہو رہا ہے۔ دوسری چیز آپ GHMC کے اوپر جو بوجھ ڈالنا چاہتے ہیں، جو بھی آر ٹی سی کے city services ہیں، اس کو کوئی بھی civic body, municipal body ہندوستان میں compensate نہیں کر رہی ہے۔ تو یہاں پر آپ نئی قسم کی جو مثال قائم کرنا چاہ رہے ہیں، اس کو ہم totally oppose کرنا چاہتے ہیں۔ 1965ء میں GHMC جو Vehicle Tax وصول کرتی تھی، آپ نے ان کے حقوق کو چھین لیا اور Motor Vehicle Tax and VAT لائے۔ آپ کے پورے taxes ریاستی حکومت وصول کر رہی ہے اور GHMC کو کچھ بھی compensation نہیں ملتا ہے۔ دوسری چیز آپ نے 1965ء میں آکٹرائے کو abolish کیا۔ اس کے بعد GHMC کو VAT یا کسی بھی چیز کے اندر یا پہلے جو sales tax تھا، اس کے اندر کوئی compensation نہیں ملتا۔ جب GHMC کو کوئی concession یا compensation نہیں مل رہا ہے، تو GHMC کیوں یہ بوجھ برداشت کرے؟ ہم اس کی مخالفت کرتے ہیں کہ حکومت سے گزارش کرتے ہیں کہ وہ اس تجویز کو واپس لے لے۔

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం–వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, నగరంలో ఏ సిటీ బస్సుని చూసినా ప్రయాణీకులతో క్రిక్కిరిసి ఉంటుంది. అంత రద్దీగా బస్సులు నడుస్తుంటే, నష్టాలు ఎందుకు వస్తున్నాయన్నది ఒక ప్రశ్న. రెండవది జిహెచ్ఎంసికి మనం ఎంత డబ్బును కేటాయిస్తున్నాము, అది ఎప్పటివరకు ఇస్తాము అనే దానికి ఒక వివరణ కోరుతున్నాము. మరొక అంశం ఏమిటంటే మేము ప్రభుత్వ రంగసంస్థల కమిటీలో క్షేత్ర పర్యటనలో భాగంగా ఇటీవల మహాత్మాగాంధీ మరియు జూబ్లి బస్ స్టేషన్లను సందర్శించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్‌గారు కూడా ఆ రోజు మాతో ఉన్నారు. ఆ రి 8ందర్భంలో పరిశుభ్రత మరియు హరిత హారంలో భాగంగా నాటిన చెట్ల పరిస్థితిని పరిశీలించి, నిర్ఘాంతపోయాము. ముఖ్యంగా టాయ్‌లెట్స్ నిర్వహణ చాలా దారుణంగా ఉంది. అంత దీన స్థితిలో ఎందుకు ఉన్నదో మాకు అర్థం కాలేదు. డ్రైవర్లు, కండక్టర్ల విశ్రాంతి గదికి వెళ్లి చూస్తే, అక్కడా చాలా అసహ్యంగా ఉంది. ఓ పక్కన కుక్కలు పడుకుని ఉన్నాయి. మరోపక్కన డ్రైవర్లు, కండక్టర్లు నిద్రపోతున్నారు. సాక్షాత్తు రాజధాని నగరంలోనే బస్టాండుల నిర్వహణ ఈ విధంగా ఉండటం చాలా విచిత్రంగా అనిపించింది మాకు. పరిసరాలు చూస్తే అపరిశుభ్రత, భరించలేని దుర్గంధం నిండి ఉన్నాయి. మా వెంట ఉన్న ఆర్టీసి అధికారులు కూడా ఈ రకమైన పరిస్థితిని వారి కళ్లారా చూసారు. ఆ రోజు మేము వారిని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ విషయాన్ని మీ ద్వారా గౌరవ రవాణా శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము అధ్యక్షా.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, నగరంలో ఆర్టీసితో పాటు, సెట్విన్ బస్సులు కూడా నడుస్తున్నాయి. సెట్విన్ సంస్థ లాభాలు గడిస్తుంటే, మరి ఆర్టీసికి నష్టాలు ఎందుకు వస్తున్నాయో మంత్రిగారు ఒక వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే జంటనగరాలలో సిటీబస్సులు తిరిగే మార్గాల విషయంలో గతంలో ఎంసిహెచ్ పరిధిలో 25Km. వరకు సబర్బన్ పరిధి ఉండేది. ఇప్పుడు మున్సిపాలిటి పరిధి పెరిగి జిహెచ్ఎంసి ఏర్పాటు చేయబడింది. కాబట్టి ప్రస్తుత జిహెచ్ఎంసి పరిధి నుంచి సబర్బన్ ప్రాంతాన్ని 25Km. వరకు విస్తరించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఏమైనా ఉందా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.రాజేశ్వర రావు: అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి నాది ఒకే ఒక విజ్ఞప్తి. గౌరవ రవాణా శాఖ మంత్రిగారు తమ ఛాంబర్‌లో ఒకపది నిముషాల పాటు మాకు సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పట్నం మహేందర్ రెడ్డి : అధ్యక్షా, ఆర్టీసికి ఒక రోజు ఆదాయం రూ.9 కోట్లు అయితే, ఖర్చు రూ.10కోట్లు ఉంటుంది. రోజుకి కోటి రూపాయల చొప్పున నష్టంతో నడిచే సంస్థ, ఇప్పుడిప్పుడే

క్రమంగా లాభాల బాట పడుతున్నది. గ్రేటర్ హైద్రాబాద్‌లో 3500 సిటీబస్సులు తిరుగుతున్నాయి. కొత్తగా 100ఏసి బస్సులు వేసి, ప్రయాణీకుల ఆదరణ, అభిమానం పొందాము. వ్యాట్ గురించి గౌరవ ఎమ్ఐఎమ్ సభ్యులు అడిగినారు. వ్యాట్ మరియు ఎమ్‌విఐ టాక్స్ మినహాయింపు విషయం ప్రభుత్వం పరిశీలించి, సముచిత నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. బస్ పాసుల విషయంలో ప్రభుత్వం ఆర్థిక భారం భరిస్తూ, ఎవరికీ ఇబ్బంది రాకుండా చేస్తున్నాము. జిహెచ్ఎంసి నుండి ఆర్టీసికి రూ.180కోట్లు చెల్లించమని ఆదేశించడం కూడా జరిగింది. నగరంలో తిరుగుతున్న అన్ని సిటీ బస్సులను జిహెచ్ఎంసికి అప్పగించడానికి సూత్రప్రాయంగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

జూబ్లి బస్‌స్టాండులో పరిశుభ్రత గురించి గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్‌గారు చెప్పడం జరిగింది. ఆ ఒక్క చోటనే కాదు, ప్రతి బస్టాండులో కూడా మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణం ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఇందుకొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం కూడా జరిగింది. తెలంగాణ ఆర్టీసి దేశంలోనే అగ్రస్థానంలో ఉండే విధంగా కృషిచేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri) جب یہ Cabinet نے ratify کیا، اسی لئے میں نے آپ سے گزارش کی کہ آپ حکومت کو بتائیں کہ وہ اس تجویز کو واپس لے لے۔ آپ نے VAT میں concession کے بارے میں جو کہا اور بس پاسوں پر جو سبسڈی ہے، اس کو کم کرنے کے بارے میں آپ جو سوچ رہے ہیں، اس کے لئے آپ کا شکریہ۔

శ్రీ పట్నం మహేందర్ రెడ్డిః వ్యాట్ మినహాయింపు విషయంలో గౌరవ సభ్యులు అడుగుతున్నారు. దీనిని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, తగు చర్య తీసుకుంటాము.

రైతులకు విత్తనాలు మరియు ఎరువుల సరఫరా

ప్రశ్న నెం.802(9)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఖరీఫ్ కాలం కోసం రైతు సమాజానికి అవసరమైన పరిమాణంలో విత్తనాలు, ఎరువులను లభ్యపరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఆ) ప్రస్తుతమున్న కరువు పరిస్థితుల దృష్ట్యా అనుసరించబోయే పంట విధానం కోసం రైతులకు అవసరమైన సూచనలను సమకూర్చడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఇ) ప్రస్తుత కాలం కోసం రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియా పరిమాణం ఎంత?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి) ః అ) 2015 ఖరీఫ్ కాలానికి, సబ్సిడి కార్యక్రమం క్రింద 5.39లక్షల క్వింటాళ్ల వివిధ రకాలైన పంట విత్తనాలను పంపిణీ చేయాలని ప్రణాళికను రూపొందించడమయింది. ఇప్పటివరకు రూ.6583.36లక్షల సబ్సిడీ విలువతో రూ.3.748లక్షల క్వింటాళ్లను సరఫరా చేయడమయింది. ఎరువులకు సంబంధించి, 18.32ఎల్ఎంటిల వివిధ రకాలైన ఎరువులను సరఫరా చేయాలని ప్రణాళికను రూపొందించగా, ఈ రోజు వరకు11.06 ఎల్ఎంటిలను సరఫరా చేయడమయింది.

ఆ) ఆదాయం, పంట నష్టాలను నివారించడానికి మరియు తక్కువ వ్యవధి పంటల ప్రాంతాన్ని, ప్రత్యామ్నాయ పంటలను పెంపొందించడానికి, సర్వసాధారణమైన వరికి బదులుగా మొక్కజొన్న, పెసలు, మినుములు, కందులు, వేరుశనగ వంటి నీటిపారుదల మెట్ట(ఐడి)పంటల సాగు ప్రాముఖ్యతపై మన తెలంగాణ, మన వ్యవసాయం(ఎంటి-ఎంవి) సమయంలో ప్రతీ గ్రామ పంచాయతీలో శాఖ ప్రచారాలను నిర్వహించింది. శాఖీయ అధికారులతో పాటు సిఆర్ఐడిఏ, కెవికె, డిఏఎటిటి శాస్త్రవేత్తలు జిల్లాలలోని ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, ప్రతికూల వాతావరణ పరిస్థితులలో చేపట్టవలసిన సముచిత చర్యలను సూచిస్తున్నారు.

జూలై నెలలో వున్న పొడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా డిఏఎటిటిసి/కెవికె /పిజెఎస్‌టిఎస్ఎయు పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు, రైతుల సహకారంతో సవరించిన ఆగంతుక ప్రణాళికలను సమకూర్చవలసిందిగా జెడిఏ లకు సూచించడమయింది.

పై వాటితో పాటు, మరికొన్ని ఇతర చర్యలను తీసుకోవడమవుతున్నది.

ఇ) 2015 ఖరీఫ్ కోసం 8.50ఎల్ఎంటిల యూరియాను రాష్ట్రానికి కేటాయించడమయింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, రెండు రోజుల క్రితం సభలో వ్యవసాయ శాఖ మంత్రిగారు ఋతుపవనాల వైఫల్యం గురించి, వ్యవసాయదారుల సంక్షేమం కొరకు తీసుకుంటున్న చర్యల గురించి ఎంతో వివరంగా చెప్పడం జరిగింది. రైతుల అవసరాలకు తగిన విధంగా విత్తనాలను అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది.

ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు పత్తిని విరివిగా పండించడం జరిగింది. నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ ఎక్కువగా వేయడం జరిగింది. మా నేల ఆ పంటకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, రైతులు సోయాబీన్‌కి ఎక్కువగా మొగ్గు చూపారు. తెలంగాణ ప్రాంతంలో గ్రామాలను మనం చూసినట్లైతే కనుచూపుమేర పచ్చగా కనిపిస్తుంది. కాని రైతులేమో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎందుకీ పరిస్థితి వస్తున్నది? లోపం ఎక్కడున్నది? ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు నాణ్యమైనవి కావేమోననే భావన కలుగుతుంది. హాకా, ఆయిల్‌ఫెడ్ ద్వారా రైతులకు విత్తనాల సరఫరా జరుగుతుంది. వేరు శనగ విత్తనాల కొరకు 1,32,800 క్వింటాళ్లకు రైతుల నుండి ఇండెంట్ వచ్చింది. కాని వారికి ఇంత మటుకు సరఫరా చేయలేకపోయాము. పరిస్థితి ఈ రకంగా ఉంటే, రైతులకు మనం ఏ రకంగాభరోసా కల్పించగలం? ఎందుకంటే మన దగ్గర వేరుశనగకి ఎక్కువ అవకాశముంది. ఒకప్పుడు రైతులే స్వయంగా విత్తనాలు నిల్వ చేసుకునే వారు. తద్వారా వారు మంచి విత్తనాలు వేసుకుని, పంట పండించుకునేవారు. ఈ కంపెనీల ద్వారా లభించే విత్తనాలు చూస్తే, ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చిన తరువాత కూడా రైతుకు లభించే రేటు అందుబాటులో లేని విధంగా ఉందనే భావన కలుగుతుంది. కాబట్టి వ్యవసాయ శాఖ మంత్రిగారు స్వయంగా రైతు కాబట్టి, వారికి రైతుల సమస్యల పట్ల మంచి అవగాహన ఉంది కాబట్టి, విత్తనాల విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లైతే, రైతుకు లాభం జరిగే అవకాశముంటుంది.

కేంద్ర ప్రభుత్వానికి మనం లక్షన్నర టన్నుల యూరియా కావాలని కోరుతూ ఇండెంట్ ఇవ్వడం జరిగింది. కాని అందుకు అనుగుణంగా మనకు కేంద్రం ఎందుకు ఎరువులు సరఫరా చేయడం లేదు? తెలంగాణ పట్ల వారికి ఎందుకు అంత వివక్ష? కాబట్టి కేంద్రంపై ఒత్తిడి పెంచి, మన ఇండెంట్ ప్రకారం ఎరువులు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారా? ఎరువులు, విత్తనాలు ఈ రెండు అంశాల గురించి మంత్రిగారు వివరంగా చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం విత్తనాల విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని మీద్వారా సభకు మనవి చేస్తున్నాను. నాణ్యతతో కూడిన విత్తనాలు మాత్రమే సరఫరా చేయడం జరుగుతున్నది. ఆదిలాబాద్ జిల్లాలో 7,50,000 ఎకరాలలో పత్తి పంటను పండిస్తుండగా, ఐదు వందల ఎకరాలలో ।డవచ్చిన విషయం తెలుసుకున్న వెంటనే, ఇక్కడ నుండి నిపుణులను అక్కడికి పంపాము. విత్తనం పొరపాటా, వాతావరణంలో మార్పుల వల్ల అలా జరిగిందా, లేక రైతు పొరపాటు చేసాడా అని వారు పరిశోధన జరిపారు. విత్తన నాణ్యతలో ఎలాంటి లోపం లేదని తేలింది. ఒకవేళ ఎవరైనా సరే, నాసిరకం విత్తనం సరఫరా చేసినట్లు కనుగొన్నట్లైతే, చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ విషయంలో వెనుకకు పోయే ప్రసక్తే లేదని ప్రభుత్వం రైతుకి గట్టిగా హామీ ఇస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

**11.00 ఉ.** దానికి సంబంధించి ప్రభుత్వం రైతుకి గట్టి హామీ ఇస్తున్నది. 132800క్వింటాళ్ల వేరుశనగ విత్తనం ఈ రబీ కోసం అలాట్‌మెంటు చేశాం. ఇప్పటికే సీడ్ కార్పోరేషన్, ఆయిల్‌ఫెడ్, హాకా ద్వారా 26007 క్వింటాళ్ల విత్తనం possession చేశాం. ఆల్‌రెడీ గ్రామాలలో రైతులకు పంపిణీ జరిగింది 10666క్వింటాళ్లు. అంటే పంపిణీ చేయగా ఇంకా అక్కడ వేరుశనగ నిల్వ ఉంది. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో ఈ వేరుశనగ వేస్తారు కాబట్టి ఎక్కడా కూడా కొరత లేకుండా విత్తన సరఫరా చేస్తాం.

ఇదివరకు మహబూబ్‌నగర్ జిల్లా రైతులు నాదగ్గరికి వచ్చారు. ఇంతకు ముందు వేరుశనగ విత్తనాలు పండించేవాళ్లం, అయితే గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పుడు పండించడం లేదు. ప్రభుత్వం ఏదైనా ఇప్పుడు సహాయం చేస్తే మళ్లీ పండిస్తామన్నారు. 200 మంది రైతులతో, సంబంధిత అధికారులతో మీటింగు పెట్టి, మీకు ఏమి కావాలో చెప్పండని అడిగితే – అప్పుడు రైతులు చెప్పిందేమిటంటే, బ్రీడర్ సీడు చాలా విలువైనది, దానికి సగం సబ్సిడీ ఇప్పించండి, ఫౌండేషన్ సీడ్‌కి 33శాతం సబ్సిడీ ఇవ్వమన్నారు. విత్తనానికి ఇచ్చాం కానీ విత్తనం ఉత్పత్తి చేసే రైతుకి ఎప్పుడూ ఇంత వరకు సబ్సిడీ ఇవ్వలేదు. మొదటిసారిగా వచ్చే సంవత్సరకి దాదాపు రూ.3.55కోట్ల విలువ గల సబ్సిడీని రైతుకిచ్చి 123700క్వింటాళ్ల వేరుశనగ విత్తన ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. దీన్ని పకడ్బందీగా చేశాం, 50% subsidy on breeder seed and 33% subsidy on foundation seed, ఇది మొదటిసారిగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. రైతులు చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ఈవిధంగా ఎవ్వరూ ఇవ్వలేదు, ఈప్రభుత్వం మొదటిసారిగా ఇచ్చిందని వాళ్లు చాలా హ్యాపీగా ఫీలయ్యారు.

ఎరువుల కొరత లేదు. ఎరువులు రాష్ట్రాలకు సరఫరా చేసే కోటా ప్రకారం వస్తుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ఏప్రిల్, మే మాసాలలోనే చెప్పారు. మీరు బఫర్‌స్టాక్ పెట్టుకోండని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సీజన్లవారీగా రాష్ట్రాల వారీగా కేటాయిస్తుంది కాబట్టి అవసరం లేనపుడు బఫర్‌స్టాక్ పెట్టుకోమన్నారు. 4.14లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయి. రబీ పంటకి యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, డిఏపి.. ఏదీ కొరత లేకుండా, విత్తన కొరత లేకుండా, రైతులు ఏ పంట వేసుకుంటే ఆ పంటకి విత్తనం రెడీగా

ఉంది. ఎరువులకు కూడా ఎక్కడా ఇబ్బంది లేదు. ప్రతిచోటా నిల్వ ఉన్నాయి.

రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చుట

ప్రశ్న నెం. 885(10)

సర్వశ్రీ కర్నె ప్రభాకర్, సభావత్ రాములు నాయక్, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎంఎల్‌సి లు:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తెలంగాణ రాష్ట్రం గుండా వెళ్లే జాతీయ రహదారుల వివరాలేమిటి?

ఆ) 1000కిలోమీటర్ల పైబడిన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని రాష్ట్రంలోని ఇతర రోడ్లు, వంతెనల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈవిషయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

రోడ్లు, భవనాల శాఖామంత్రి(శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- అ) తెలంగాణ రాష్ట్రం గుండా వెళ్లే జాతీయ రహదారుల వివరాలను అనుబంధం-ఎ రూపంలో సభా సమక్షంలో ఉంచడమైంది.

ఆ) అవునండీ. తెలంగాణ ప్రభుత్వం, 4207 కి.మీ ల రాష్ట్ర రహదారులను(20) జాతీయ రహదారులుగా స్థాయిని పెంచాలని కొత్త ఢిల్లీలోని కేంద్ర రోడ్లు, రహదారుల మంత్రిత్వ శాఖను ప్రాథమికంగా కోరింది. గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు 07.06.2014 తేదీ గల డి.ఓ.లేఖ నెం.2911/ఆర్ఐఐ(1)/2014 ద్వారా సదరు రోడ్లను జాతీయ రహదారులుగా స్థాయిని పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని(ఎంఓఆర్‌టి & హెచ్) కోరారు. అనుబంధం-బి రూపంలో వివరాలను సభాసమక్షంలో ఉంచడమైంది.

దరిమిలా, గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 08.12.2014 తేదీ గల లేఖ ద్వారా మొదటి దశలో కనీసం 1015కి.మీ పొడవు గల 6 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా స్థాయిని పెంచాలని కోరుతూ కొత్త ఢిల్లీలోని గౌరవనీయులైన కేంద్ర రోడ్లు, రవాణా, రహదారులు, నౌకాశ్రయం శాఖా మంత్రి గారికి లేఖ రాశారు.

1015 కి.మీ. ల పొడవు గల 6 రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా స్థాయిని పెంచే ప్రతిపాదనల వివరాలను అనుబంధం-సి రూపంలో సభాసమక్షంలో ఉంచడమైంది.

ఇ) కొత్త ఢిల్లీ కేంద్ర రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నుండి ఆమోదం అందాల్సి ఉంది.

శ్రీ కర్నె ప్రభాకర్(నామినేటెడ్): అధ్యక్షా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈరోజు జిల్లాల నుంచి ప్రక్క రాష్ట్రాలకు వెళ్లే రోడ్లు లేవనే విషయం నిర్వివాదాంశం. మంత్రిగారు సమాధానం చెబుతూ ఇప్పటికే మేము కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. దానికి అదే నిదర్శనం. ఎందుకో మరి కేంద్రప్రభుత్వం విభజన చట్టంలో ఉన్న అంశాలకు అనుగుణంగా లేకుండా తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేస్తోందనే విషయం చాలా స్పష్టంగా అర్థమవుతోంది. ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కి దాదాపు 700కిలోమీటర్ల జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తూ, తెలంగాణ ప్రాంతానికి ఒక్కటంటే ఒక్క కిలోమీటరు కూడా కేటాయించకపోవడం నిజంగా చాలా బాధాకరం. గతంలో వాళ్లకున్న రోడ్లు జనాభా ప్రకారం మనకంటే కూడా ఎక్కువే. దాదాపు 3300కిలోమీటర్ల రోడ్లు ఉండేవి, తెలంగాణ ప్రాంతానికి కేవలం 2600కిలోమీటర్ల జాతీయ రహదార్లుండేవి. అయితే ఇంకొక వెయ్యి కిలోమీటర్ల జాతీయ రహదార్ల ఎక్స్‌ప్యాన్షన్ అవసరం ఉందనే విషయం చాలా స్పష్టంగా చాలా సందార్భాలలో చెప్పాం.

గతంలో అంబాసిడార్ కార్లుండేవి, అంత క్రౌడ్ ఉండేది కాదు. ట్రాన్స్‌పోర్టేషన్‌కి రాకెట్ లారీలుండేవి. ఈరోజు అంబాసిడార్ ప్లేసులో ఆడి కార్లు వచ్చాయి, రాకెట్ లారీల ప్లేసులో ఓల్వో లారీలు వచ్చాయి. దానికి అనుగుణంగా రోడ్లు విస్తరించకపోతే ప్రమాదాలు జరగడంతోబాటుగా ప్రయాణ ఖర్చులు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఇదంతా నేషనల్ లాస్ కాబట్టి ఉన్నటువంటి స్పీడుకి అనుగుణంగా రోడ్లను విస్తరిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.

తెలంగాణాలో స్థాయి పెంచవలసిన అవసరం ఉన్న రోడ్లు - హైదరాబాదు నుంచి నర్సాపూర్-మెదక్-యల్లారెడ్డి-బాన్సువాడ-బోధన్-బాసర-భైంసా పాత జాతీయ రహదారికి అనుసంధానిస్తూ దాదాపు 249కిలోమీటర్ల రోడ్డును స్థాయి పెంచవలసిన అవసరం ఉంది. అలాగే హైదరాబాదు-బీజాపూర్ రోడ్డు గుండా మొయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడ, కొడంగల్, కర్ణాటక సరిహద్దు వరకు మొత్తం 133కిలోమీటర్ల రోడ్డు స్థాయిని పెంచవలసిన అవసరం ఉంది. కోదాడ-మిర్యాలగూడ-దేవరకొండ-కల్వకుర్తి-జడ్చర్ల మొత్తం 220 నిడివి గల రోడ్డు స్థాయిని పెంచాలి. నిర్మల్, జగిత్యాల గుండా ఖానాపూర్, మల్లాపూర్, రాయకల్ పాత ఎన్‌హెచ్ వరకు 87కిలోమీటర్లు, అశ్వారావుపేట-ఖమ్మం-సూర్యాపేట 177 కిలోమీటర్లు, కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, యల్లారెడ్డి, పిట్లం -149కిలోమీటర్లు - మొత్తం 1015కిలోమీటర్ల రోడ్ల స్థాయిని

పెంచవలసిన అవసరం ఉంది. ఇందులో ఒక్కటంటే ఒక్క కిలోమీటరు కూడా కేటాయింకపోవడం చాలా బాధాకరం. గౌరవ మంత్రిగారు కేంద్రానికి లేఖ రాశామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం ఏమిటి, ఇదంతా ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సవివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్: అధ్యక్షా, ఈ 1015కిలోమీటర్ల రోడ్ల స్థాయిని పెంచమని కోరుతూ 8.12.14 న గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాశారు. అదే విధంగా 4207 కిలోమీటర్ల రోడ్లను ఎన్‌హెచ్‌లుగా స్థాయిని పెంచాలని 7.6.14న లేఖ నెం 2911ని కేంద్రానికి రాశారు.

మా మిత్రులు అన్నట్లుగా ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మాండమైన రోడ్లున్నాయి. విజయవాడ నుంచి కలకత్తా వరకు ఫోర్‌ట్రాక్ రోడ్డుంది. ఇక్కడ రెండు లేన్ల రోడ్లు కూడా లేవు. కేంద్ర ప్రభుత్వం ఎందుకు వ్యత్యాసం చూపిస్తోంది? ఎలాగూ ఉమ్మడి రాష్ట్రంలో వ్యత్యాసం చూపించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యత్యాసం చూపిస్తే ఇబ్బంది కలుగుతుంది. నేడు వచ్చిన వెహికిల్స్‌కి అనుగుణంగా రోడ్లను విస్తరించవలసిన అవసరం ఉంది.

ఎన్‌హెచ్‌లుగా స్థాయిని పెంచడం కోసం ప్రతిపాదించిన రోడ్లు: కరీంనగర్ – సిరిసిల్ల – యల్లారెడ్డి – కామారెడ్డి – తాడ్వాయి – అంగంపేట్ – యల్లారెడ్డి – నర్వా – పిట్లం – నారాయణఖేడ్ – బీదర్ మొత్తం 172కిలోమీటర్లు, జహీరాబాదు – నాయల్‌కల్ – అల్లాదుర్గ్ – టెక్మల్ – మెదక్ – రామాయంపేట్ – సిద్ధిపేట్ – హుస్నాబాద్ – హుజూరాబాదు – వీణవంక మొత్తం 325కిలోమీటర్లు, ఆదిలాబాదు – ఉట్నూర్ – ఖానాపూర్, కోరుట్ల – వేములవాడ – సిద్ధిపేట – జనగామ – సూర్యాపేట – మిర్యాలగూడ – పిడుగురాళ్ల – నర్సారావుపేట – ఓడరేవు మొత్తం 495 కిలోమీటర్లు, ఈవిధంగా 4207కిలోమీటర్ల రోడ్లను ఎన్‌హెచ్‌లుగా మార్చాల్సి ఉంది. మా నారాయణ్‌ఖేడ్ ప్రాంతంలో రోడ్లు సరిగా లేవని మన తెలంగాణ బస్సులు అక్కడికి రావు, కర్నాటక ఆర్టీసి బస్సులు మాత్రమే నడుస్తున్నాయి. నాలుగు కిలోమీటర్లు పోవాలంటే కనీసం 40నిముషాలు పడుతోంది, అటువంటి రోడ్లున్నాయి కర్ణాటక, మహారాష్ట్ర బోర్డర్‌లో. ఈరోడ్లను మరమ్మత్తు చేయడానికి, రోడ్లను మంజూరీ చేయడానికి ఎన్ని లేఖలు రాసినా లాభం లేకుండా పోయింది. మంత్రివర్యులు అనుభవజ్ఞులు, ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఈరోడ్ల పరిస్థితిని బాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్ : మా నిజామాబాదు జిల్లా నుంచి ఒకే ఒక నేషనల్ హైవే నెం.16 పోతోంది. కానీ గత ప్రభుత్వాలు ఏ ప్రమాణాలు పాటించకుండా జగ్దేల్‌పూర్ వరకు నిర్మాణం చేశారు. హైవేస్ ప్రమాణాల ప్రకారం డివైడర్ ఏర్పాటు చేసి రోడ్లను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. కానీ గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. నిజామాబాదు నుంచి జగ్దేల్‌పూర్ వరకున్న నేషనల్ హైవే నెం.16కి రాబోవు రోజుల్లో డివైడర్‌ని నిర్మాణం చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

నాందేడ్ నుంచి, జగ్దేల్‌పూర్ నుంచి, కర్నాటక నుంచి జుక్కల్, బాన్సువాడ,బోధన్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల నుంచి భారీ వాహనాలు వెళుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు నిర్లక్ష్యం చేయబడ్డాయి. హైదరాబాదు నుంచి నర్సాపూర్ – మెదక్ – యల్లారెడ్డి – బాన్సువాడ – బోధన్ – బాసర – భైంసా పాత ఎన్‌హెచ్‌కు అనుసంధానిస్తూ దాదాపు 249కిలోమీటర్లు, కరీంనగర్ – సిరిసిల్ల – యల్లారెడ్డి – కామారెడ్డి – తాడ్వాయి – అంగంపేట్ – యల్లారెడ్డి – నర్వా – పిట్లం – నారాయణఖేడ్ – బీదర్ మొత్తం 172 కిలోమీటర్ల రోడ్ల స్థాయిని పెంచాలని చేసిన ప్రతిపాదన చాలా మంచి ప్రతిపాదన. ఈరోడ్ల గుండా మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చే భారీ వాహనాలు పోతున్నాయి. ప్రజలు కూడా తిరగడానికి అవకాశం లేకుండా పోయింది. ప్రజల అవసరాలకు తగినట్లుగా లేవు. నిజామాబాదు జిల్లాలో ఉన్న రోడ్లను జాతీయ రహదారులుగా మార్చడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. వీటి మంజూరీ కోసం ప్రయత్నం చేయాలి. యన్‌హెచ్–16కి డివైడర్ లేక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటు ఆర్మూరు ప్రాంతంలో, అటు కమ్మరిపల్లి, బాల్కొండ ప్రాంతం, జగిత్యాల ప్రాంతంలో యాక్సిడెంట్లు బాగా జరుగుతున్నాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వం నుంచి నిధులు సమకూర్చి అక్కడ డివైడర్ ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనకి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యావరేజ్ కంటె జాతీయ రహదారుల నిడివి తక్కువగా ఉందనే మాటని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. మొన్ననే పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్‌కి సుమారు 700, 800కిలోమీటర్ల జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిసింది. అయితే మన రాష్ట్ర ప్రభుత్వం – కేంద్ర ప్రభుత్వంతో పదేపదే ఈ అవసరాన్ని గుర్తించమని అడగడం జరిగింది. 2015, ఏప్రిల్‌లో కేంద్ర మంత్రి మన రాష్ట్రానికి వచ్చినపుడు మహబూబ్‌నగర్ సమావేశంలో ప్రామిస్ చేశారు, మీరు ప్రయారిటైజ్

చేసిన 1015కిలోమీటర్లను తప్పకుండా అప్‌గ్రేడ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పడం జరిగింది. నేను స్వయంగా రాష్ట్ర పార్లమెంటు సభ్యులను తీసుకొనిపోయి, కేంద్ర మంత్రికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ కనెక్షన్స్, దాని ఇంపార్టెన్స్, దాని అవసరం తెలంగాణ రాష్ట్రానికి ఉంది కాబట్టి మీరు వెంటనే ప్రకటించాలని కోరాం. త్వరలో గోదావరి మీద ఉన్న ఏటూరి నాగారం బ్రిడ్జ్ ఓపెనింగ్ కోసం వచ్చినపుడు ప్రకటిస్తామని మాట మాత్రంగా చెప్పారు.

గౌడుగారు చెప్పినట్లు యన్‌హెచ్-16, రాములు నాయక్, ప్రభాకర్‌గారు చెప్పిన వాటిని మేము ప్రయారిటైజ్ చేసి హైదరాబాద్ టు భైంసా, హైదరాబాదు టు కర్ణాటక సరిహద్దు వయా కొడంగల్, కోదాడ నుంచి జడ్చర్ల, కరీంనగర్, సిరిసిల్ల,కామారెడ్డి, యల్లారెడ్డిపిట్లం వరకు, అశ్వారావు పేట టు సూర్యాపేట, నిర్మల్, జగిత్యాల నుంచి రాయకల్ – ఈ 6రహదారులను ముఖ్యమంత్రిగారు ప్రయారిటైజ్ చేసి, ఈ వెయ్యి కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారులుగా చేయడానికి ప్రయత్నం చేయమని చెప్పాం. తప్పకుండా నెల, రెండు నెలల కాలంలో వీటిని సాధిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అర్జీలు

శ్రీ డి.రాజేశ్వర్ రావుః అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల తాలుక, కొడంగల్ గ్రామంలో యస్సీ, యస్టీలకు 1976లో దాదాపు వంద ఎకరాల గవర్నమెంటు ల్యాండ్ ఇవ్వడం జరిగింది. కొంతమంది పెత్తందార్లు యస్సీ, యస్టీలను మోసం చేసి ఆ ల్యాండును ఆక్యుపై చేసుకున్నారు. వాళ్ల పిల్లలు ఈరోజు అడుక్కతినే పరిస్థితి ఉంది. ఎటువంటి ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. వాళ్లు పిటిషన్ ఇచ్చారు కనుక నేను, రాములు నాయక్ గారు ఇద్దరమూ కలిసి సంతకం చేసి ఎండార్స్ చేస్తూ మీకు సదరు పిటిషన్‌ను సబ్మిట్ చేస్తున్నాం. వాళ్లకి న్యాయం చేయాలి. మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగారు యస్సీ, యస్టీలకు మూడెకరాల చొప్పున భూమినిస్తున్నారు. ఇంతవరకు ఏరాష్ట్రంలో ఈవిధమైన కార్యక్రమాలు తీసుకోలేదు. అటువంటి పరిస్థితుల్లో ఎవరైతే కొడంగల్‌లో యస్సీ, యస్టీ భూములను ఆక్యుపై చేసుకున్నారో వాళ్ల మీద చర్యలు తీసుకొని, తిరిగి ఆ భూమిని సంబంధిత యస్సీ, యస్టీలకు ఇప్పించి, ఆభూమి డెవలప్‌మెంటుకు అయ్యే ఖర్చులను కూడా ఇప్పించాలని కోరుతున్నాను.

(గౌరవ ఛైర్మన్‌కి పిటిషన్‌ను సమర్పించారు)

11.20 ఉ.

## సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ ఇబ్రహీమ్ బిన్ అబ్దుల్లా మస్కతి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ మస్కతి గారు 1931 అక్టోబరు, 7వ తేదీన హైదరాబాద్‌లో జన్మించారు. వీరు 2007 నుండి 2013వరకు శాసనపరిషత్ సభ్యులు గానూ, మరియు 1985 నుండి 1994వరకు రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగాను పని చేశారు. శ్రీ మస్కతి గారు 2004–2005 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ గాను తన సేవలందించారు. వీరు 2015వ సంవత్సరం ఆగస్టు 24వ తేదీన మరణించారు.

వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలపాటు సభ్యులు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

Now, the House is adjourned for Tea Break for 15 Minutes.

(The House then adjourned at 11.53 a.m. for tea break for 15 minutes)

11.40 ఉ. టీ విరామం అనంతరం 11.50 నిమిషాలకు సభ పునః ప్రారంభమైనది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)

## II. Short Discussion:
## 1. Water Grid

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! یہ Telangana Drinking Water Supply Project پر جو Short Discussion ہو رہا ہے، میں سب سے پہلے حکومت کو اور پنچایت راج منسٹر صاحب کو مبارکباد دوں گا کہ وہ واٹر گرڈ پراجیکٹ جس کی شروعات کر رہے ہیں، اس کی ضرورت بہت برسوں سے تھی۔ I would like to point out a few things about this. آپ کے پاس drinking water supply عام طور پر کئی دیہاتوں میں نہیں تھی، اور یہ drinking water supply صرف municipalities اور municipal corporations تک محدود تھی۔ یہ پہلی مرتبہ ایسا ہو رہا ہے کہ تلنگانہ کے جو تمام گاؤں ہیں، ان میں drinking water supply کرنے کے لئے جو پروگرام بنایا گیا ہے، اور اس کے ساتھ ساتھ جتنے بھی 58 municipal corporations and municipalities ہیں، وہاں پر بھی گھر گھر کو drinking water مہیا کرنے کا یہ پروگرام بنا ہے۔ تو ایک چیز یہ ہے کہ آپ جو اسکیم take up کر رہے ہیں، ایک جو central project ہے، جس میں National Rural Drinking Water Supply Scheme ہے تو آپ اس کو اس اسکیم سے بھی جوڑ رہے ہیں، اور مرکزی حکومت سے بھی فنڈس کی توقع ہے۔ اور اس سے ہٹ کر یہاں پر جو پینے کے پانی

municipalities اور municipal corporations ہیں، وہاں پر existing distribution network کیا ہے، وہاں پر transmission lines کتنے ہیں، وہاں پر distribution lines کتنے ہیں، اور واٹر گرڈ کے تحت آپ کو کتنا کام کرنا ہے، کیا آپ نئے سرے سے یہ پورا کام کریں گے یا existing network کو بھی آپ استعمال کریں گے، اور اس کو بھی کام میں لائیں گے، میں ان چیزوں پر آپ کی توجہ چاہتا ہوں۔ اور آپ اس میں mobilization of funds کی جو بات کئے ہیں، تو اس میں یہ رہے گا کہ HUDCO، local bodies جو ULBs رہیں گے، تو اس کے لئے آپ کو HUDCO سے فنڈنگ ملے گا، اور جو rural areas ہوں گے، اس کے لئے NABARD سے رہے گا۔ یہ تو ہے، مگر تین سال کے اندر مکمل کئے جانے کی بات آپ جو بتا رہے ہیں، تو اب تک آپ اس میں جو 26 segments بتا رہے ہیں، ان 26 segments کے لئے آپ کو 36,000 کروڑ کی ضرورت ہے۔ تو آپ کو ہر سال 12-13,000 کروڑ کی ضرورت ہوگی، اور بجٹ میں آپ جو provision بتا رہے ہیں وہ 4,000 کروڑ کا ہے۔ تو آپ کو 8-9,000 کروڑ extra budgetary resources کو raise کرنا پڑے گا۔ تو وہ آپ کس طریقہ سے کر رہے ہیں اور آپ کو اب تک کس قسم کی کامیابی ملی ہے، کیونکہ power sector کے اندر جو Power Finance Corporation اور REC سے فنڈس کا tie up ہوا ہے، یہاں پر میں سمجھتا ہوں کہ تھوڑی سی تاخیر ہو رہی ہے، تھوڑی دیر ہو رہی ہے، تو اس کے وجوہات کیا ہیں؟ اور ایک چیز یہ ہے کہ یہ جو distribution کریں گے تو distribution کے واٹر گرڈ کے اندر یہ بتایا گیا کہ ہر گھر کو water connection ملے گا، تو یہ تین سال کا جو پراجیکٹ آپ بتا رہے ہیں تو کیا یہ صرف village level تک ہے یا پھر یہ ہر گھر تک پہنچانے کے لئے ہے؟ تو میں آپ سے اس کی صراحت چاہوں گا۔ شکریہ۔

12.00 మ.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, వాటర్ గ్రిడ్ పథకం గురించి జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంచినీరు మనిషి యొక్క ప్రాథమిక హక్కు. అటువంటి కనీస సదుపాయం ప్రజలకు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. కాని ఈ రోజు ఎక్కడ చూసినా మంచినీటి కొరకు పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నారు ప్రజలు. దాదాపు 58 సంవత్సరాల సమైక్య పాలనలో తెలంగాణ సమాజం కనీసం ఆరోగ్యకరమైన మంచినీరు అందనటువంటి దుస్థితిలోకి నెట్టబడింది. ప్రజలు ఈ దోపిడీని గుర్తించి, పద్నాలుగు సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి, చివరికి తెలంగాణ సాధించుకోవడంలో విజయం సాధించారు. మంచినీటి కొరకు ప్రజలు పడే బాధలు ఒకటి, రెండు కాదు. అనేక రకాలైన ఇక్కట్లను, ఇబ్బందులను వారు ఎదుర్కొంటున్నారు.

ప్రపంచంలో ఫ్లోరోసిస్ సమస్యను తీవ్ర స్థాయిలో ఎదుర్కొంటున్న ప్రాంతం ఏదన్నా ఉందంటే, అది తెలంగాణలో ఉన్న నల్గొండ జిల్లా. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే 18PPM స్థాయిలో ఫ్లోరైడ్ ఉన్న విషపు నీళ్లు తాగుతున్న నల్గొండ జిల్లా ప్రజలు కాళ్లు, చేతులు వంకరలు పోయి, పళ్లు గార పట్టి, నానా రకాలైన అంగవైకల్యంతో బాధపడుతూ జీవిస్తున్నారు. మనుషులు సంవత్సరాల తరబడి విషపు నీళ్లు తాగడం వల్ల వారు ఏ విధంగా తయారవుతారో చెప్పడానికి మా నల్గొండ జిల్లాను చూపిస్తే సరిపోతుంది. పద్నాలుగు సంవత్సరాల ఉద్యమకాలంలో కెసిఆర్‌గారు రాష్ట్రంలో జరిగిన అనేక సభల్లో, చర్చా వేదికలు, జాతీయ మీడియా ముందు తాగునీటి గురించి, నల్గొండ జిల్లా ప్రజల బాధల గురించి ప్రపంచవ్యాప్తంగా తెలియచెప్పారు. కృష్ణా గోదావరి నదులు తెలంగాణ భూమినుండే ప్రవహిస్తుంటాయి. ఒకవేళ నిజంగానే నీళ్లు లేవు అనే పరిస్థితి ఉంటే, ప్రజలు అందుకు తగినట్లుగానే ఉండేవారేమో. దుబాయ్‌లాంటి దేశాలు పైప్‌లైన్లు నిర్మించి, ఇతర దేశాలనుండి కొనుగోలు చేసి, ప్రజలకు తాగునీటి సదుపాయం కలుగచేస్తున్నాయి. కాని గతంలో ఇక్కడున్న ప్రభుత్వాలు మటుకు ప్రజల మంచినీటి అవసరాలకు అతి తక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం శోచనీయమైన విషయం. ప్రపంచ ఆరోగ్య సంస్థ నల్గొండ జిల్లా భూగర్భ జలాలను పరీక్షించి ఈ నీటిని తాగిన ప్రజలు రోగాలపాలవుతారని చాలా స్పష్టంగా హెచ్చరిస్తూ, ఇదే కొనసాగితే చివరికి ప్రాణాలు కూడా పోగొట్టుకునే పరిస్థితి కూడా ఏర్పడుతుందని చెప్పడం జరిగింది. ఈ విషయంలో హైకోర్టువారు కూడా ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పూర్తిస్థాయిలో అవి అమలు కాలేదు.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యకరమైన మంచినీరు తాగించాలని ఆలోచన చేస్తుంటే, ప్రతిపక్షాలు మా పాలనలో ఈ పని మేము ఎందుకు చేయలేకపోయామని కనీసపు ఆలోచన కూడా లేకుండా, రాజకీయాలు చేస్తున్నాయి. ప్రజలు నవ్వుకుంటున్నా, వారు మా కేమిటి సిగ్గు అనే ధోరణిలో ఉన్నారు. 2001 లో తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు నినాదాలతో మొదలయ్యింది. అందులో భాగంగా నీటికొరకు పోరాటం జరుగుతూ ఉంటే, 2002 లో ఆ నాటి ఉద్యమకారుడు శ్రీ కెసిఆర్‌గారు ఆలంపూర్ నుండి గద్వాల వరకు పాదయాత్ర చేస్తున్నప్పుడు, శ్రీశైలం బ్యాక్‌వాటర్ దగ్గర వీపనగంట్ల అనే ఒక మండలం ఉంది. మా బృందం అంతా సూర్యాస్తమయ వేళకు ఆ గ్రామం చేరుకుంది. ఆ ఊరిలో వందకు మించి ఇళ్లు లేవు. మాకు కనిపించిన మనుషుల సంఖ్య అరవైకి మించి లేదు. వాళ్లు కూడా బాగా వయసు పైబడిన వారే. కెసిఆర్‌గారు అలసటతో ఒక అరుగు మీద కూర్చుని ఓ వృద్ధురాలిని ఊరంతా ఎందుకు ఖాళీగా ఉంది, ఏమిటి పరిస్థితి అని అడిగారు. ఇక్కడ తాగడానికి నీరు లేదు, బతుకు తెరువు అంతకన్నా లేదని ఆ అవ్వ మాకు సమాధానం చెప్పింది. అప్పుడు కెసిఆర్‌గారు మరొక ప్రశ్న అడిగారు ఆ అవ్వను. మరి మీ కుటుంబ సభ్యులంతా ఎప్పుడు కలుస్తారని. అందుకు ఆ అవ్వ రెండు సందర్భాల గురించి చెబుతూ, ఒకటి మేము చనిపోయినప్పుడో, లేక ఇంట్లో ఏదన్నా శుభకార్యం జరిగినప్పుడో కలుస్తామన్నది.

మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల బాధలు కూడా చెప్పనలవి కాదు. మహానుభావులు దత్తత తీసుకున్న జిల్లా అది. పదిహేను లక్షల మంది ప్రజలు వలసపోయి, No man Zoneగా గుర్తించబడిన ప్రాంతం అది. పక్క రాష్ట్రం వారు ఇక్కడ మంచి అభివృద్ధి పనులు జరుగుతుంటే, కాళ్లలో కర్రలు అడ్డుపెట్టి, నిరోధించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ నాడు శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి, మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకుని కూడా, కనీసం ప్రజలకు మంచినీరు అందివ్వాలనే ఆలోచన కూడా చేయలేదు. శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు కూడా శిలాఫలకాలకే పరిమితమైనాయి. ఇప్పటికీ ఆ జిల్లా ప్రజలను ఇబ్బంది పెట్టాలని, వారికి మంచినీరు దక్కకుండా కుట్రలు చేసే పార్టీలు ఈ రోజు మనం చూస్తున్నాము.

నల్గొండ జిల్లానుండి తెలంగాణ కొరకు, నీటి కొరకు అనేక ఉద్యమాలు జరిగాయి. 2002లో భూదాన్‌పోచంపల్లిలో ZP ఛైర్మన్ శ్రీ సుదర్శన్ రెడ్డిగారు నీటి కొరకు పోరాటం చేస్తూ, ఆమరణ దీక్షకు కూర్చుని, ఏడు రోజులపాటు దీక్ష సాగించినా, అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. మీరు దీక్షలు చేసుకుంటే చేసుకోండి, మంచినీరు అందించడం మాబాధ్యత కాదని, కనీసం విరమింపచేసే ప్రయత్నం కూడా చేయలేదు ఆ నాటి తెలుగుదేశం ప్రభుత్వం. ఆందోళనను ఉధృతం చేస్తూ, ఐదు వేల మంది మహిళలు నార్కెట్‌పల్లి హైవేను దిగ్బంధనం చేస్తే, కనీసం నీళ్లు ఇస్తామనే ప్రకటన చేయకపోగా, వందలాది మంది పై లాఠీచార్జి చేసి, గాయపరచి, మహిళలను తుపాకీ మడమలతో కొడితే, రెండువందల మందికి పైగా మహిళలు తీవ్ర గాయాలపాలయితే, నేను, శ్రీ జగదీశ్వర రెడ్డిగారు వెళ్లి వారిని పరామర్శించి, వారికి కావలసిన మందులు సమకూర్చాము. వారికి వైద్యం చేయించుకునే స్థోమత కూడా లేదు. అనేక మందిని అక్రమంగా జైళ్లలో నిర్బంధించారు.

12.20 మ. ఊర్లో ట్రైబల్ అమ్మాయిలకి, అనేక మందికి గాయాలైతే, చేతులు కాళ్లు విరిగితే అక్కడికి వెళ్లి మందులు పంచి వచ్చాం. కనీసం వైద్య సౌకర్యాలకు కూడా అవకాశం లేని ప్రాంతాల నుంచి వచ్చి మాకు నీళ్లు ఇవ్వండని అడిగిన సందర్భంలో జరిగిన గొడవలు అవి. ఆ సందర్భంలో అనేక మందిని జైళ్లపాలు చేశారు. తీసుకెళ్లి నల్గొండ జైలులో పడేశారు. మాపార్టీకి చెందిన అనేకమంది సీనియర్ నాయకులను 8, 10 రోజులు జైలులో ఉండేలా చేశారు. నీళ్లు తాగించండని అడిగితే జైళ్లలో వేసిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారు. అసలు ఏమి మాట్లాడుతున్నాం, అధికారంలో ఉండగా నీళ్లు ఇచ్చామా ఇవ్వలేదా అని ఆలోచించకుండా మాట్లాడుతుంటే, తప్పకుండా ఈ ప్రశ్న వస్తుందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎక్కువ సమస్య ఉన్న మునుగోడు నియోజకవర్గం నుంచి నేను వచ్చాను. నా జన్మస్థలం సంస్థాన్ నారాయణ్‌పూర్ – హైదరాబాదుకి, ఇప్పుడు మనం మాట్లాడుతున్న కౌన్సిల్ హాల్‌కి 55 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కానీ మూడు వందలు, నాలుగు వందల కిలోమీటర్ల దూరంలో ఉండే గిరిజన ప్రాంతాలు ఎలా ఉంటాయో, ఆదివాసి గూడెంలు ఎలా ఉంటాయో అదే పద్ధతిలో మా మునుగోడు నియోజకవర్గం, ముఖ్యంగా మా మండలం ఉంటుంది. మీరు ఆశ్చర్యపోతారు, బోర్‌వెల్స్ ఉన్న వాళ్లని అడిగితే చెబుతారు వాళ్ల బాధలేంటో. బోరు వేసుకున్న వాళ్ల మీద సానుభూతి కనబడుతుందే తప్ప మాకు డబ్బులు వస్తున్నాయనే మాట కనిపించదు. దాదాపు వెయ్యి ఫీట్లు, పన్నెండు వందల ఫీట్లు వేస్తేనే గానీ బోరులో నీళ్లు పడని పరిస్థితి ఉంది మాప్రాంతంలో. 18పిపియం ఫ్లోరైడ్ ఎక్కడైనా ఉందంటే అది మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడెం మండలం, బట్లపల్లి గ్రామం మీకు తెలియంది కాదు.

(డిప్యూటీ ఛైర్మన్ శ్రీ నేతి విద్యాసాగర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మీరు కూడా నల్గొండ జిల్లా నుంచి వచ్చిన వాళ్లే. నల్గొండ జిల్లా కష్టాలను మీరు కూడా చూశారు. అనేక విషయాలను మనం చూశాం. ఈ సమస్య మనకి కొత్త కాదు. బట్లపల్లి గ్రామంలో ఉన్న బావులు, బోర్లను ఒకసారి చూస్తే వాటి మీద స్టిక్కర్స్ అతికించబడి ఉంటాయి. ఈ నీళ్లు తాగడానికి వీలులేనివి, ఈ నీళ్లు విషపూరితమైనవి, ఈనీళ్లు తాగితే చనిపోతారు అని స్పష్టంగా రాసి వున్న బోర్లు కనిపిస్తాయి ఈ మునుగోడు మండలంలోని బట్లపల్లి గ్రామంలో. బట్లపల్లి నుంచి మాఊరు 25కిలోమీటర్లు ఉంటుంది. మా చిన్నతనంలో మాకు ఫ్లోరైడ్ లేదు, కనిపించలేదు. అయితే బోర్లు వేయగా, వేయగా భూగర్భ జలాలు అడుగంటిపోగా అక్కడ ప్రారంభమైన ఫ్లోరిన్ భూగర్భ జలాల ద్వారా నారాయణ్‌పురం, చౌటుప్పల్, భువనగిరి ఆల్‌మోస్ట్ జిల్లా మొత్తం వ్యాపించిన పరిస్థితి ఈరోజుంది. అటువంటి సందర్భంలో నల్గొండ జిల్లాలో అనేక ఉద్యమాలు జరిగాయి. జలసాధన ఉద్యమం జరిగింది. అది మీకు తెలియంది కాదు. ఆ ఉద్యమంలో భాగంగా , ఆనాడు పార్లమెంటు ఎన్నికలలో దాదాపు ఆరువందల మంది పోటీ చేసి ప్రజలు తమ నిరసన వ్యక్తం చేసి మాకు తాగునీరు, సాగు నీరు ఇవ్వండని కోరారు. అంశులస్వామి, తిరుపతమ్మలు ఫ్లోరోసిస్ బాధితులకు నిలువెత్తు సాక్ష్యాలుగా ఆ గ్రామాలలో కనిపిస్తారు. ఫ్లోరోసిస్ బాధితులుగా అనేకసందర్భాలలో పత్రికలలో, టివిలలో కనిపించిన అంశులస్వామిని, తిరుపతమ్మలను స్వయాన ఉద్యమకారులే ఢిల్లీకి తీసుకొని పోయి ప్రధానమంత్రి బెంచ్ మీద వేస్తే పట్టించుకున్న నాథుడు లేడు.

కనికరించని ప్రభుత్వాలున్నాయి. వాళ్లను చూసైనా కనికరంతో వచ్చి సహాయం చేస్తారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మా ప్రాంతానికి వచ్చి మమ్మల్ని ఆదుకుంటాయేమోనని ఆశించాం. కానీ గత ప్రభుత్వాలు ఆ ఆలోచన కూడా చేయలేదు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఆ ప్రాంతంలో ప్రతి గ్రామానికి పది, పదిహేను మంది ఫ్లోరోసిస్ బాధితులు కనిపిస్తారు. ఆ ప్రాంతాన్ని కేవలం ఎగ్జిబిషన్‌గా మాత్రమే చూపించారు .

2009లో ఆనాటి శాసనసభ స్పీకర్‌గారు మాప్రాంతానికి వచ్చి బాధపడి పత్రికా ప్రకటనలు ఇచ్చి వెళ్లిపోవడం జరిగిందే కానీ తర్వాత తాగడానికి ప్రత్యామ్నాయంగా నీళ్లిచ్చిన దాఖలాలు లేవు. కనీసం పట్టించుకున్న వారు లేరు. ప్రపంచ వ్యాప్తంగా ఎవరు వచ్చిన మా ప్రాంతం ఒక మ్యూజియంగా మారిపోయింది. ఆ ప్రాంతానికి వెళితే అంగవైకల్యం ఉన్న వారు ఉంటారేమో అని చూసిపోయినట్లుగా ఉందే తప్ప పట్టించుకుందామనే ఆలోచన చేయలేదు. ఈనాటి ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు ఆ బాధలు అర్థం చేసుకుని 2007లో నల్గొండ జిల్లాలో దాదాపు 59 మండలాలలో బస్సు యాత్ర చేశారు. రోజూ నాలుగు మండలాలు తిరిగి రాత్రికి ఏదో ఒక ఊరిలో పడుకుని ఆ ఊరిలో ఉన్న బాధలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రిగారు 14 సంవత్సరాలలో ఊరూరూ తిరిగారు. ఆయనకి ఆనాటి కష్టాలేమిటో తెలుసు కాబట్టే అనేక ప్రాజెక్టులను తెరమీదకి తీసుకొస్తున్నారు. కష్టం తెలిసిన వ్యక్తి, అనుభవంతో కూడిన ఆరాటం కాట్టే ఈరోజు ప్రజల ముందుకు ఈ ప్రాజెక్టులను తెస్తున్నారు. జలసాధన ఉద్యమంలో భాగంగా మండలాలలో ఒక ఉద్యమకారుడిగా తిరుగుతున్న సందర్భంలో కెసిఆర్ గారే స్వయంగా ఒక పాట రాశారు . చూడు చూడు నల్లగొండ, గుండెమీద ఫ్లోరైడ్ బండ అనే పాట రాశారు. ఆ పాట వింటే ప్రపంచానికి మనసు కరుగుతుంది. ఆ పాట వింటేనే రాతి మనిషికి, బండ మనిషికి కూడా మనసు కరుగుతుంది కానీ ఆ నాటి పాలకులకు మనసు కరగలేదు. ఆ ప్రాంత ప్రజలకి రక్షిత మంచినీళ్లు తాగించే ప్రయత్నం చేయలేదు. ఆ మండలాలలో తిరుగుతూ ఆ ప్రాంత ప్రజల బాధలు చూశారు కాబట్టే కెసిఆర్ గారు ఈరోజు వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపడుతున్నారు.

వాటర్‌గ్రిడ్ అనగానే ప్రధానంగా మనకు గుర్తుకు వచ్చేది గుజరాత్. గుజరాత్ ఒక మోడల్ రాష్ట్రమని మనం పేపర్లలో చదివాం. కానీ ఒక జిల్లాకే పరిమితమై దాన్ని విజయవంతం చేసుకుందేమో గుజరాత్. కానీ అంతకంటె ముందు ఈరాష్ట్రంలోనే ఆనాటి సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్న ఈనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు – మా ప్రాంతానికి కూడా ఫ్లోరైడ్‌తో ఇబ్బంది వస్తుందేమోననే భావనతో, అప్పటికే ఆ మహమ్మారి కొద్దికొద్దిగా వచ్చింది, సిద్ధిపేట నియోజకవర్గంలోని 180గ్రామాల ప్రజలకు రక్షిత మంచినీళ్లు అందించారు. ఆ నీటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? సిద్ధిపేటలో పెద్ద పెద్ద జలాశయాలున్నాయా అంటే లేవు. సిద్ధిపేటకు 60కిలోమీటర్ల దూరంలో ఉన్న యల్‌యండి నుంచి నీళ్లు తీసుకొచ్చి, 90 అడుగుల ఎత్తులో ఉన్న సిద్ధిపేటకి రెండు లిఫ్టుల ద్వారా నీళ్లు ఇచ్చారు. దాదాపు 20సంవత్సరాలు ఏ మహిళ కూడా నీళ్లకోసం రోడ్ల మీద బిందెతో కనిపించదు. ఈ మాట చెబితే ఆశ్చర్యపోతారు, తెలంగాణాలో బిందెలు లేకుండా మహిళలు కనిపిస్తారా? అని. కానీ సిద్ధిపేటలో ఆ వాతావరణం కనిపిస్తుంది. ఆ స్ఫూర్తితో తెలంగాణాలో మొత్తం 98 నియోజకవర్గాలలో కూడా నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయడమంటే అదొక పెద్ద భగీరథ ప్రయత్నం. కెసిఆర్ గారు ఏపని చేసినా తన స్వీయ అనుభవంతో చేస్తారు. తాను ఉద్యమకారుడిగా ఉన్నపుడు చూసిన చేదు అనుభవాల నుంచే కొత్త అధ్యయనం చేయాలి, ఏది చేసినా ప్రజలకు ఉపయోగపడాలని ఈరాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు ఈస్కీముని తెరమీదకి తీసుకురాగానే ... మేము ఇప్పటికే 80శాతం తెలంగాణాలో నీళ్లు ఇచ్చాం, కొత్తగా మీరేమి చేస్తారని మాట్లాడుతున్న వారున్నారు. ఒకవేళ మీరు 80శతాం నీరు ఇచ్చి ఉంటే, ఈరోజు రూ.36వేల కోట్లతో వాటర్‌గ్రిడ్ పెట్టి 98 నియోజకవర్గాలకు నీళ్లు ఇవ్వవలసిన అవసరం ఉండేది కాదు కదా అనే విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేస్తున్నాను.

నేను శాసనమండలి సభ్యునిగా ఎన్నికై నేటికి 13, 14నెలలు అవుతోంది. నాకు నియోజకవర్గానికి సంబంధించి డెవలప్‌మెంటు ఫండ్ వస్తుంది. ఆ ఫండ్ నుంచి నేను కేవలం సంవత్సర కాలంలోనే ఇప్పటికే రూ.55లక్షలు బోర్లకు, పైప్‌లైన్లకు ఇవ్వడం జరిగింది. ఒక శాసన మండలి సభ్యునికి ఉన్న పరిస్థితి ఇదైతే 98 నియోజకవర్గాలలో ఉన్న ఎమ్మెల్యేల పరిస్థితి, శాసనసమండలి సభ్యుల ఇన్వెస్ట్‌మెంటు ఏమిటో మీరు అర్థం చేసుకోవచ్చు. ఎందుకు ఖర్చు పెడుతున్నారంటే – ఏ ఊరికి పోయినా మాకు బోరు కావాలని అడుగుతున్నారు, బోరు వేయగానే మోటరు కావాలని అడుగుతున్నారు. ఇది ఉండకూడదనే ఉద్దేశ్యంతో కృష్ణా, గోదావరి నదుల నుంచి దాదాపు 42టియంసిలతో తెలంగాణ ప్రాంతానికి తాగునీరిచ్చి, తెలంగాణ తల్లికి జలాభిషేకం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే దాన్నీ విమర్శిస్తున్నారు. మీరు కనీసం మంచినీళ్లు ఇవ్వలేదు, ఆ పాపం మూట కట్టుకున్నారు, చేసే వాళ్లను ఎందుకు విమర్శిస్తున్నారనే ప్రశ్న మా తెలంగాణ ప్రజల నుంచి వస్తోంది. ఈ చిల్లరమల్లర రాజకీయాలు చేస్తున్న వారికి తెలంగాణ పల్లెలకి పోయే పరిస్థితి లేదు కాబట్టి రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణ పల్లెల్లోకి వెళితే ఈప్రభుత్వానికి, కెసిఆర్ గారికి తెలంగాణ ప్రజల నుంచి వస్తున్న

ఆశీర్వాదాలు, మద్దతుని చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారు. దాంట్లో భాగంగానే అనేక మంది విమర్శిస్తున్నారు. అసమానతలను, అవమానాలను 14సంవత్సరాలు ఎదుర్కొని బలమైన శత్రువుని ఓడించి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్న తెలంగాణ ఉద్యమనాయకుడిగా ఉన్న కెసిఆర్ గారు – రాజకీయాలు చేసే వాళ్లను చూసి వెనకడుగు వేసి తను చేరవలసిన గమ్యాన్ని విస్మరించడనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడే మన ముందు కూర్చున్న రాష్ట్ర మంత్రివర్యులు కె.టి.ఆర్. గారు వాటర్‌గ్రిడ్ స్కీముని భుజాన వేసుకుని, అహర్నిశలు నీళ్ల గురించే ఆలోచిస్తున్నారు. ఈ స్కీముకి సంబంధించి కేంద్రం నుంచి ఎలా ఫండ్స్ తీసుకురావాలి, ప్రపంచబ్యాంకు నుంచి ఎలా తీసుకురావాలి, వీలైతే రాష్ట్రవనరులను ఎలా వాడుకోవాలో అనునిత్యమూ ఆలోచిస్తూ ఎట్టిపరిస్థితుల్లో అయినా, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ముందుకు పోతున్నారు. అటువంటి కార్యక్రమాన్ని చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారు, ఈ సభ కూడా అభినందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈకార్యక్రమాన్ని భుజాన ఎత్తుకొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి కెటిఆర్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అపర భగీరథుడైన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి తెలంగాణ ప్రజలు జీవిత కాలం రుణపడి ఉంటారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చెప్పిన మాట చేస్తావనే లక్షణం ఉన్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక మాట ధైర్యంగా చెప్పారు. బహుశా రాజకీయాలలో ఎవ్వరూ కూడా ఆవిధంగా చేయరు. ఒక నిర్దిష్ట సమయం పెట్టుకొని, ఫలానా టైము వరకు ఫలానా పని చేయకపోతే నేను ఓట్లు అడగను అని చెప్పే ధైర్యమున్న, సత్తా ఉన్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి పని విధానం చూసి, ఈనాడు ప్రపంచమంతా కూడా 29వ రాష్ట్రమైన తెలంగాణ వైపు చూస్తోంది.

మంచినీళ్లు ఇచ్చే విషయంలో తెలంగాణ అగ్రభాగాన నిలబడుతుందనే కుసంస్కారంతో, గ్రామీణ ప్రాంతాలలో మంచినీళ్లు ఇస్తే మా పరువు ప్రతిష్టలు ఎక్కడ పోతాయో, ప్రజలు మమ్మల్ని ఎక్కడ మరచిపోతారోనని ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కృష్ణా జలాల విషయాన్ని వివాదం చేస్తున్నారు. కృష్ణా జలాలలో తెలంగాణాకి హక్కు లేదని మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఆయనగారు కృష్ణా ట్రిబ్యునల్‌కి ఒక లేఖ కూడా రాశారు. కృష్ణా జలాలు కేవలం సాగునీటిగానే వాడుకోవాలి, తాగునీరుగా వాడుకునే అవకాశం లేదనే మాట మాట్లాడుతున్నారు. 1250టియంసిలు వాడుకోవలసిన తెలంగాణ ప్రాంతం, ఏ సంవత్సరం కూడా 250టియంసిలు దాటని పరిస్థితి ఉంది. ఒక హక్కుగా 42టియంసిలను ఖచ్చితంగా తీసుకొస్తాం, వీలైతే ట్రిబ్యునల్ ద్వారా, కోర్టుల ద్వారా పద్ధతి ఏదైనా, ప్రభుత్వం ముందున్న లక్ష్యానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా, ప్రక్క రాష్ట్రం అడ్డుపడినా, ప్రక్క రాష్ట్రముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పని చేసే ఇక్కడి వారు అడ్డంకులు పెట్టినా ఈ పథకం ముందుకు పోతుందనే విశ్వాసం ప్రజల్లో ఉంది కాబట్టి, దానికి అడ్డుపడే అవకాశం లేదు. అడ్డుకునే వాళ్లు ప్రజాక్షేత్రంలో ద్రోహులు అవుతారనే విషయాన్ని గుర్తు చేస్తూ, ఇంత గొప్ప కార్యక్రమాన్ని తీసుకున్న ప్రభుత్వానికి, ఆ కార్యక్రమాన్ని భుజాన ఎత్తుకున్న యువ మంత్రి కెటిఆర్ గారికి, ఆ బాధ్యతని అప్పజెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి తెలంగాణ ప్రజల పక్షాన, ఈ సభ పక్షాన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, థ్యాంక్యూ.

శ్రీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి: అధ్యక్షా, వాటర్‌గ్రిడ్‌పై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ప్రప్రథమంగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అపరిశుభ్రమైన నీరు సర్వరోగాలకు కారణం. దాన్ని గుర్తించే పరిశుభ్రమైన, సురక్షిత మంచినీటిని ప్రతి ఇంటికీ నల్లా ద్వారా అందించాలనే ఒక మంచి సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారికి, వారి నాయకత్వంలో పని చేస్తున్నటువంటి పంచాయతీరాజ్ శాఖా మంత్రి కెటిఆర్ గారికి ప్రప్రథమంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో గాని, ఇతర జిల్లాలలో గానీ మంచినీటి సౌకర్యం లేక విలవిలలాడిపోతున్న గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఫ్లోరైడ్ బారినపడి, కాళ్లుచేతులు వంకరపోయి ఎలాంటి పని చేయలేని పరిస్థితుల్లో ప్రజానీకం ఉన్నారు. అందరికీ సురక్షిత మంచినీరు అందించాలని, నా ఆడబిడ్డలు ఎవ్వరూ బిందెలు పట్టుకుని కిలోమీటర్ల దూరం నీళ్ల గురించి పోనవసరం లేకుండా నల్లా ద్వారా ప్రతి ఇంటికీ మంచినీరు ఇవ్వాలని, అందించలేని పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో ఓట్లు అడగనసే ఒక నిబద్ధతతో, ఒక కమిట్‌మెంటుతో ఉన్న ముఖ్యమంత్రిగారికి నిజంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది ఎన్నికల మేనిఫెస్టోలో లేని విషయం. గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నపుడు – నా

నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా తాగునీరు అందించాలనే మంచి సంకల్పంతో వారు ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. నా నియోజకవర్గం ఆడపడచులు ఎవ్వరూ కూడా బిందెలు పట్టుకుని దూరప్రాంతాలకు నీళ్ల గురించి పోకూడదనే ఒక మంచి సంకల్పంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వారు ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తెలంగాణ ఆడపడచుల అదృష్టంగా భావించవలసిన అవసరం ఉంది. ఏ ఉద్దేశ్యంతో వారు ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఆ నియోజకవర్గానికి చేశారో, తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే అదే ఉదేశ్యంతో, నా తెలంగాణ ఆడపడచులు మంచినీటి కోసం ఇబ్బందులు పడకూడదని ఈ కార్యక్రమాన్ని రూపొందించి, మూడు సంవత్సరాలలో దీన్ని పూర్తి చేసే విధంగా ప్రణాళికకు రూపకల్పన చేసినందుకు వారిని, మంత్రిగారిని అభినందిస్తున్నాను.

వారి నిబద్ధత వారి ఎనౌన్స్‌మెంటులోనే ఉంది. నేను ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇవ్వనట్లయితే వచ్చే ఎన్నికలలో నేను ఓట్లు అడగను అని అంటే, ఈ స్కీము పట్ల వారికి ఎంత నిబద్ధత, చిత్తశుద్ధి ఉందో మనం ఆలోచించాలి, అభినందించవలసిన అవసరం కూడా ఉంది. ప్రణాళికాబద్ధంగా మంచినీరు అందించి, ఎలాంటి రోగాల బారిన పడకుండా తెలంగాణ ప్రజలను కాపాడాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దానికి సంబంధించి గౌరవ పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు నిన్న జైకా(జపాన్)ప్రతినిధులతో సమావేశం జరిపి, వాళ్లు కూడా ఆకర్షింపబడే విధంగా, ఇదొక్క తెలంగాణ ప్రాంతమే కాకుండా ప్రపంచ దేశాలు ఈ స్కీముని అభినందించే విధంగా శ్రీకారం చుట్టారు. జపాన్ వాళ్లు కూడా నిన్న స్వయంగా వచ్చి – ఈ కార్యక్రమానికి మేము ఆర్థిక సహాయం చేస్తాం, మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు వాళ్లు ప్రభుత్వాన్ని అభినందించడం జరిగిందంటే నిజంగా మనం ధన్యులం అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

వాతావరణం అనుకూలించక, వర్షాలు లేక ఈరోజు చాలా గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశ్యంతో వాళ్లు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, ఈ వాటర్‌గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మంచినీళ్లు అందించాలని ప్రయత్నం చేస్తున్నారు.

మ.12.40

ఆ విధంగా గ్రామీణ జనావాసాలన్నింటికీ ఒక్కొక్క ఇంటికి రోజుకి 100 లీటర్ల చొప్పున, మున్సిపాలిటీ నగర పంచాయతీలకు రోజుకి 135 లీటర్ల చొప్పున, మున్సిపల్ కార్పోరేషన్‌లకు రోజుకి 150లీటర్ల చొప్పున అలాగే పరిశ్రమలకు కూడా మొత్తం డిమాండులో10శాతం చొప్పున నీటిని అందించాలని నిర్ణయించినందుకు నిజంగా ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుత్, నీరు, ఇతర సౌకర్యాలు ఏమీ ఉండవనీ, ఉన్న పరిశ్రమలన్నీ ఇతర ప్రాంతాలకు తరలిపోతాయనే విషయాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చాలామంది సమైక్యవాదులు మాట్లాడారు. దానికి భిన్నంగా ఈ రోజు పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే విధంగా దేశంలోనే కాదు ప్రపంచంలోని ఇతర దేశాల యొక్క పారిశ్రామికవేత్తలు కూడా మాకు అనుకూలమైన ప్రాంతం తెలంగాణా అని భావించే విధంగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంది. అందులో విద్యుత్ కూడా ఒక భాగము. ఈనాడు విద్యుత్ లేకపోవడంతో ఉన్న పరిశ్రమలు కూడా తరలిపోయే అవకాశం ఉందని గతంలో అనుకున్నారు. కానీ ఈ రోజు పరిశ్రమల వారు నిశ్చింతగా ఉండే విధంగా వారికి కూడా వాటర్ గ్రిడ్‌లో భాగంగా మొత్తం డిమాండ్‌లో 10శాతం పారిశ్రామిక ప్రాంతానికి నీటి సరఫరా చేస్తామని అన్నందుకు మరియు వాటర్ గ్రిడ్ నీటిని 3 సంవత్సరాల సమయంలో అందించేందుకు నిర్ణయించినందుకు నిజంగా వారిని అభినందిస్తున్నాను.

అదే విధంగా భవిష్యత్తులో వచ్చే డిమాండ్‌కు సరిపోయే విధంగా కృష్ణా జలాల ద్వారా 19.65టిఎంసీలు, గోదావరి మరియు దాని ఉపనదుల రిజర్వాయరు ద్వారా 19.62టిఎంసీలు, యల్లంపల్లి లైను ద్వారా 3 టిఎంసీలు మొత్తం 42.27 టిఎంసిలు డిమాండ్‌కు అనుగుణంగా ఒక ప్రణాళికా పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

సురక్షితమైన మంచినీటి సదుపాయం లేక చాలామంది రోగాల బారిన పడుతున్నారు. కానీ ప్రజలు సుఖంగా జీవించాలంటే సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలనే ఒక మంచి లక్ష్యంతో రాజకీయాలను ప్రక్కన పెట్టి ప్రతీ గ్రామానికి సురక్షితమైన మంచినీటి సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు తప్పకుండా మనం అందరం మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉంది.

ముఖ్యమంత్రిగారు గతంలో వారి నియోజకవర్గంలో అమలు చేసిన దానినే ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రజానికానికి, దేశానికి ఆదర్శంగా ఉండే విధంగా మన తెలంగాణా రాష్ట్రం మొత్తానికి మంచినీటి పథకాన్ని తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసే విధంగా అన్ని విధాలా అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాల్సిన ఆవశ్యకత ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను. ప్రతీ విషయంలో రాజకీయాల జోలికివెళ్లకుండి. ఒకమంచి కార్యక్రమాన్ని అభినందించాల్సిన అవసరం ఉంది. ప్రతీ పల్లెలో ప్రతీ మహిళా ఈ రోజు సుఖంగా జీవించే విధంగా ఉండాలి. ట్యాంకర్ల ద్వారా నీరు ఎప్పుడు వస్తాయో తెలియక కూలి పని చేసుకునే వారు కూలికి వెళ్లకుండా నీళ్ల గురించి ఎదురుచూసే పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితి రాకుండా నిర్భయంగా నిశ్చింతగా వారి పనికి ఆటంకం కలుగకుండా ఒక మంచి పద్ధతిలో మంచినీటిని అందించాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం తప్పకుండా విజయవంతం అవుతుందని, ప్రజానీకం కూడా దీనిని హర్షిస్తున్నట్లు మీకు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, అవినీతికి ఎలాంటి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఉండే విధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి మా మద్దతు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, తెలంగాణాలో వాటర్ గ్రిడ్‌పై లఘుచర్చలో మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రభుత్వం ఏర్పడగానే శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు మేనిఫెస్టోలో చెప్పకపోయినా, ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. తెలంగాణాలో ఉన్న ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తాను, ఎన్ని వేలకోట్ల రూపాయలు ఖర్చు అయినా తప్పనిసరిగా ఏ ఇంటి ఆడబిడ్డ కూడా నీటి కోసం బయటకు వెళ్లకుండా మంచినీరు ఇంటికే వచ్చే విధంగా చేస్తానని తెలంగాణా వాటర్ గ్రిడ్ పథకం మొదలు పెట్టారు. దానికి నేపథ్యం తీసుకుంటే 1947వ సంవత్సరంలో మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 65 సంవత్సరాలలో చూసుకుంటే చిన్నప్పుడు మేము చదువుకునే రోజుల్లో ఉదయం నాలుగు నుండి ఐదు గంటల లోపే మంచినీరు గానీ మిగతా నీరు గానీ తెచ్చుకోవడానికి సమయం ఉండేది. కొంతమంది ఇళ్లల్లో చేదుడు బావులు ఉన్నప్పటికీ అవి ఇంకిపోయినప్పుడు బయట వాగులు, చెరువులు, సాగునీరు బావుల వద్ద నుండి నీరు తెచ్చుకునేవారం. తదుపరి గ్రామాలలో విద్యుత్ సదుపాయం వచ్చిన తరువాత బోర్లు వేయడం, విద్యుత్ లేనప్పుడు హ్యాండ్ పంపులు వాడుకుని మనం చాలా కష్టపడ్డాము.

ముఖ్యంగా ఈనాటికి 50 శాతం మెరుగుపడినా కూడా సురక్షితమైన నీరు మాత్రం రావడం లేదు. ఇప్పుడే మా మిత్రులు కూడా చెప్పారు. నేను మొన్ననే ఎన్నికయ్యాను. ఎన్నికైన తరువాత మొదటి క్వార్టర్‌లో నాకు సిడిఎఫ్ క్రింద రూ.37.50లక్షలు వచ్చాయి. వాటితో మూడు గ్రామాలను దత్తత తీసుకుంటే ధర్మసాగర్ మండలంలోని రెండు గ్రామాలలో ఒక గ్రామమైన గుండ్లసాగరంకి రూ.5 లక్షలు నిన్నటి రోజున కెలామిటీ రిలీఫ్ ఫండ్ క్రింద విడుదల చేయడం జరిగింది. మల్లికుదురు గ్రామంలో మూడు బోర్లు వేయించగా అందులో రెండు ఫెయిల్ అయ్యాయి. ఒకదానిలో ఒక శాతమే పడింది. మిగతా దగ్గర కూడా అదే విధంగా అక్కడున్నటువంటి బావుల్ని లోతుగా త్రవ్వడానికి కొన్ని కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది. ఇలా ఒకవైపు నీరు లేనటువంటి పరిస్థితుల్లో సిఆర్ఎఫ్ రూపంలో గానీ, సిడిఎఫ్ రూపంలో నిధులు వెచ్చించడం జరుగుతుంది. కానీ ఇప్పటికే 80శాతం సాధించామని ఇంతకుముందు ఉన్న పాలకులు చెప్పుకుంటున్నారు. ఇవన్నీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు గమనించి మీరు చెప్పే మాటలు ఒట్టి మాటలు, అందులో నిజాయితీ లేదు, ఒట్టిడొల్ల అని భావించి ఎవ్వరూ అడుగక పోయినా, టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో లేకపోయినా నిధుల సర్దుబాటు ఇబ్బంది అవుతుందని అనుకున్నా వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి మంచినీరు వచ్చే విధంగా చేయుటకు ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడింది.

గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు చెప్పారు. కెసిఆర్ గారు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు తాను అనేకరైతుల ఇబ్బందులు గమనించడం జరిగింది. బోర్ల రామిరెడ్డి అని ఇప్పటికే 67 బోర్లు వేశారనే విషయం కూడా అందరికీ విదితమే అధ్యక్షా, అది మీకు కూడా తెలుసు. అటువంటి రామిరెడ్డిలు అనేక గ్రామాలలో అనేకమంది ఉన్నారు.

అంతేకాకుండా, శ్రీ కర్నె ప్రభాకర్ గారు వివరిస్తున్నప్పుడు అనేక విషయాలు చెప్పారు. ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఉంటే దానిని తగ్గించడానికి ఫిల్టర్లు పెడుతుంటే ఆ ఫిల్టర్లు కూడా పనిచేయని పరిస్థితి ఉంది. ఆ గ్రామాలలో ఉన్న అనేకమంది పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగడం లేదు. వారి తల్లులు కూలి పనులకు వెలుతూ, వారి పిల్లల్ని అక్కడకు తీసుకువెళ్లలేక ఆ నల్లగొండ ప్రాంతంలోని ఇళ్లల్లోని పిల్లల్ని గుంజలకు కట్టివేసి కూలిపనులకు వెళ్లే దురవస్థ ఈ రోజున నల్లగొండ జిల్లాలో ఇంకా ఉంది. అదే విధంగా అక్కడున్న నీళ్ల సమస్య ఏదో విధంగా ఒక బోర్ వేస్తేనో లేదంటే ఒక ఫ్లోరైడ్ ఫిల్టర్ పెడితేనో ఆగిపోయేది కాదు. ఖచ్చితంగా సర్ఫేస్ వాటర్ ద్వారానే ఆ ఫ్లోరైడ్‌ని తగ్గించాలనే ఉద్దేశంతో ఈ రోజున అరకొరగా ఉన్న బావులు,

బోర్లు అన్నీ పనికిరావని, తప్పనిసరిగా కృష్ణా బ్యాక్‌వాటర్‌ను తీసుకొని సర్ఫేస్ వాటర్ ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణాళికచేశారు. ఈ బోర్లనీటితో పండేపంటల్లో కూడా ఫ్లోరైడ్ కంటెంట్ ఉంది.

ఆ ప్రాంతంలోని పశువుల పాలు త్రాగినా, అక్కడి ధాన్యాలు తిన్ననూ అక్కడి తెలంగాణా తల్లుల చనుబాలల్లో కూడా ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్నట్లు తేలింది. ఇటువంటి పరిస్థితులను చూసి, ఎంతో ఆలోచించి తప్పనిసరిగా ప్రతీ ఇంటికి సురక్షితమైన నీటిని అందివ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆశించారు. తన యొక్క నియోజక వర్గంలో మొత్తం ప్రతీ ఇంటికి మంచినీరు అందించారు. అలాగే ఇటువంటి వాటర్ గ్రిడ్ దేశంలో ఎక్కడైనా ఉన్నాయా? అని అనుకున్నప్పుడు గుజరాత్ రాష్ట్రంలోని కచ్ అనే ప్రాంతంలో కూడా నీళ్లు అందక రైళ్లల్లో ఉండే నీటిని తీసుకునే వారు. ప్రస్తుత ప్రధాని అయినటువంటి గౌరవనీయులు శ్రీ నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టినది కూడా ఇంత సంపూర్ణంగా లేదు. వాళ్లు కొంత ప్లాన్ చేసి ప్రతీ గ్రామంలో కూడా నీళ్లు అందించేందుకు ఒక పాయింట్ మాత్రం తీసుకుపోయారు. ఆ తరువాత ఇంటింటికీ చేర్చారో, లేదో తెలియదు. కానీ, భారత దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మనకున్న జీవనదులైన కృష్ణా, గోదావరిల నుండి నీటిని తీసుకువచ్చి ఈ వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపట్టడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. సిద్ధిపేట మనకు ఆదర్శంగా కనపడుతుంటే, గుజరాత్‌ను ఒకమోడల్‌గా తీసుకుంటే ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని ప్రజలందరికీ కూడా ప్రపంచ రాజకీయ నాయకులకు అందరికీ ఖచ్చితంగా ఒకమోడల్‌గా ఉంటుందనే ఆశా భావంతో ఉన్నాము.

అంతేకాకుండా ఇంతకు ముందు మేము చాలా ఇచ్చాము, ఇంకా దీని అవసరం ఉందా అని చాలా మంది అధికారులు అంటున్నారు. నల్లగొండ లాంటి ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతంలో ఎస్.ఎల్.బి.సి. ద్వారా నీటిని ఇస్తామన్నారు. 30 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన ఎస్.ఎల్.బి.సి. ఇప్పటికీ కూడా పూర్తి కాలేదు. అదే విధంగా, దిండి ప్రాజెక్టును సర్వే చేసి కృష్ణా బ్యాక్ వాటర్ తీసుకువస్తామని చెప్పి ఇంతవరకూ దానిని మొదలు పెట్టలేదు. నల్లగొండలో ఆవిధంగా ఉంటే, మహబూబ్‌నగర్ లో చూసినట్లయితే ఒకవైపు కృష్ణా క్రిందివైపు నుండి పోతుంటే అనేక గ్రామాలలో ఈ రోజుకు కూడా మంచినీటి సరఫరా లేదు. కాబట్టి కచ్చితంగా తెలంగాణా ప్రాంతానికి రావాల్సిన నీటిని త్రాగు, సాగునీటికి దేనికి వాడుకుంటామనేది మా ఇష్టం. ఈరోజున సాగునీరు లేక గ్రామాలలో ఇబ్బంది అవుతోంది. కాబట్టి మీకు హక్కు లేకున్నా కృష్ణా నదిలో ఉన్న నీళ్లను, పెన్నా పరివాహక ప్రాంతంలో ఉన్న నీటిని దొంగతనంగా తీసుకుపోయారు. కానీ మాకు త్రాగునీరు, సాగునీటికై 53 టిఎంసీల నీటిని వాడుకునే హక్కు ఉంది. దానికి ఎవ్వరు అడ్డుపడినా ఈ రోజున ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి తాబేదారులు కొంత మంది మేము అడ్డు పడుతామని చెబుతున్నారు. ఎవ్వరు అడ్డుపడినా, ఎవ్వరు ఏం చేసినా కూడా త్రాగునీరు ప్రాజెక్టు కాకుండా సాగునీరు ప్రాజెక్టు కూడా గౌరవ కె.సి.ఆర్. గారు ఖచ్చితంగా పూర్తి చేస్తారని ఆశాభావంతో మేము ఉన్నాము.

అదేవిధంగా జనగాం, ఆలేరు నియోజకవర్గాలను గమనించినట్లయితే అనేక గ్రామాలలో మంచినీరు లేక ముఖ్యమంత్రిగారి యొక్క అనుమతితో చెరువులు నింపుకున్న సంఘటనలు ఇప్పటికీ కూడా ఉన్నాయి. అదే విధంగా ఆలేరు ప్రాంతంలో ఏడెనిమిది గ్రామాలను చూసినట్లయితే నేటికీ కూడా మంచినీరు లేని పరిస్థితి ఉంది. చివరిగా ఈయొక్క పరిస్థితి ఇలా ఉంటే వాటర్ గ్రిడ్‌లో మనం ప్లాన్ చేసి 84 లక్షల కుటుంబాలకు ఉపయోగపడే విధంగా మొత్తం 25వేల ఆవాసాలకు అవి గ్రామీణ ఆవాసాలు కావచ్చు, 67 నుండి 70వరకు పట్టణ ఆవాసాలు కావచ్చు, వాటికి వాటర్ గ్రిడ్ ద్వారా నీరందించేందుకు ప్రణాళికలు చేస్తున్నాము. ఇందులో నీటిని అందించడమే కాకుండా అందులో వాడినటువంటి పైప్ ఎక్కడైనా పాడైనా కూడా వెంటనే తెలిసే టెక్నాలజీని ఈ రోజు ఉపయోగిస్తున్నారు. అందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ మధ్య కాలంలోనే గౌరవ మంత్రిగారితో నేను రెండు సమావేశాలకు వెళ్లడం జరిగింది. అందులో వాళ్లు ఉపయోగిస్తున్న టెక్నాలజీ ఇంతవరకూ ఎక్కడా ఉపయోగించలేదు. మొత్తం ఒక పైప్‌లైను ఉన్నట్లయితే పైప్‌లైను రెండు చివర్ల ఒక ట్యాగ్ వేసి దానిని కూడా రికార్డ్ చేయడం జరుగుతుంది. అంటే ఎక్కడైనా లీకేజ్ ఉన్నట్లయితే అది ఎక్కడ జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వ కార్యాలయం నుండే గమనించవచ్చు. గౌరవ మంత్రిగారు వాటర్ గ్రిడ్‌ని, స్మార్ట్ గ్రిడ్‌గా చేస్తున్నారు. ఖచ్చితంగా స్కాడా టెక్నాలజీ, ఇతర టెక్నాలజీలను ఉపయోగించి మనకున్న నీటిని ఉపయోగించుకుంటూ అద్భుతమైన ప్రణాళికతో వాటర్ గ్రిడ్‌ను చేస్తున్నారు.

అది తెలంగాణాలోని ప్రతీ ఇంటికి అద్భుతంగా ఉపయోగపడుతుందని, ఇకనుండి ఏ ఇంట్లో కూడా శ్రమ అనేది లేకుండా, సమయం వృధా కాకుండా సురక్షితమైన మంచినీటిని అతి తక్కువ ధరకే ఇంటికి వచ్చే ఈ ప్రణాళికను ప్రవేశపెట్టిన తెలంగాణా ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని, సంబంధిత మంత్రిగారిని అభినందిస్తూ, రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలంటే ప్రతీ

ఒక్కరూ కూడా ఆ గ్రామానికి సంబంధించిన వాళ్లే కాకుండా, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, మంత్రులు కూడా పనిచేస్తేనే నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి అవుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged at 1.30 p.m. today at the dining hall of Jubilee Hall, as such all the Members are requested to participate in the lunch. Friends and the Press are also invited for the lunch.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, వాటర్ గ్రిడ్ పైన మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాటర్ గ్రిడ్ కార్యక్రమం చిన్న కార్యక్రమం కాదు. మంత్రివర్యులందరూ నిన్న శాసన సభలో మాట్లాడుతూ, ఇది పైప్‌లైన్ కాదు-ఇది లైఫ్‌లైన్ అన్నారు. గిరిజన ప్రాంతాలలో మంచినీరు దొరకడం లేదు. ఇక్కడ ఆదిలాబాద్‌కు చెందిన మంత్రివర్యులు జోగు రామన్న గారు ఉన్నారు. ఆదిలాబాద్‌లో మంచినీరు లేక గిరిజన ప్రజలు పిట్టలు రాలినట్లు రాలిపోతూ ఉంటారు. గిరిజన ప్రజల తరఫున ప్రభుత్వానికి, మంత్రి వర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాటర్ గ్రిడ్ ప్రోగాం ప్రకారం ఇంటింటికి నల్లా ఇవ్వకపోతే ఓట్లు అడగనని గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నప్పుడు మేమందరం భయపడ్డాము. ఎందుకంటే, ముఖ్యమంత్రి వద్ద 2001వ సంవత్సరం నుండి ఉద్యమంలో పాల్గొంటూ మరియు ఆ రోజులలో ఆయన రాజీనామా చేసిన తరువాత సిద్ధిపేట వెళ్లడం జరిగింది. కానీ అక్కడ శ్రీరాం సాగర్ నీటిని లోయర్ మానేరు డ్యాము నుండి సిద్దిపేట వరకూ నీటిని ఏ విధంగా తీసుకువచ్చారో అది చూసిన తరువాత మాకు ధైర్యం వచ్చింది.

ప్రస్తుత ముఖ్యమంత్రిగారు మాటలు చెప్పే వ్యక్తి కాదు, పని చేసే ముఖ్యమంత్రి. మాట ఇవ్వరు, మాట ఇస్తే మడమ తిప్పకుండా పని చేస్తారనే ఉద్దేశంతో ఈ రోజు ప్రతిపక్షాలకు ఏమని ఉంది అంటే వాటర్ గ్రిడ్ కార్యక్రమం విజయవంతం అయితే వారికి పుట్టగతులుండవని ప్రజలను కన్ఫ్యూజ్ చేయడం, సంబంధిత అధికారులను కన్ఫ్యూజ్ చేయడం, లేకుంటే మంత్రి వర్యుల పైన ఏదో ఒక ఆరోపణ చేయడం జరుగుతుంది. గిరిజన ప్రాంతాల్లో మంచినీటి కొరకు ఇప్పటికీ ఐదారు కిలోమీటర్ల వరకు బిందెలు ఎత్తుకొని వెళ్తుంటారు.

1.00 మ. వర్షాకాలంలో కూడా నారాయణఖేడ్ నియోజకవర్గంలో త్రాగునీరు దొరకదు. ఈ విషయంపై నేను మా మంత్రివర్యులైన హరీశ్‌రావుతో ఎప్పుడూ కొట్లాడడం జరుగుతుంటుంది. ఫలానా తాండాలలో మంచినీళ్ల బోర్లు లేవు. కొన్ని తాండాలలోని మహిళలు నీళ్లకొరకు 5 నుంచి 6 కిలోమీటర్లు దూరం వెళ్లడం జరుగుతుంది. ఫలానా తాండలలోని క్రొత్తగా పెళ్లైన ఆడపిల్ల "నాకు వర్షాకాలం కూడా మంచి నీళ్లు దొరకవా", అంటూ బిందె ఎత్తుకొని 6 కిలోమీటర్లు వెళ్లడం జరుగుతుంది. అనేక సందర్భాలలో నాకు వచ్చిన కోటిన్నర రూపాయలలో నారాయణఖేడ్ నియోజక వర్గానికి త్రాగునీటి కొరకు కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది. కానీ ఇవ్వాళ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంకి మండలం కర్ణాటక బోర్డర్‌కి ఆనుకొని ఉంటుంది. అక్కడ ఉన్న ప్రజలు నులక మంచం మీద స్నానాలు చేస్తూ క్రింద బకెట్ పెట్టుకుని ఆ నీళ్లు భూమిలోకి పోయి వృధా కాకుండా, ఆ స్నానం చేసిన నీళ్లను సాంపీ వేయడానికి ఉపయోగించే దౌర్భాగ్యంలో అక్కడి ప్రజలు ఉన్నారు. ఏమడిగారు అధ్యక్షా? ఈ 68 సంవత్సరాల ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులు త్రాగడానికి మంచినీళ్లు ఇవ్వండి, తాండాలకు రోడ్లు ఇవ్వండి, మెడికల్ ఫెసిలిటిస్ ఇవ్వండని అడిగారు తప్పా, మాకు ఎస్‌సి సబ్‌ప్లాన్‌లో రూ. 100 కోట్లు లోన్ ఇవ్వండి, లేకుంటే ఏదైన ఫ్యాక్టరీ పెట్టుకుంటామని ఎక్కడా అడగలేదు.

నాటి నుండి, ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కృష్ణా వాటర్ బోర్డుకి ఇప్పటికి ఉత్తరాలు రాస్తూ ఉంటాడు. ఆ ప్రాంత గిరిజనులకు సాగునీరుకే ఇవ్వాలి. త్రాగునీటికి ఇవ్వొద్దనే విధంగా అడ్డుపుల్లలు వేస్తుంటాడు. 9 సంవత్సరాలు మన ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రికి చాలా ప్రాధాన్యత ఇచ్చాము. కానీ ఆ రోజులలో బిల్‌క్లింటన్ వచ్చినా, ప్రపంచ బ్యాంకు చైర్మన్ వచ్చినా గిరిజన నృత్యాలు అవసరమయ్యాయి గానీ వారి గురించి, నీళ్లసమస్య గురించి అడగలేదు. ఇవ్వాళ వాటర్‌గ్రిడ్ ప్రోగ్రామ్ ఏదైతే ఉన్నదో అది గిరిజనులకు చాలా తోడ్పడుతుంది. ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టువల్ల దేవరకొండ నియోజకవర్గంలోని సాగర్ తాండాలు మునిగాయి. ఇటు సాగర్ కనిపిస్తూ ఉంటుంది, కానీ త్రాగడానికి గుప్పెడు నీళ్లు కూడా దొరకవు. ఈ నీళ్లు మొత్తంలో మన ఉమ్మడి రాష్ట్రంలో కుడి కాలువని ఎక్కడికి తీసుకుపోతున్నారు అధ్యక్షా? ఆదిలాబాద్, కేరామేరి, సిర్‌పూర్-(U) గిరిజన ప్రజలు త్రాగడానికి నీళ్లు దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రజలు వారానికి ఒకసారి స్నానం చేసే పరిస్థితి ఉంది. కంకి, మనూర్‌లో కుటుంబంలో పదిమంది ఉంటే ఆ పది మంది బిందె పట్టుకొని నీళ్ల కొరకు 5 నుంచి 6 కిలోమీటర్ల వరకు

పోతేనే అక్కడ అన్నం పెట్టే పరిస్థితి ఉంది. ఇవ్వాళ ఏమడిగారు? 50 మీటర్ల దూరంలో కంటే ఒక నల్లా ఉండవద్దు, ఆ ఇంటి ఆవరణలో ఉండాలనే ఉద్దేశ్యంతో ఇవ్వాళ వాటర్‌గ్రిడ్ ప్రోగ్రామ్ చేయడం జరిగింది. 9 సంవత్సరాల ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చందాల బాబు, దంచుకోరా బాబు, జేబు నింపుకోరా బాబు అనే ప్రక్రియ మొదలైంది. గిరిజన ప్రజలకు కానివ్వండి, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ప్రజలకు నీళ్లు ఎక్కువ అవసరం. నీళ్లు పావర్టీ లైన్‌లో ఉంటారు. త్రాగడానికి కాదు, ఎవరైనా సంబంధానికి వచ్చినపుడు మీ నారాయణఖేడ్‌లో నీళ్లు దొరుకుతాయా? అని అంటే అందుకు వారు దొరకవని చెప్పే పరిస్థితి ఉంది. నీళ్లకోసం 5, 6 కిలోమీటర్లు వెళుతామంటే ఆడపిల్లను ఇచ్చే పరిస్థితి లేదు అధ్యక్షా. మా తాత ముత్తాతలు 68 సంవత్సరాలలో 10 సార్లు ఓట్లు వేయడం జరిగింది. 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ, 15, 16 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము ఏమడిగాము? ఒక ఇండస్ట్రీ కట్టడానికి లోన్ అడగలేదు. ఆర్థికంగా బాగుపడడానికి ఇంకొకటి అడగలేదు. ఒక గుక్కెడు నీళ్లు కావాలని అడిగాము. ఇవ్వాళ మన మంత్రివర్యులకు నా మిత్రుడు అన్నట్లు 2001 నుండి మేము మూవ్‌మెంట్‌లో కానివ్వండి, మహబూబ్‌నగర్‌జిల్లాలో ఆరోజు ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రి గారు ఏదైతే పాదయాత్ర చేశారో, సుంకేసుల ప్రాజెక్టుల దగ్గర నిలబడి చూస్తే మాకు కళ్లకు నీళ్లు వచ్చాయి అధ్యక్షా. పాలమూరు జిల్లాను మాజీ ముఖ్యమంత్రి దత్తత తీసుకున్నప్పుడు మాకు మంచి రోజులు వచ్చాయని అనుకున్నాం. ఎక్కడా వచ్చాయి అధ్యక్షా? దత్తత తీసుకొని ఇంతకుముందు నేను చెప్పినట్లు 9 సంవత్సరాలు దంచుకొని, జేబు నింపుకున్నారు. మహబూబ్‌నగర్ ప్రజలు ఎక్కడికి వెళ్లారు అంటే, వలస వెళ్లడం జరిగింది.

ఇవ్వాళ వాటర్‌గ్రిడ్ ప్రోగ్రామ్ భారతదేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ ప్రజలకు ఇంటింటికి త్రాగునీరు వస్తే, మాకు పుట్టగతులు ఉండవనే ఆలోచనతో, వారికి ఏం చేయాలో అర్థంగాక నిన్ననే బస్సుయాత్ర మొదలుపెట్టారు. ఈ వాటర్‌గ్రిడ్ ప్రోగ్రామ్ వందకు వంద శాతం సక్సెస్ అవుతుంది. మాటలు చెప్పే ముఖ్యమంత్రి కాదు దమ్మున్న ముఖ్యమంత్రి, ధైర్యమున్న ముఖ్యమంత్రి, పనిచేసే ముఖ్యమంత్రి అధ్యక్షా. అందుకోసమే వారికి ఇప్పటినుండే బి.పి హై లెవెల్ పెరిగి చెమటలు వస్తున్నాయి. వచ్చే ఎన్నికలలో వారికి ఏమి ఉండదనే ఉద్దేశ్యంతో ఈ విధంగా చేయడం జరుగుతుంది. మిషన్ కాకతీయ అంటే కమీషన్ కాకతీయ అంటారు. వాటర్‌గ్రిడ్‌ను కమీషన్ వాటర్‌గ్రిడ్ అంటారు. నిన్న మా మంత్రివర్యులు ఎక్కడైనా అవినీతి జరిగితే, మీకు దమ్ముంటే, బుజువు కనుక చేస్తే నేను రాజీనామాకు సిద్ధమని చెప్పడం జరిగింది. ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రిగారు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజలకు పట్టం కట్టారు. ఇవ్వాళ వాటర్‌గ్రిడ్ సాధించుకుంటున్నాము. అదేవిధంగా మిషన్‌కాకతీయ కానివ్వండి, ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకున్నా ఇవ్వాళ ప్రజల అవసరాలు ఏమున్నాయో, వారి అవసరాలకు తగిన విధంగా ముఖ్యమంత్రి గారు చేయడం జరుగుతుంది. ఈరోజు మీ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ, ఈ అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ గురించి ఏమి చెప్పమంటారు అధ్యక్షా? ఈనాటిదా గోస అధ్యక్షా. 66 ఏళ్ల నాటి నుండి ఉన్న గోస. మనం ఉద్యమం చేసింది ఎందుకొరకు అధ్యక్షా? నీళ్లు, నిధులు, నియామకాలు కావాలనే ఉద్దేశ్యంతో 60 ఏళ్లు సమైక్య పాలనలో ఉంటే, మంచినీళ్లు కూడా దొరకలేదు. మనకు తలాపున రెండు జీవనదులు పారుతున్నాయి. ఒకటి గోదావరినది, ఇంకొకటి కృష్ణానది. రెండు నదులు ఉన్న ప్రాంతంలో కూడా గుక్కెడు నీళ్లు దొరకలేదు. కాబట్టి ఆ నీళ్లను ఇవ్వాలనే సంకల్పంతోటి, నీళ్ల కొరకు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనేటువంటి విషయం తెలిసిన ముఖ్యమంత్రి గారు కాబట్టి. మన తెలంగాణ ప్రాంతమంతా మెట్ట ప్రాంతం. ఒక ఊరికి వెళితే ఏ ఊళ్లోనైన గానీ బిందె పెట్టనంటు వంటి మహిళా ఉంటుందా? నా చిన్నతనంలో ఇప్పటికి కూడా తెలుసు అధ్యక్షా, కిలోమీటరు దూరంలో ఉన్న వాగుకు పోయి, వాగులో చెలిమె త్రవ్వి, చెలిమె నుంచి నీరు పట్టుకొని వస్తే అవి మంచినీళ్లు అధ్యక్షా. కాబట్టి అవికూడా రక్షిత నీళ్లా అధ్యక్షా? అక్కడ ఉన్న నీళ్లు త్రాగడం వల్ల ఎన్ని రోగాలతోటి అలుముటించినాం అనేటువంటి విషయం మీకు బాగా తెలుసు అధ్యక్షా. కాబట్టి అటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నటువంటి ప్రజలను గుండెలో పెట్టుకున్నటువంటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు.

గతంలో 25 ఏళ్ల క్రితం సిద్ధిపేట నియోజకవర్గంలో ఒక్క మహిళ కూడా బిందె పట్టుకొని నీళ్లు తీసుకురావద్దనే ఉద్దేశ్యంతో , 60 కిలోమీటర్లు ఉన్నటువంటి లోయర్ మానేరు ఎల్ఎమ్‌డి ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకొని వచ్చి, నియోజకవర్గంలోని ప్రజలందరికి కూడా నీళ్లు ఇచ్చినటువంటి ఉదంతం ఉన్నది. సిద్ధిపేట నియోజకవర్గంలో నా గ్రామం సరిహద్దులో, పొలిమేరలో ఉంటుంది. నేను నా గ్రామానికి ఎప్పుడు వెళ్లినా, ఏమయ్యా సుధాకర్ రెడ్డి, అక్కడ ప్రక్క గ్రామంలో నీళ్లు ఉంటాయి, మన గ్రామంలో నీళ్లు రావు. ఎన్ని రోజులు ఇలా అనేటువంటి మాట చెబుతున్నారు. కాబట్టి మా ఊళ్లో నీళ్లు కావాలనే

తపనతోటి, వాగు ఎండిపోతే, వాగుకు అనుగుణంగా ఉండే బోరు వేసి, ఆ బోరు బాగు చేయడం జరిగింది. మొత్తం ఎన్ని మీటర్లు త్రవ్వినా కానీ, నీళ్లు లేకపాయే. ఆ నీళ్లు అడుగంటిపోయిన తర్వాత నీళ్లు దొరకనటువంటి పరిస్థితి వచ్చేది. అందువల్ల గ్రామీణ ప్రజలందరు కూడా పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి వచ్చేది. గ్రామాలన్నీ కూడా ఖాళీ అయిపోయాయి. కాబట్టి ఆ విషయాలన్నీ గమనించి, గ్రామాల్లో తిరిగి పూర్వ వైభవం రావాలి. వృత్తిదారులందరు కూడా వారి గ్రామాలలో ఉండాలి. వ్యవసాయం కళకళ లాడాలనేటువంటి సంకల్పంతో, అటు సాగునీరుకు, ఇటు త్రాగునీరుకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చాలనే ఉద్దేశ్యంతో బడ్జెట్‌లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఇవ్వాళ ఘంటాపథంగా చెబుతున్నాం. ఆ రకంగా ప్రాజెక్టు నిర్మాణం చేసి, సుమారు రూ.40,000 కోట్లు ఖర్చైన కూడా, గ్రామీణ ప్రాంతాలలో ఉండేటటువంటి ప్రజలకు రక్షితమైన నీళ్లు ఇవ్వడం, అలాగే, మనం చూసినట్లైతే 20 సంవత్సరాల క్రితం ఉద్యమం సందర్భంగా ఢిల్లీకి వెళితే అక్కడ రైల్వేస్టేషన్‌లలో నీళ్ల డబ్బాలు పట్టుకొని నల్ల వెంబడి తిరిగే ఉదంతం ఉన్నది. కానీ ఇవ్వాళ మన పట్టణ ప్రాంతాలలో ఉండేటటువంటి వారికి మినరల్ వాటర్ అమ్ముకునేటటువంటి పరిస్థితి వచ్చింది. కాబట్టి ఆ విధంగా జరగకుండా సురక్షితమైన మంచినీరు ఇవ్వాలనే సంకల్పంతో ఈ రోజు ఇంతపెద్ద ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. మేము ఎన్నికల సందర్భంగా ఎన్నడూ చెప్పకపోయినప్పటికి కూడా ప్రధానంగా ఇది ముఖ్యమైనదని భావించడం జరిగింది. నిధులు కూడా ఇవ్వాళ ఈ ప్రాజెక్టు అనౌన్స్ చేసిన వెంటనే కేంద్రప్రభుత్వంలో ఉండేవారు కూడా స్పందించి దానికనుగుణంగా నిధులు విడుదల చేస్తున్నటువంటి విషయాన్ని గమనించాలి. దేశవ్యాప్తంగా ప్రపంచంలో ఈరోజు నీటికి ఉండేటటువంటి ప్రాధాన్యతను గుర్తించి, దానికి అందుబాటులో ఉండే రీతిగా ఇన్ని నిధులు వస్తున్నాయనే విషయాన్ని గమనించాలి. కాబట్టి మా గ్రామీణ ప్రాంతాలలో ఉండేటటువంటి ప్రజలకు సురక్షితమైన మంచినీరు ఇవ్వాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

కానీ మా దురదృష్టం, ప్రతిపక్షాల వారు లేరు అధ్యక్షా. వారు ఉంటే ఇంకా మాకు ఉత్సాహం ఉండేది. వారు లేకపోవడం వల్ల నేను నిరుత్సాహంగా మాట్లాడే పరిస్థితి వస్తుంది. వారు ఉన్నట్లయితే "మీ సంగతేంటో చెబుతాం" అనేటువంటి మాట ఉండేది. ఎంతసేపు వారి ఆలోచన ఏమిటి అధ్యక్షా? మా రాములు నాయక్ అన్నట్లుగా 60 ఏళ్ల నుంచి దంచుకో, దించుకో అనేటటువంటి పరిస్థితి ఉంది. వారికి కమీషన్ తీసుకోవాలనే ఆలోచన తప్ప మంచినీరు ఇవ్వాలనే ఆలోచన రావడం లేదు. కాబట్టి ఆ కమీషన్‌లు ఏమిటో మీకు తెలుసు. మేము మాత్రం నిఖార్సుగా, నా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో, అటు త్రాగునీటికి, ఇటు సాగునీటికి ఇచ్చేటటువంటి ప్రాజెక్టులే ఏర్పాటు చేశాము. కేవలం పట్టణ ప్రాంతాలలోనే పరిశ్రమలు ఉండడం కాదు, గ్రామీణ ప్రాంతాలలో కూడా పరిశ్రమలు రావాలనే లక్ష్యంతో పరిశ్రమలకు కూడా 10 టిఎమ్‌సీల నీరు వచ్చేటట్లుగా ఆ ప్రాంతానికి నీటి సౌకర్యం కల్పించేటట్లుగా ఇందులో ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో సుమారు మనకందరికి తెలిసినటువంటి విషయం ఇవ్వాళ మొత్తం ప్రాజెక్టులో 26 సెగ్మెంట్లు ఉన్నాయి. ఈ 26 సెగ్మెంట్లలో కూడా రెండు జీవనదులలో ఉండేటటువంటి నీళ్లసమస్య గురించి పెద్దలు మా ప్రభాకర్ చెప్తుతూ వచ్చాడు. ఫ్లోరోసిస్ వ్యాధి వల్ల నల్లగొండ జిల్లాలో ఉండేటటువంటి ప్రజలకు పెళ్లిళ్లు కావటం లేదు. ఆ ప్రాంతాలకు వెళ్లడానికి మహిళలు భయపడుతున్నారు. కాబట్టి అటువంటి పరిస్థితి రాకూడదనే ఆలోచనతో నల్లగొండ జిల్లాకు మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా కృష్ణా వాటర్ నుంచి మొత్తం పైపులను సరఫరా చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగింది.

ఇవ్వాళ నిధులతోటి పైపులైన్ల నిర్మాణాన్ని చేపట్టి, ఇంటింటికి నల్లాల ద్వారా నీళ్లు ఇస్తామనే మాటకు కట్టుబడి ఉండడం జరిగింది. గ్రామాలలో పర్యటన చేస్తున్నప్పుడు తెలుస్తుంది అధ్యక్షా. ప్రజలందరూ ఏమంటున్నారు? అరే ఏ మాట చెప్పిండయ్యా కెసి.ఆర్ గారు. భలే చెప్పిండూ. వచ్చే ఎన్నికల వరకు నల్లా ద్వారా నీళ్లు ఇవ్వకపోతే నేను ఓటే అడగనటువంటి మాట చెప్పాడు. ఇటువంటి మాట ఎవ్వరైనా చెప్పారా అధ్యక్షా? ఇవ్వాళ ప్రపంచంలో ఏ నాయకుడు చెప్పనటువంటి రీతిగా, ఒక లక్ష్యం పెట్టుకొని, 3 సంవత్సరాలలో పూర్తి చేసి ఇంటింటికి నల్లాల ద్వారా నీళ్లు ఇస్తామనేటువంటి మాట చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే ప్రణాళిక రూపకల్పన చేస్తున్నాము. ఆ ప్రణాళికలను ఆచరణలో పెట్టేటట్లుగా, చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. ఇది మామూలు విషయమా అధ్యక్షా, సాధారణంగా అయ్యేది కాదు.

గతంలో మేము ఎంతో మంది మంత్రులను చూశాము. ఏ మంత్రి కూడా సరైన తపనతోటి చిత్తశుద్ధితో పనిచేసే వారు కాదు. కాబట్టి యువకుడు, ఉత్సాహవంతుడు, చేయాలనుకున్న తపనతోటి పనిచేసే మంచి మనస్సున వ్యక్తి, పంచాయతీ శాఖ మంత్రి శ్రీ కె.తారక రామరావు గారిని ఎంపికచేసి ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది. తద్వారా వారు ఆ ప్రణాళికలో సరైన వ్యూహాన్ని రూపకల్పన చేసి, ఎక్కడి నుండి నిధులు రాబట్టాలి, ఆ నిజాన్ని ఏవిధంగా వెచ్చించాలి, ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఆశ్రిత పక్షపాతం మచ్చు

తెరపడకుండా, బంధుప్రీతిని ఆమడ దూరంలో పెట్టేటట్లుగా ఆ రకమైన కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి దీని గురించి ప్రజాప్రతినిధులందరం కలిసికట్టుగా, వారి వారి సెక్టార్లలో ఉండేటటువంటి పనులను సక్రమంగా అమలయ్యేటట్లు కార్యక్రమాన్ని రూపకల్పన చేసినప్పుడే మనం అనుకున్నటువంటి లక్ష్యం నెరవేరుతుంది. కాబట్టి అందరం బాధ్యతాయుతంగా మన రామన్నకు మేమందరం కూడా ఆంజనేయులుగా ఉంటాం. వారి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసే విధంగా మేమందరం కూడా ఈ రోజు శపథం చేస్తున్నామనేటువంటి మాట చెబుతున్నాం. దీని మీద ఇంకా ఎంత మాట్లాడినా తక్కువే అధ్యక్షా. ఎందుకంటే ఎన్ని సెక్టార్లలో ఎంత నిధులు వస్తున్నాయి, ఏ రకంగా పైపులైన్ల నిర్మాణం జరుగుతుందో, గతంలో చూశాము.

దేవాదుల ప్రాజెక్టు ద్వారా పైపులైన్లలో నీళ్లు తీసుకురావాలని అనుకుంటే మొత్తం పైపులు పగిలిపోయిన ఉదంతం ఉన్నది. మా రామన్న నేతృత్వంలో మాత్రం అలా జరగకుండా పైపులైన్ల నిర్మాణం సక్రమంగా అమలయ్యేటట్లుగా, నీళ్లసరఫరా జరిగేటట్లు సరైన రీతిగా కార్యక్రమాన్ని రూపకల్పన చేయాలి. ఎవ్వరూ కూడా దీనిలో అవినీతి అనే మచ్చ కనపడకుండా, ఆ రకమైన కార్యక్రమాలు తీసుకోవడం కేవలం మా రామన్న ద్వారా సాధ్యమవుతుందనే నమ్మకం ఇవ్వాళ ప్రజలందరికి కలుగుతుందనే విషయాన్ని తెలియజేస్తూ, ఈ అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.రాజేశ్వర్‌రావుః అధ్యక్షా, వాటర్‌గ్రిడ్ పథకంపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. సోదరుడు సుధాకర్‌రెడ్డి గారు టీచర్. పాఠాలు అక్కడ చెబుతాడు, ఇక్కడ కూడా బాగా చెబుతాడు. అలాగే సోదరులు రాములు నాయక్ గారు, రాజేశ్వర్‌రెడ్డి గారు కూడా మాట్లాడారు. నల్లగొండ జిల్లా వారు చాలా మంది మాట్లాడడం జరిగింది, కాబట్టి సమస్యలు నల్లగొండలోనే కాదు తెలంగాణలోని ప్రతి జిల్లాలలోను అదే పరిస్థితి ఉన్నది. ఈరోజు వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తెలంగాణలో నీటి సమస్య త్రాగునీరు విషయంలో ఈ విధంగా ఉంటుందని ఎవ్వరూ ఊహించలేదు. మేము చిన్నప్పుడు అనుకునే వాళ్లం . మన తెలంగాణ వాళ్లు దుబాయ్‌లోని మస్కట్ పోయినప్పుడు అక్కడ నీళ్లు కొనుక్కొని త్రాగుతారంటే "అయ్యో అదా పరిస్థితి వాళ్లది, నీళ్లు కొనుక్కొని త్రాగుతారా?" అని చెప్పేసి ఆశ్చర్యపడేవాళ్లం. కానీ ఈరోజు మన తెలంగాణలో కూడా అదే డబ్బాలలో మంచినీళ్లను కొనుక్కొని త్రాగడం చూస్తూ ఉంటే, మనం ఈ పరిస్థితికి వస్తామని ఎన్నడూ కూడా ఊహించలేదు. ఒకప్పుడు చరిత్ర చెబుతుంది. ఏమని చెబుతుంది? 60 సంవత్సరాలు ప్రజానాయకులు గ్రామాలకు వెళ్లి, ఓట్ల గురించి అడిగినప్పుడు వారు "మా గ్రామాలలో త్రాగడానికి నీళ్లు లేవు, మంచినీరు కావాలి" అని అప్పటినుండి విన్నవించుకుంటున్నారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని రోజులైన డ్యామ్ సమస్య తీరలేదు. మళ్లీ నాయకులు గ్రామలకు వెళ్లినపుడు, అక్కడ ఉన్న ప్రజలు మొదటగా నీళ్ల సమస్య గురించి అడిగితే తలదించుకునే పరిస్థితి ఈనాటికి కనిపిస్తుంది. ఇటువంటి తలదించుకునే పరిస్థితి కలగొద్దని, మన తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నీళ్లు ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవ్వాళ మొట్టమొదట మనిషి ఆరోగ్యంగా ఉండేది నీళ్ల వలన, తర్వాత ఆహారం, వాతావరణం మొదలైనవి. కాబట్టి స్వచ్ఛమైన నీళ్లు ఇవ్వడం వలన మనిషి ఆరోగ్యంగా బ్రతుకుతారు. మంచిగా పనిచేస్తారు. బాగా కష్టపడతారని మంచినీళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు మొదట తన జీవిత ప్రణాళికలో ఒక సంకల్పాన్ని పెట్టుకోవడం జరిగింది.

1.20 మ. అధ్యక్షా, ఈరోజు సిద్దిపేట నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీసుకుని, అభివృద్ధి చేయడంలో గౌరవ ముఖ్యమంత్రిగారు విజయం సాధించారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవరి ఊహకి అందని ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. 98 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న 33 మున్సిపాలిటీలను ఏకకాలంలో అభివృద్ధి చేయడం మామూలు విషయం కాదు. ఒక గ్రామంలో బోరు వేయాలన్నా లేదా ట్యాంకు నిర్మాణం చేపట్టాలన్నా, ఒకటి,రెండు సార్లు ఆలోచించిగాని చేపట్టడం జరగదు. కాని ముఖ్యమంత్రిగారు తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం సంతోషకరం. ఆ బాధ్యతను యువనాయకుడు, గౌరవ మంత్రివర్యులు శ్రీ కెటిఆర్‌గారికి అప్పగించడం జరిగింది. తెలంగాణ సాధించడం ఎంత ముఖ్యమో, ప్రజలకు నీరు ఇవ్వడం కూడా అంతే ముఖ్యంగా వారు భావించారు. ప్రతి ఇంటికి నీరు అందించడం చాలా గొప్ప విషయం. తెలంగాణ చరిత్రలో ఇదొక మహత్తర విజయంగా నిలిచిపోతుంది.

మంచినీటికి ఉన్న ప్రాధాన్యం అందరికీ తెలిసిందే. అది మన కనీస అవసరం. ఇంటికి ఎవరైనా బంధువుగాని, అతిధిగాని వస్తే, ముందుగా వారికి తాగడానికి మంచినీళ్లిచ్చి, గౌరవిస్తాం. వారు తినడానికి ఏమి పెడతారో అది ముఖ్యం కాదు. ముందు వారికి చల్లటి నీళ్లిచ్చి, అతిధి మర్యాద చేయడం మన సంప్రదాయం. దానికి వారు సంతోషపడి, చల్లగా ఉండుమని మనల్ని దీవిస్తారు. గ్రామాలలో

స్త్రీలు కుండలు, బిందెలు పట్టుకుని బావులు, మోటర్ల దగ్గరకు పోవలసిన అవసరం రాకూడదని ముఖ్యమంత్రిగారు ఇంటింటికి మంచినీరందించే కార్యక్రమం చేపట్టారు. రాజకీయ నాయకులు ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు, హామీలు ఇవ్వడం సర్వసాధారణం. తరువాత మరిచిపోతారు. వాటి గురించి పట్టించుకోరు. కాని మన ముఖ్యమంత్రిగారు అలా కాకుండా, నేను మంచినీరు ఇవ్వలేకపోతే, ఓటు అడగను అని చెప్పారు. అంతటి దమ్ము ధైర్యం ఉన్న నాయకుడు మన సిఎంగారు అని మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు ఏ నాయకుడు ఇలా చెప్పలేదు. స్వతంత్రం వచ్చినప్పటినుండి ఇటువంటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న నాయకుడు మనకు చరిత్రలో కనిపించలేదు. అటువంటి నాయకుడు మన రాష్ట్రానికి దొరకడం చాలా సంతోషకరం.

ఇటువంటి గొప్ప చర్చ జరుగుతున్నప్పుడు ప్రతిపక్షం సభలో లేకపోవడం వారి దురదృష్టం అని చెప్పాలి. ఖచ్చితంగా మన రాష్ట్రం అభివృద్ధిలో ముందు నిలుస్తుంది. ప్రతి గ్రామంలో మంచినీటి సౌకర్యం ఏర్పడి, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారు. మళ్లీ ఈ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వారు ముఖ్యమంత్రిగారిని నిండుమనసుతో ఆశీర్వదిస్తారు. ఈ రోజు ప్రభుత్వానికి పూర్తి సహాయసహకారాలను అందించే మంచి ఇంజనీర్లు అండగా నిలిచారు. ఎలాంటి మచ్చలేకుండా, కష్టపడి, నిజాయితీగా పనిచేసే శ్రీ సురేందర్ రెడ్డి వంటి ఇంజనీర్లని నియమించారు. వారంతా రేయింబవళ్లు అంకిత భావంతో పనిచేసి, ప్రభుత్వం రూపొందించే పథకాలు విజయవంతం కావడానికి దోహదపడుతున్నారు. ఈ రోజు సిబ్బందిలో చైతన్యం కలిగించి, వారిని శ్రీ కెటిఆర్‌గారు ముందుకు నడిపిస్తున్నారు. తాను మంత్రిననే హోదాని ప్రదర్శించకుండా, అందరినీ సమన్వయ పరుస్తూ, ముందుకు తీసుకుపోతున్నారు. అమలుచేసే ప్రతి పథకం కూడా నాణ్యతతో కూడి ఉండేలా వారు దిశానిర్దేశం చేస్తున్నారు.

చివరగా నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఏది ఏమైనప్పటికీ, ఈ వాటర్ గ్రిడ్ పథకం వల్ల, ప్రజల గుండెల్లో మీరు చిరస్థాయిగా నిలిచిపోతారు. బిర్యానీ తిన్నదానికంటే, ఒక గ్లాసు నీళ్లు తాగితే ప్రజలు మరచిపోరు. జీవితాంతం మంత్రి శ్రీ కెటిఆర్‌గారిని గుర్తుంచుకుంటారని, వారికి నిండైన జీవితం లభిస్తుందని చెప్పి, మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, వాటర్ గ్రిడ్ అనే అంశం మీద జరుగుతున్న లఘు చర్చలో ప్రసంగించడానికి నన్ను అనుమతించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. గడచిన అరవై ఎనిమిది సంవత్సరాల కాలంలో ఎవరూ ఊహించని విధంగా ప్రతి గ్రామానికి మంచి నీరు, ప్రతి దళిత వాడకి, తండాలలో ఉన్న ఇంటింటికి నల్లా నీటిని అందించే గొప్ప లక్ష్యంతో వారు ఈ వాటర్ గ్రిడ్ పథకానికి రూపకల్పన చేయడం జరిగింది. యువ నాయకులు, డైనమిక్ లీడర్ శ్రీ కెటిఆర్‌గారి నాయకత్వంలో ఈ పథకాన్ని చేపట్టడం జరిగింది

మొన్న మా వరంగల్ జిల్లా ఆత్మకూర్‌లో, అదే విధంగా బచ్చన్నపేటలో కూడా వాటర్ గ్రిడ్ పథకానికి ఈ నెల మూడవ తేదీన శంకుస్థాపన గౌరవ మంత్రిగారి చేతుల మీదుగా జరిగింది. బచ్చన్నపేట మా స్వంత గ్రామం. నేను గత ముప్పై సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నాను. ఎంతోకాలంగా మాది కరువు ప్రాంతంగా గుర్తించబడింది. సిద్దిపేట పక్కనే బచ్చన్నపేట, చేర్యాల గ్రామాలు ఉన్నాయి. అక్కడ ఎప్పుడూ కాలం కలిసిరాదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. సిద్దిపేట నియోజకవర్గంలో చక్కగా మంచినీరు లభిస్తుంది. మా చేర్యాల ఇప్పుడు జనగాం నియోజకవర్గంలో కలవడం జరిగింది. పక్కనే ఉన్న సిద్దిపేటకు నీళ్లు దొరుకుతాయి, మన ప్రాంతంలో నీటికి కరువు అని ప్రజలు ఆవేదన పడుతుంటారు. మా జనగాం గతంలో నల్గొండ జిల్లాలో ఉండేది. మేము ఫ్లోరైడ్ సమస్యను అనుభవించాము. మా ఊళ్లో బోర్లు వెయ్యి ఫీట్ల వరకు వేసినా, నీళ్లు రావు. ఎంత లోతుకు పోతే అంత కలుషిత నీరు వస్తుంది. ఆ విషపు నీళ్లను మా ప్రజలు తాగడం జరుగుతున్నది.

మా ఊరికి గౌరవ మంత్రిగారు వాటర్ గ్రిడ్ కార్యక్రమానికి వచ్చి, ఉపన్యాసం ఇచ్చి వెళ్లిన తరువాత ప్రజల్లో గొప్ప సంతోషం కనిపించింది. ఇక నుండి మాకు మంచినీటి కష్టాలకు తెరపడిందని వారు సంబరపడటం మేము అక్కడుండి కళ్లారా చూసాము. గౌరవ మంత్రిగారు ఈ పథకం ఒక సంవత్సరం లోపు పూర్తవుతుందని సభాముఖంగా ప్రకటించినప్పుడు నేను గర్వంతో ఉప్పొంగిపోయాను. వచ్చే ఎన్నికల నాటికి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించలేకపోతే, వారిని ఓట్లు అడగము అని ముఖ్యమంత్రిగారు ధైర్యంగా చెప్పారు. అప్పుడు వారి పక్కన ఉన్న నాయకులు కంగారుపడటం జరిగింది. ఛాలెంజింగ్‌గా తీసుకున్నప్పుడే పనులు జరుగుతాయి. నీరు ఇవ్వకపోయే సమస్యే లేదని వారు కుండ బద్దలుకొట్టినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వచ్ఛమైన నీళ్లు తాగాలని ముఖ్యమంత్రిగారు ఈ వాటర్ గ్రిడ్ పథకానికి రూపకల్పన చేయడం జరిగింది. వారు శాసన సభ్యులుగా ఉన్నప్పుడే సిద్దిపేట నియోజకవర్గంలో ఇటువంటి పథకాన్ని అమలు చేసి, విజయం సాధించారు. భారతదేశంలోనే మొట్టమొదటి

నియోజకవర్గంగా సిద్దిపేట పేరుపొందింది. తాగునీరు, సాగునీరు మాత్రమే కాక, పరిశ్రమల కొరకు పదిశాతం నీటిని కేటాయించుకోవడం జరిగింది. పరిశ్రమలను ప్రోత్సహిస్తేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. ఈ వాటర్ గ్రిడ్ పథకాన్ని కేంద్ర మంత్రులు కూడా మెచ్చుకోవడం జరిగింది. ఇంత చక్కటి కార్యక్రమాన్ని రూపొందించినందుకు మన ముఖ్యమంత్రిగారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఈ రోజు సభలో ప్రతిపక్ష సభ్యులు ఎవరూ లేరు. గౌరవ ఎల్.ఓ.పి.గారు గతంలో మంత్రిగా పనిచేసారు. వారి హయాంలో ఎప్పుడూ ప్రజలకు తాగునీరు అందించే విషయం గురించి ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం ఒక మంచి పని చేస్తుంటే లేనిపోని విమర్శలు చేస్తున్నారు. ప్రజలు ఈ వాటర్ గ్రిడ్ పథకాన్ని మనస్ఫూర్తిగా అభినందించి, ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం లేకపోవడంతో, ఏదో ఒక కారణంతో వారు బయటకు వెళ్లిపోయారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు చెల్లించే ఎక్స్‌గ్రేషియా జూన్ రెండవ తేదీనుంచి వర్తింపచేయాలని వారు డిమాండ్ చేస్తే, ప్రభుత్వం వెంటనే ఆమోదించింది. ఇప్పుడు రుణ మాఫీ ఏకమొత్తంగా చేయమంటున్నారు. దానికి మన గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు మూడు గంటలసేపు సుదీర్ఘంగా వివరణను ఇచ్చారు. అసెంబ్లీలో ప్రతిపక్షం సస్పెండ్ కాగానే, ఇక్కడ కూడా మన గౌరవ ప్రతిపక్షసభ్యులు కూడా సభ నుండి సస్పెండ్ అయ్యే విధంగా వ్యవహరించారు. వారు సస్పెండ్ కావాలని మేము ఎప్పుడూ కోరుకోలేదు. వారు కావాలని, ఒక మంచి కార్యక్రమం గురించి చర్చ జరుగుతుంటే, సభలో లేకుండా వెళ్లిపోయారు.

ప్రజలకు ఆరోగ్యకరమైన నీళ్లివ్వడమంటే మామూలు మాట కాదు. నీరంటే లైఫ్ లైన్. నీరు సరిగా లేకపోతే ఎన్నో జబ్బులు వస్తాయి. అపరిశుభ్రమైన నీరు తాగి, రోగగ్రస్తులై, ఆసుపత్రుల పాలవుతారు. ఈ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా అటువంటి కష్టాలు, ఇబ్బందులు ఇక మీదట ఉండవు. ప్రజలు స్వచ్ఛమైన నీరు తాగి, ఆరోగ్యంగా ఉండగలుగుతారు. గతంలో గ్రామాలలో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు. వాటి పైకి నీరు ఎక్కాలంటే తగినంత ప్రెషర్ అవసరం. అందువల్ల ఈ రోజు గతంలో నిర్మించిన ట్యాంకులు నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. వాటర్ గ్రిడ్ పథకం వల్ల, ఆ ట్యాంకులన్నీ మళ్లీ ఉపయోగంలోకి వస్తాయి. తెలంగాణ వస్తే ఏమి వస్తుందని ప్రశ్నించిన వారికి, తెలంగాణ వస్తే, స్వచ్ఛమైన తాగు నీరు వస్తుందని ఈ వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిపక్షాలకు సమాధానం చెప్పారు గౌరవ ముఖ్యమంత్రిగారు. వారు ఎప్పుడు కూడా తెలంగాణ రాష్ట్రం ఎలా ముందుకు పోవాలి, ఏ విధంగా చేస్తే ఈ రాష్ట్రం ప్రగతి సాధిస్తుందని ఆలోచిస్తుంటారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగనన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇక్కడ అమలవుతున్నాయి. ఇక్కడున్న ప్రజల్లో 85శాతం బడుగు, బలహీన వర్గాలే. వారి అభ్యున్నతి కొరకే మన ముఖ్యమంత్రిగారు కంకణం కట్టుకుని, సాంఘీక సంక్షేమ శాఖను తన అధీనంలో ఉంచుకుని, పర్యవేక్షిస్తున్నారు.

ఆసరా పథకం గురించి చెప్పుకోవాలంటే గత ప్రభుత్వం కేవలం రూ.800కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తే, ఈ ప్రభుత్వం ఏకంగా రూ.4,600కోట్లు కేటాయించి, పింఛన్ల పంపిణీ జరిపింది. ఇటువంటి అనేక మంచి కార్యక్రమాలెన్నో ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది.

ఈ రోజు మా నియోజక వర్గంలోని కరువు పీడిత ప్రాంతాలైన జనగాము గాని, చేర్యాల గాని, ఆలేరు, భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల ఇలాంటి మెట్ట ప్రాంతాలకు ఈ వాటర్ గ్రిడ్ పథకం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. వీలైనంత త్వరగా ఈ పథకాన్ని ప్రజలకు అందించగలిగితే, ఒక పాజిటివ్ మెసేజ్ ఇచ్చినవాళ్లమవుతామని గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. విద్యుత్ విషయంలో తొలి మూడు సంవత్సరాలు కొంత ఇబ్బంది ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సభలలో చెబుతూ వచ్చారు. కాని ఒక సంవత్సర కాలంలోనే విద్యుత్ సమస్యను అధిగమించగలిగారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ నుండి రైతులకు పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్తును అందించి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పడం జరిగింది. ప్రతిపక్షాలకు విద్యుత్ విషయంలో విమర్శలకు ఆస్కారం లేకుండా మన గౌరవ ముఖ్యమంత్రిగారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నందుకు వారిని నేను మీ ద్వారా అభినందిస్తున్నాను. ఈ వాటర్ గ్రిడ్ విషయంలో వారు చౌకబారు విమర్శలే తప్ప, హేతుబద్ధంగా మాట్లాడిన దాఖలాలు లేవు. విద్యుత్ విషయంలో ఏ రకంగానైతే సమస్యను ఎదుర్కొన్నామో, అదే రకంగా ఈ వాటర్ గ్రిడ్ విషయంలోనూ అనుకున్న ఫలితాలు సాధించినట్లైతే, ప్రజలు ఎల్లకాలం గౌరవ ముఖ్యమంత్రిగారికి, మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారికి శాశ్వతంగా ఋణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలియచేస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జైహింద్. జై తెలంగాణ.

SRI SYED ALTAF HYDER RAZVI(Assembly Constituency): Sir, from my Party side, I would tell that the basic necessity of every citizen that should have been taken care of long time back.

But now, Telangana State has formed and the TRS Government has taken a very good initiative. It is a very good scheme. At the same time, there are lot of places which were basically unserved. Like our colleague Sri Jafri said, there are lot of areas in the surrounding municipalities. The earlier municipalities which were out of old Municipality of Hyderabad, now merged in to Greater Hyderabad Municipal Corporation. Some of the municipalities still, water works department, does not serve there. There are several unserved areas and many places, which we know, except for that Malkajgiri where the World Bank project has come-up, which will serve 30000 households. That is a good sign. Apart from that, basically, in the villages and far off places where we used to see drinking water supply through tankers, people will have to cover lot of distance just to collect the pot of water. That is very bad. People should be served with this basic necessity at their homes. Tap water is very essential and it should be supplied. We congratulate the Government on coming-up with this project. We sincerely hope that this project is implemented on time and the allocation of funds, like my colleague has pointed out, the allocation in the budget is around Rs. 4000 Crores. But, the requirement as far as these three years as the project is supposed to be completed within 3 years with Rs.36000 Crores of budget. This particular clarity, we would like to have as to remaining Rs.8000 odd crores and as how it will be generated and how this amount will be sourced. At the same time, as far as the clean water is supposed to be supplied, here in Hyderabad, from Krishna Phase-III and Godavari Phase II.

1.40 మ. In my particular area, we are talking about the core area, my adopted constituency Gosahamahal, Hyderabad, there is a reservoir which is supposed to come. There are lot of unserved areas within the city also. It is not that Hyderabad is fully served. Alabanda Reservoir, we continuously represent on that. Reservoir has been constructed and it has been commissioned also. But, still the supply is not given, the water is not allotted to that area. That needs to be done. Wherever the small small pockets, which are unserved, that needs to be covered. At the same time, Hyderabad it is fine. It has been excluded from that and there are no problem with that. But the Districts and far off places, places where the drinking water has never reached homes with tap. That is very big achievement and it should be on track. The Government should ensure that this project completes in time and allocation of water like our colleague said, Godavari Phase II and the Krishna Phase III, the allocation of water to Hyderabad the lines which have laid for this particular work while supplying is coming to Hyderabad, the adjoining districts, villages and everything. Whether there is a need for parallel line or that the water will be drawn from the same source only, then allocation again will have to be re-defined and re-allocated. So, all these things needs to be addressed and there should be clarity on that. I hope the Hon'ble Minister will come-up with all these queries. We once again congratulate the Hon'ble Minister and the Government of Telangana. I thank you so much Sir for giving me this chance.

جناب محمد سلیم (Janab Mohammed Saleem): صاحب! آج ہمارے واٹر گرڈ کا جو پروگرام ہے، سی ایم صاحب نے اس کو سنجیدگی سے لے کر گھر گھر پانی فراہم کرنے کا جو وعدہ کیا، اس کو implement بھی کر رہے ہیں۔ اور کرشنا اور گوداوری جہاں سے بھی ہم پانی لے رہے ہیں، تو ہر ضلع میں ایک reservoir بنانے کا بھی جو commitment کیا، وہ بھی پوری طرح سے کریں گے اور آج نظام کے بعد کسی نے development کیا تو آج ہماری تلنگانہ حکومت میں ہمارے چندر شیکھر راؤ صاحب جو development لا رہے ہیں، آج تک ساٹھ سال کی حکومت میں کسی نے بھی، نہ TDP، نہ کانگریس، نہ کسی اور نے کیا، مگر ہمارے چندر شیکھر راؤ صاحب ان شاء اللہ تعالیٰ اس کو کر کے دکھائیں گے۔ آنے والے وقت میں ہمارے پاس کسی غریب آدمی کو بھی پانی نہ ملے، ایسا ایک گھر بھی نہ ہوگا۔ ہر گھر کو پانی دینے کا وعدہ کیا، ہر گھر کو ہم پانی دیں گے، کرنٹ بھی دیں گے، اس کے ساتھ ہی ساتھ کسی کو کوئی problem نہیں ہوگا۔ آج آپ دیکھ رہے ہیں۔۔۔ خیر اب وہ issue نہیں ہے، صرف واٹر گرڈ کے بارے میں ہی بات کروں گا۔ آج ہمارے کے ٹی آر صاحب بھی پورا وقت دے رہے ہیں کہ کیسے تلنگانہ کو develop کرنا ہے۔ ساٹھ سال کے دور میں کوئی بھی تلنگانہ کو پوچھنے والا نہ تھا۔ آج ہماری تلنگانہ حکومت آنے کے بعد ہمارے کے سی آر صاحب اور کے ٹی آر صاحب، یہ لوگ سب مل کر ایک team work کر کے اچھے طریقہ سے کام کر رہیں ہیں کہ ہندو مسلم سکھ عیسائی کوئی بھی پریشان نہ رہے، ہر ایک کو ایک نظر سے دیکھ کر پورے طریقہ سے مسلم علاقوں میں، ہندو علاقوں میں ہر جگہ pipelines کا کام drainage کا کام، روڈس کا کام، ہر طریقہ سے development کا کام شروع کر دئے ہیں۔ آنے ولے سال دو سال میں ان شاء اللہ تعالیٰ آپ لوگ دیکھیں گے کہ تلنگانہ جو ساٹھ سال پیچھے ہو گیا تھا، یہ پانچ سال کے دور میں، ہماری حکومت کے دور میں سنہرے تلنگانہ کو بنا کر ہم بتائیں گے۔ صرف نکتہ چینی کرنے سے اور avoid کرنے سے کچھ ہونے والا نہیں ہے، کانگریس ہو یا ٹی ڈی پی ہو یا کوئی بھی ہو، ان لوگوں نے کچھ نہیں کیا، مگر ہماری حکومت کر کے دکھائے گی۔ اس کے ساتھ خدا حافظ۔

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్‌: అధ్యక్షా, ఈ వాటర్ గ్రిడ్ కార్యక్రమం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన తెలంగాణ ప్రాంతం దక్కన్ పీఠభూమిలో ఉంది. చాలా ఉష్ణోగ్రత ఉండే ప్రాంతంలో మనం ఉన్నాం. నీళ్ల అత్యంత ఆవశ్యకత ఉన్న ప్రాంతం ఇది. ప్రపంచంలోనే ఎక్కువ నీరు వినియోగించే దేశం భారతదేశం . నేనొక చిన్న విషయాన్ని చెబుతాను. నేను 1984లో అంటే 31 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వ టీములో ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా వంటి దేశాలలో పర్యటించాను. ఆ సందర్భంలో మేము ఒక హోటల్‌కి వెళ్లి భోజనం చేస్తే, వాళ్లు మాకు నీళ్లు ఇవ్వలేదు. వాటర్ కావాలని అడిగితే .. are you Indian? అని అన్నారు. 31సంవత్సరాల క్రితమే నేను ఈ మాట విన్నాను. ఎందుకంటే ఉష్ణోగ్రతలు లేని ప్రాంతాలలో నీళ్లు తాగే అవకాశం తక్కువగా ఉంటుంది. దక్కన్ పీఠభూమిలో, భూమధ్య రేఖ పోతున్న ప్రాంతంలో ఉన్న మన తెలంగాణాలో నీటికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దాన్ని ముఖ్యమంత్రిగారు గుర్తించి పంచాయతీ రాజ్ శాఖా మంత్రి కెటిఆర్ గారి ద్వారా వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన సందర్భంలో ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇస్తామన్నారు. మన ప్రాంతంలో ఉన్న పేదలకు నల్లా ద్వారా మంచినీళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, ఫిల్టర్ వాటర్ ఇచ్చే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టింది.

ప్రతి మనిషికీ నీరు, గాలి, ఆహారం, ఈ మూడుంటే తప్ప మనిషి బతకలేడు. రూ.30,500కోట్లు ఖర్చు పెడుతూ, 98 నియోజకవర్గాలలో అటు శ్రీరామ్‌సాగర్, ఇటు కృష్ణావాటర్, మంజీరా నది, మిగతా ప్రాజెక్టులన్నింటినీ అనుసంధానం చేసి, తెలంగాణాలోని ప్రజలకు సురక్షిత మంచినీళ్లు ఇవ్వాలనే ఒక భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికలలో ఓట్లు అడగమని ముఖ్యమంత్రిగారు అన్నారంటే దాని మీద ఎంత అంకితభావంతో ఉన్నారో మనకు అర్థమవుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మంచినీటి ప్రాజెక్టును చేపట్టడం ఎంతైనా హర్షనీయం. నేను గ్రామాలలో తిరుగుతూ చూశాను. గత ప్రభుత్వ హయాంలో మంచినీటి ప్రాజెక్టులు పేపరు మీద మంజూరు అయ్యేవి కానీ ఏవి కార్యరూపం దాల్చలేదు. మా నిజామాబాదు జిల్లాలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి కామారెడ్డివరకు రూ.140కోట్లు మంజూరు ఇచ్చారు గతంలో. దాన్ని మళ్లీ రీఎస్టిమేట్ చేసి రూ.40కోట్లు, రూ.50కోట్ల వరకు అంచనాలు పెంచి, రూ.210కోట్లు, రూ.220కోట్ల వరకు చేశారు. మా దగ్గర నాల్కల్ ప్రోగ్రాము కూడా అదే విధంగా చేశారు. ఏ ప్రోగ్రాము చూసినా పూర్తి కాకుండా వాటి అంచనాలు పెంచుకుంటూ పోయారు.

గతంలో ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారు. ఒక కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలకు మంచినీళ్లు ఇచ్చింది ఎక్కడా లేదు. కానీ ఈరోజు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో ప్రతి వ్యక్తికీ రోజుకి వంద లీటర్లు, పురపాలక పట్టణాలలో 120లీటర్లు, కార్పోరేషన్లలో 150లీటర్ల చొప్పున నీళ్లు అందించాలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని తీసుకొచ్చారు. ప్రతి సంవత్సరమూ కరవు కాటకాలతో భూగర్భ జలాలు క్షీణించిపోతున్నాయి. గతంలో ఒక్క స్కీము కూడా విజయవంతం కాలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత అనేక నదుల ద్వారా నీటిని పూలప్ చేసి నిజామాబాదు జిల్లాలో 15 ఇన్‌టేక్ వెల్స్ ప్రారంభించుకుని, నిజామాబాదు జిల్లాలో యస్ఆర్‌యస్‌పి, సింగూరు ద్వారా పైపులైన్లు తీసుకొచ్చి జిల్లాలో నీటి సరఫరా చేయాలని కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఇప్పటికే ఇన్‌టేక్ వెల్స్ పనులు ప్రారంభించి తొందరలో నీరు తీసుకొస్తున్నారు. మా సొంత గ్రామం రాంపూర్‌లో బోర్లు వేసినా గతంలో నీళ్లు పడని పరిస్థితి. మాకున్న చెరువులో బోర్లు వేసి అక్కడ నుంచి మూడు కిలోమీటర్ల పైపులైను వేసి మంచినీళ్లు ఇచ్చే కార్యక్రమం ఈరోజు జరుగుతోంది. ఇంటింటికీ ఫిల్టర్ నీళ్లు ఇచ్చే కార్యక్రమం తీసుకొస్తుంటే ప్రజలందరూ హర్షిస్తున్నారు. ముఖ్యంగా పేద ప్రజలు యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలు ప్రభుత్వం అందించే కార్యక్రమం కోసం చూస్తున్నారు. గతంలో మేము గ్రామాలకు వెళితే మావాడకి బోరు లేదు, నీళ్లు రావడం లేదు అని చెప్పేవాళ్లు. గత ప్రభుత్వాలు 69ఏళ్ల కాలంలో ఏమాత్రం మంచినీళ్లు అందించకుండా నిర్లక్ష్యం చేశారు కాబట్టే ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నాం. తప్పకుండా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది. ఈ కార్యక్రమాన్ని అందరమూ స్వాగతిస్తున్నాం. రెండు, మూడు సంవత్సరాలలో ఈ వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని మంత్రిగారే చెబుతున్నారు కాబట్టి ఇది తప్పకుండా విజయవంతం అవుతుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై తెలంగాణ.

మిస్టర్ ఛైర్మన్‌: వాటర్ గ్రిడ్‌పై సభ్యులు పూల రవీందర్‌గారు మాట్లాడి ఇక చర్చను ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్‌: అధ్యక్షా, ఆకలితో ఉన్న సమయంలో మాకు అవకాశం ఇచ్చారు. అందరూ మాట్లాడారు, అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనిషికి గాలి, నీరు, ఆహారం కావాలి, ఈ మూడింటిలో గాలి తర్వాత స్థానం నీటిదే. సురక్షితమైన మంచినీరు మనిషి ఆరోగ్యానికి ఎంతో అవసరం. గత 60 సంవత్సరాలుగా నీళ్లయితే ఇచ్చారు గానీ మంచి నీళ్లయితే

ఇవ్వలేదు. మన తెలంగాణ రాష్ట్రం కొరకు ఆనాడు ఉద్యమ నాయకుడిగా మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు పోరాడారు. తెలంగాణ ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలలో ఏవిధంగా వెనకబడ్డారు, ఎలా వీళ్లకి న్యాయం చేయాలో ఆలోచించారు. కుటుంబం గురించి కూడా ఆలోచన చేయకుండా, తెలంగాణ ప్రజలే నా కుటుంబమని నేటి ముఖ్యమంత్రి ఆనాడు ఒక ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రాంతంలో అన్ని జిల్లాలు, మండలాలు, పల్లెల్లో పర్యటించారు. ఆ సందర్భంగా మా నల్గొండ జిల్లాలో పాద యాత్ర చేశారు. ఆరోజు మీరు కూడా ఉద్యమ నాయకులుగా ఉన్నారు. ఉపాధ్యాయుల పక్షాన ఉడతా భక్తిగా నేను కూడా ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది.

నల్గొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలలో ఫ్లోరైడ్ బాధితుల పరిస్థితి అంతా ఇంతా కాదు.20లోనే 60గా మారిపోయిన వైనం అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను చూస్తే తెలుస్తుంది. కాళ్లు చేతులు వంకర పోయాయి. ఈనాటి ముఖ్యమంత్రిగారు ఆనాడు ఉద్యమకారుడిగా, యంపీగా ఉండి ఆ ఫ్లోరైడ్ బాధితులను ఢిల్లీకి తీసుకెళ్లి చూపించారు. కానీ ఎక్కడా కూడా కనికరం కలగలేదు. నీళ్లు ఇస్తున్నాం కదా చాలదా అన్నారు. నల్గొండ జిల్లాలో వందల ఫీట్లలో బోర్లు వేసినా ప్రయోజనం లేదు. ఉండీ లేని కరెంటు, ఉండీ లేని నీళ్లు. 60సంవత్సరాలుగా ఆనీళ్లతోటే జీవనం గడిపారు తెలంగాణ ప్రజలు. ఆనాడు ఉద్యమకారుడిగా ఉన్న నేటి ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతంలో పర్యటిస్తూ ఇదంతా గమనించి, ఈ నీళ్లు కాదు ఇవ్వవలసింది, సర్ఫేస్ వాటర్ తెలంగాణ ప్రజలకు ఏవిధంగా ఇవ్వగలమో ఆలోచించారు. ఉద్యమంలో భాగంగా వారు ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలనుకున్నారు. ఒక ప్రత్యేకమైన ఆలోచన విధానం కలిగిన మన ముఖ్యమంత్రిగారు వచ్చి రాగానే, ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఉన్నా లేకపోయినా టేకప్ చేసిన ప్రధానమైన అంశాలలో త్రాగునీటి అంశం ఒకటి. ఎన్నో సంవత్సరాల క్రితం సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వారికి ఆలోచన తట్టింది. మానేరు వాటర్ తీసుకొచ్చి సిద్ధిపేటలో ఇంటింటికీ నల్లా నీళ్లు అందించిన ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఏవిధంగా ఈ తెలంగాణాలో అణగారిన ప్రజలకి మేలు చేయాలి, ఏవిధంగా వాళ్లను ఆరోగ్యవంతులుగా చేయాలో ఆలోచించి ఈ వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్ని లక్షలు, కోట్ల డబ్బులు సంపాదించినా ఆరోగ్యం లేకపోతే డబ్బు వృథా, అనవసరం. అది ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. వాటర్ గ్రిడ్ అనే ఒక వినూత్నమైన అంశాన్ని ప్రజల ముందు పెట్టి, తాను సిద్ధిపేటలో కలలు కని విజయవంతం చేసిన పథకాన్ని పది జిల్లాల ప్రజలకు అందించాలనే చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. మన దేశంలో, మన రాష్ట్రంలో పల్లెలు అధికంగా వున్నాయి. ఈ రాష్ట్ర, దేశాభివృద్ధికి మూలం పంచాయతీ రాజ్ వ్యవస్థ. ఆ పంచాయతీరాజ్ వ్యవస్థకి ఒక బ్రహ్మాండమైన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కె.టి.ఆర్. గారిని మంత్రిగా పెట్టడం జరిగింది.

ఈ రాష్ట్రాభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ ఒక ప్రధానమైన శాఖ. ఈ వాటర్ గ్రిడ్ కార్యక్రమానికి ఎవరైతే న్యాయం చేయగలరో ముఖ్యమంత్రిగారు ఆలోచించి దాన్ని పంచాయతీరాజ్‌శాఖా మంత్రికి అప్పజెప్పారు. ఒక ప్రక్క మిషన్ కాకతీయ, మరొక ప్రక్క వాటర్ గ్రిడ్ అంటున్నాడు, ఈయనెక్కడి ముఖ్యమంత్రి, ఉద్యమంలో ఉన్నపుడు మమ్మల్ని ఎక్కడా కూర్చోనీయలేదు, ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా మమ్మల్ని ఎక్కడా కూర్చోనీయడం లేదు, ఎన్నికలకు ఎలా వెళ్లాలి, ప్రజలకు మేము ఏమని చెప్పాలి అని అనుకుంటున్నారు ప్రతిపక్షనాయకులు. కరెంటు ఇచ్చాడు, తాగునీళ్లు ఇచ్చాడు, చెరువులు పూడిక తీయించి వాటిని నీళ్లతో నింపాడు, ఇక ప్రజల్లోకి మేము ఎలా వెళ్లాలనుకుంటున్నారు వాళ్లంతా. ప్రతిపక్షాలకి అసలు నిద్ర పట్టని పరిస్థితిని తీసుకొచ్చారు ముఖ్యమంత్రిగారు.

నిజంగా ఈ పరిస్థితుల్లో కృష్ణా నదీ నుండి 19.65టిఎంసీ నీటిని, గోదావరి నదీ నుండి 19.67టిఎంసీల నీటిని క్రోఢీకరించుకొని మనం ఈ రాష్ట్ర ప్రజలకు త్రాగునీటిని ఎందుకు ఇవ్వలేమని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక అద్భుతమైనటువంటి ఆలోచన చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఏ ఆలోచన వచ్చినా ముందు అధికారులతో మాట్లాడరు. తాను ఆలోచించే విషయంపై పూర్తిగా సమాచారం సేకరించుకున్న తరువాత అది ప్రజల ముందు, అధికారుల ముందు పెట్టడం జరుగుతుంది. దానిలో భాగంగానే ఈ వాటర్ గ్రిడ్ పథకాన్ని తీసుకువచ్చి మూడేండ్లలో గనుక ఈ నీరు గనుక ఇవ్వకపోతే మళ్లీ మీ ముందుకు వచ్చి ఓట్లు అడుగనని బహిరంగ సభల్లో ఒక దమ్మున్నటువంటి ముఖ్యమంత్రిగా ఆ మాట అనగలిగారు. మాటంటే మడమ తిప్పని మహానాయకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు.

దానికి మొట్టమొదటి నిదర్శనమే మూడెండ్లలో విద్యుత్‌ను ఇస్తామని చెప్పారు. కానీ, ఆరు నెలల కాలంలోనే ఏనాడు విద్యుత్‌ను నిలిపివేయకుండా నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతోంది. కానీ, గతంలో విద్యార్థులు ఎన్నడూ చదువుకుందామన్నా కూడా వారికి రాత్రిపూట సరైన విద్యుత్ సరఫరా ఉండేది కాదు. కానీ, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత విద్యార్థులు రాత్రి, పగలు తేడా లేకుండా బ్రహ్మాండంగా చదువుకోగలుగుతున్నారు. మనం కూడా ఎండకాలం గ్రామాలకి వెళ్లి ఉండగలిగాము.

ఆ పద్ధతిలోనే వాటర్ గ్రిడ్‌ని తీసుకువచ్చినప్పుడు, ప్రతిపక్షాల పరిస్థితిని చూస్తే కమీషన్ అని అంటారు. పని చేయడం మొదలే పెట్టలేదు, అది కమీషన్ అంటా. దీనికి నిదర్శనం మనం నాగార్జున సాగర్ నుండి హైదరాబాద్‌కు వస్తున్న దారిలో చింతపల్లి అనే గ్రామం వద్ద Krishna Water Phase-I, Phase-II పనులు జరుగుతున్నాయి. ఆనాడు మీరిచ్చినటువంటి కాంట్రాక్టర్లు నాశిరకం పైపులైన్లు వేశారు. అవి చూసి ఒకసారి వెనక్కు తిరిగి చూసుకోవాలి, ఎక్కడ కమీషన్లు జరుగుతున్నాయనేది. కమీషన్లకు నిదర్శనం అది చాలదా అని ప్రతిపక్షాలను అడుగుతున్నాను.

గౌరవ మంత్రివర్యులు ఒక మాట చెప్పడం జరిగింది. ఎక్కడా అవినీతి జరిగినా రాజీనామా చేస్తానని చెప్పడం జరిగింది. అంత దమ్మున్నటువంటి మాట ఏనాడైనా మీరు అనగలిగారా అని ఈ సందర్భంగా ప్రతిపక్షాలను అడుగుతున్నాను. అలాగే, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎస్సీ/ఎస్టీ కులాల మహిళలు మంచినీటి కొరకై కిలోమీటర్లు, కిలోమీటర్లు బిందెలు పట్టుకొని పోయి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లో ఒక్కొక్క ఇంటికి రోజుకి వంద లీటర్ల నీటిని, పట్టణాల్లో ఒక ఇంటికి రోజుకి 135లీటర్ల నీటిని, 150లీటర్ల మంచినీటిని మున్సిపల్ కార్పోరేషన్లలో ఇస్తామని చెప్పారు. అందులో భాగంగా ముందుగా ఫ్లోరైడ్ పీడిత ప్రజలున్నటువంటి నల్లగొండ ప్రాంతంలో వాటర్ గ్రిడ్ పథకాన్ని మొదలు పెట్టడం అనేది అక్కడి ప్రజలు అదృష్టంగా భావించాల్సినటువంటి అవసరం ఉంది. మొదలు పెట్టంగానే ఎక్కడినుండి నిధులు వస్తాయని అదొక ప్రశ్న వేస్తున్నారు ప్రతిపక్షాల వారు. దానికి కావాల్సినటువంటి నిధులు సమకూర్చుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రివర్యులు అహర్నిశలు కృషిచేస్తున్నారు. హడ్కోనుండి రూ.15వేల కోట్ల నిధులు సమకూర్చుకునే ఏర్పాట్లు చేసుకొని, రూ.2,500కోట్లు మొదటి విడుతగా విడుదల చేసుకునేటువంటి కార్యక్రమం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఈ బడ్జెట్‌లో రూ.4వేల కోట్ల నిధులు కేటాయించడం జరిగింది.

కేటాయించకపోతే, కేటాయించలేదని అంటారు. కేటాయిస్తే నిధులు ఎక్కడినుండి వస్తాయంటారు. అంతా బాగుండి బ్రహ్మాండంగా పనులు మొదలవుతున్నటువంటి సందర్భంలో కమీషన్ల జోలికి పోతారు ప్రతిపక్షాల వారు. ఇలాంటి తప్పుడు ఆలోచనలు మానుకొని, ఒక మంచి ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్న సందర్భంలో ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలివ్వాలి. ఒకవేళ విమర్శిస్తే, సద్విమర్శ చేయాల్సిన అవసరం ఉంది. అవన్నీ పక్కకు పెట్టి ముఖ్యమంత్రి గారు అవునంటే, మనం కాదనాలే. ముఖ్యమంత్రి కాదంటే మనం అవుననాలే. ఈలాంటి పద్ధతులు మార్చుకొని తెలంగాణ రాష్ట్రంలో కష్టపడుతున్న ముఖ్యమంత్రి గారికి చేదోడు, వాదోడుగా ఉండాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా AEEs, DEEs, EEs, SEs పోస్టులను పెంచి ఒక ప్రణాళికా బద్ధంగా సమాంతరమైన పనులు జరిగేట్లుగా ఒకసారి పైపుల పని మొదలుపెట్టి, ఒకసారి నీరు ఎక్కడినుండి తీసుకురావాలో అక్కడినుండి ఆ పని మొదలు పెట్టి, ఒకసారి నల్లాల పని మొదలు పెట్టి, మరోసారి ట్యాంకుల పని మొదలుపెడతామని అనకుండా సమాంతరంగా అన్ని పనులు ఒకసారి చేపట్టి మూడేండ్లలో మంచినీరు ఇవ్వడానికి కష్టపడి చేస్తున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి, అదేవిధంగా బ్రహ్మాండమైన శాఖ బాధ్యతలు అప్పగిస్తే భుజాన వేసుకొని అహర్నిశలు కృషిచేస్తున్నటువంటి గౌరవ మంత్రివర్యులైన శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారికి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అవకాశం ఇచ్చినటువంటి తమరికి చివరిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned for lunch.

(The House then adjourned at 2.07 p.m. for lunch)

3.00 మ. (సభ 3.10 నిమిషాలకు పునః ప్రారంభమైనది. అధ్యక్ష స్థానంలో గౌరవ చైర్మన్ ఉన్నారు.)

## 2. వాటర్‌గ్రిడ్‌పై లఘు చర్చకు పంచాయితీరాజ్ శాఖామాత్యుల సమాధానం

మిస్టర్ ఛైర్మన్ : వాటర్‌గ్రిడ్‌పై జరిగిన లఘు చర్చకు గౌరవనీయులు కె.తారకరామారావు గారు సమాధానం ఇవ్వవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సయ్యద్ అమీనుల్‌హస్సన్ జాఫ్రీ గారు, కర్నె ప్రభాకర్ గారు, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, సభావత్ రాములు నాయక్ గారు, పాతూరి సుధాకర్ రెడ్డి గారు, డి. రాజేశ్వర్ రావు గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ గారు, మహమ్మద్ సలీం గారు, గంగాధర్ గౌడ్ గారు, పూల రవీందర్ గారు మొత్తం శాసనమండలిలోని అందరి సభ్యులకు కూడా ఈ లఘు చర్చలో పాల్గొనే అవకాశాన్ని కల్పించడం జరిగింది. చాలా విలువైన సూచనలు, అభిప్రాయాలు వారు తెలియజేయడం జరిగింది. తెలంగాణ సమాజంలో త్రాగునీటికి సంబంధించి ఇప్పటికే విస్తృతమైన చర్చ జరుగుతున్న విషయం తమరికి తెలుసు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా, గోదావరి అనే రెండు జీవనదులు పారుతున్నా కూడా,

కాలంతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రాంతాన్ని నీటి సమస్య మొదటి నుంచి చుట్టు ముడుతుంది. సాగునీరు కోసం పొలాలు, త్రాగునీరు కోసం తెలంగాణ గొంతులు దశాబ్దాల కాలం పాటు తడికోసం నెర్రెలు పారిన పరిస్థితి ఉంది. పాలమూరు లాంటి జిల్లాల్లో అయితే కనీసం ఎండమావులకు కూడా దిక్కులేని పరిస్థితి మనకు కనపడుతుంది. ఇంతకుముందు నల్లగొండ జిల్లా గురించి సోదరుడు కర్నె ప్రభాకర్ గారు మాట్లాడినా, పూల రవీందర్ గారు మాట్లాడినా ఆ జిల్లాతో అనుబంధమున్న ఏ శాసనమండలి సభ్యుడు మాట్లాడినా వారి గొంతులోని ఆర్తి, ఆవేదన మనకు స్పష్టంగా కనపడుతుంది.

అదే విధంగా ఆదిలాబాద్ గానీ, వరంగల్ గానీ, ఖమ్మం గానీ ఆయా జిల్లాలలోని ఏజెన్సీలో కూడా గిరిజనులు బ్రతకడం కోసం అనివార్యంగా మురికినీటిని త్రాగే దుస్థితిని ఈరోజుకి మనం చూస్తున్నాం. లక్షలాది ప్రజలు ఇలాంటి పరిస్థితిలో ఉన్నారంటే ముమ్మాటికి దీనికి బాధ్యులు వీరు వారు అని కాకుండా తప్పకుండా, తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా గత 60 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, ఈ ప్రాంతాన్ని పరిపాలించిన పాలకులదని ఖచ్చితంగా చెప్పక తప్పదు. నిన్నటిదాకా పరిపాలించిన వారి గురించి ఒక్క మాట మాత్రం ఖచ్చితంగా చెప్పాలి. వారు ఎన్నో సందర్భాలలో, ఎన్నో రకాల హామీలు ఇవ్వడం జరిగింది కానీ, ప్రతి హామీకి కూడా నీటి మీద రాత మాదిరిగా, నీటి మూటగానే మిగిలిపోయింది తప్పా, గతంలో మంచినీళ్లు ఇచ్చిన పాపాన మాత్రం ఏ పాలకులు కూడా చేయలేదు. ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా చూసినట్లయితే, తెల్లారి పొద్దు పొడవకముందే ఎంతో మంది మహిళలు నెత్తిమీద బిందెలు పెట్టుకొని నీళ్ల కొరకు ఎన్నో కిలో మీటర్లు నడిచి పోయే పరిస్థితి మన రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో ఇప్పటికి కనపడుతున్నది. గతంలో ఆడబిడ్డలను మూకుమ్మడిగా ఓట్లు వేసే మనుషులుగా, యంత్రాలుగా చుశారు తప్పా వారి కష్టాన్ని మాత్రం దూరం చేర్చే ప్రయత్నం ఏ పార్టీ గానీ, ఏ నాయకుడు గానీ, గతంలో ఏ పాలకుడు గానీ చేయలేదు. వారి అధికార దాహం గానీ, పదవీ దాహం గానీ, ధన దాహం తీర్చుకున్నారు తప్పా, ఏ నాడు కూడా ప్రజల దాహన్ని తీర్చే ప్రయత్నం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృ త్వంలో మేము కలలు కంటున్న ఈ ప్రాజెక్టు ఏదైతే ఉన్నదో, మనం చాలా సాహసోపేతంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ముమ్మాటికి ఈ దేశంలో ఏ రాష్ట్రం, ఏ ప్రభుత్వం చేయని ఒక సాహసం ఇది. ఎందుకంటే గతంలో భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో కూడా పేరుకు సిపిడబ్ల్యు (కాంప్రెహెన్సీవ్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లై) స్కీమ్ అంటే సమగ్ర రక్షిత మంచినీటి పథకం అంటారు. కానీ గతంలో మన దేశంలో ఏ కార్యక్రమం కూడా, ఏ సిపిడబ్ల్యు స్కీమ్ కూడా సమగ్రంగా లేదు. ఎక్కడా కూడా నీటి సోర్స్ (ఇన్‌టేక్ పాయింట్) నుంచి ఇంటి దాకా (ఎండ్ పాయింట్) నల్లా ద్వారా నీళ్లు ఇవ్వాలనే కార్యక్రమాన్ని ఈ దేశంలో ఏ ప్రభుత్వం, ఏ రాష్ట్రం కూడా చేయలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే మా ప్రభుత్వ ఉద్దేశ్యం ఒక్కటే. ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చి, ఆడబిడ్డల కన్నీళ్లను తుడవాలనే ఒక మంచి ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నాం.

ఈ కార్యక్రమానికి ఇప్పటికే మొన్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చౌదరి వీరేంద్ర సింగ్ గారు వచ్చారు. వారికి ఈ కార్యక్రమ తీరుతెన్నులు, రూపకల్పన చేసిన విధానం వివరించినప్పుడు వారు ఆశ్చర్య పడ్డారు. ఇంత సిపిడబ్ల్యు (కాంప్రెహెన్సీవ్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లై) స్కీమ్‌ను నేను దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా వినలేదు, మీరు కనుక ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తే ఖచ్చితంగా, మిగతా అన్ని రాష్ట్రాలకు కూడా దిక్సూచి మాదిరిగా ఈ ప్రాజెక్టు ఉంటుందని వారు అభినందించిన విషయాన్ని తమరి ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలా మంది ప్రస్తావించారు. 18 సంవత్సరాల క్రిందట గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఆనాడు సిద్ధిపేట ప్రాంత శాసన సభ్యుడిగా ఉన్నపుడు ఇదే మాదిరి స్కీమ్ ఒకటి విజయవంతంగా అక్కడ అమలు చేశారు. అప్పటినుంచి ఇప్పటికి కూడా దాదాపు 15, 16 సంవత్సరాల నుంచి చాలా చక్కగా, విజయవంతంగా ఆ కార్యక్రమం కొనసాగుతున్న విషయాన్ని మీ దృ ష్టికి తీసుకొస్తున్నాను అధ్యక్షా. ఆనాడు సిద్ధిపేట శాసన సభ్యుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్ గారు 60 కిలో మీటర్ల దూరం నుండి దాదాపుగా 180 గ్రామాలలో ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా అమలు చేసిన విషయం గురించి చాలా మంది చెప్పడం కూడా జరిగింది. తదనంతరం ఆనాడు 2004వ సంవత్సరంలో కెసిఆర్ గారు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికయ్యారు. అలాగే కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా వారు పనిచేస్తున్న కాలంలో ఆనాడు ఒక ప్రయత్నం చేశారు. ఏ విధంగా అయితే సిద్ధిపేట శాసన సభ పరిధిలో నీళ్లు ఇవ్వడం జరిగిందో, అదే పద్ధతిలో ఖచ్చితంగా రేపటి రోజున కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 శాసన సభ నియోజక వర్గాలకు కూడా నీళ్లు ఇవ్వాలనే ఒక మంచి ఆలోచన చేసి, అప్పటి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగింది.

కేంద్రప్రభుత్వం 80 శాతం నిధులను అంటే, దాదాపుగా 350 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం 7 నియోజక వర్గాలకు సంబంధించింది. 350 కోట్లను కేంద్రప్రభుత్వం ఇస్తామని ముందుకు వచ్చినపుడు, కేవలం 20 శాతం మాత్రమే మీరు ఇవ్వండని ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ గారిని

అడిగినపుడు, ఆయన 20 శాతం కాదుగదా 2 శాతం కూడా ఇవ్వడానికి నా దగ్గర డబ్బులు లేవని చెప్పి, ఆనాడు మొండి చెయ్యి చూపెట్టడం జరిగింది. ఆనాడే ముఖ్యమంత్రి గారి మనసులో ఒక ఆలోచనకు బీజం పడింది. ఏ పరిస్థితిలోను ఈ రోజు కాకపోతే, కొన్ని సంవత్సరాలకైన కూడా తెలంగాణ రాష్ట్రం అనేది తప్పకుండా సిద్ధిస్తుంది. ఆ సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ఏ రకంగా సిద్దిపేటలో ఇంటింటికి నీళ్లు ఇవ్వడం జరిగిందో, అదే పద్ధతిలో తప్పకుండా మొత్తం తెలంగాణలోని ప్రతి గుడిసెకు, ప్రతి ఇంటికీ, ప్రతి తాండాకు, ప్రతి గూడానికి నీళ్లు ఇవ్వాలనే సంకల్పాన్ని ఆనాడే గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు అనుకోవడం జరిగింది.

అధ్యక్షా మనం ప్రాథమిక హక్కుల గురించి వింటాము, మానవ హక్కుల గురించి వింటాము కానీ ఈరోజు ఈ దేశంలో ప్రజలకు సురక్షితమైన మంచినీళ్లు ఇవ్వడాన్ని ఒక కనీస మానవ హక్కుగా గుర్తించిన, మానవీయ ప్రభుత్వం, మనసున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని నేను గర్వంగా చెబుతున్నాను. ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా త్రాగునీటి కోసం ప్రతి ఇంటికి గ్రామాలలో అయితే 100 లీటర్లు, పట్టణాలలో అయితే మున్సిపాలిటీలలో, నగర పంచాయతీలలో నుంచి ఒక్కో వ్యక్తికి 135 లీటర్లు, అదే కార్పోరేషన్‌లలో అయితే 150 లీటర్ల నీటి చొప్పున జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, రక్షిత మంచినీటిని అందించాలనే ఒక మంచి లక్ష్యాన్ని తెలంగాణ ప్రభుత్వం సంకల్పంగా పెట్టుకున్నది. సోదరులు, సహచర పెద్దలు ప్రస్తావించినట్లుగా చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. ఒక పెద్దాయన ఇదే శాసన మండలి సభ్యుడు మాట్లాడుతూ, మేము 80 శాతం రాష్ట్రానికి నీళ్లు ఇచ్చాము, మీరు ఈ కార్యక్రమాలు ఎందుకు చేపడుతున్నారని చెప్పి, ప్రభుత్వ ఆలోచన గురించి ఆయన ప్రశ్నించడం జరిగింది. అధ్యక్షా నేను తమరి ద్వారా సభకు, అదే రకంగా మన మీడియా ద్వారా ప్రజలకు కూడా ఒక విషయాన్ని నివేదించదలచుకున్నాను. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి రోజుకు తలసరిన కేవలం 20 నుంచి 40 లీటర్లు మాత్రమే నీళ్లు సరఫరా అవుతుంది. ఇది వాస్తవం. ఇది రోజు వారీ అవసరాలకు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఇంకా ఇందులో ముఖ్యమైన అంశం ఏమిటంటే, మనం ఇస్తున్న 20 నుంచి 40 లీటర్ల నీళ్లు ఏవైతే ఉన్నదో, అందులో భూగర్భ జలాలు, ఉపరితల జలాలు ఉన్నాయి. ఇవన్నీ కలగలిసి ఇస్తున్న నీళ్లు అధ్యక్షా. మీకు అనుభవం ద్వారా తెలుసు అధ్యక్షా. చాలా మంది గౌరవ సభ్యులు చెప్పడం కూడా జరిగింది. ఈరోజున్న పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కూడా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఈ భూగర్భ జలాలు అడుగంటి పోయిన పరిస్థితులలో కొన్ని కొన్ని జిల్లాలలో, మండలాలలో అయితే 1000 ఫీట్ల నుండి 1200 ఫీట్లు, హైదరాబాద్ లాంటి మహానగరంలో అయితే 1500 నుండి 1600 ఫీట్లు వేసినా కూడా నీళ్లు రానటువంటి దుస్థితి మనకు ఈరోజు కనపడుతున్నది.

భూగర్భ జల విషయానికి వచ్చినపుడు ప్రమాదకరమైనది ఏమిటంటే, ముఖ్యంగా నీటిమట్టం అడుగంటిపోతున్నప్పుడు ఒక ఉపద్రవం కూడా పొంచి ఉంది. భూగర్భ జలాలు అడుగంటిపోయినపుడు ప్రజలు నీళ్లు కావాలనే ఆత్రుతలో, మనం ఇంకా కొంత లోతుకు పోతే నీళ్లు వస్తాయనే ఉద్దేశ్యంతో 1000 ఫీట్లకు, 1200 ఫీట్లకు, 1500 ఫీట్ల వరకు పోయే పరిస్థితి కూడా ఉంది. కానీ అలా లోతుకు పోయే కొద్దీ, భూమి పొరల్లో ఉండే రసాయనాలు, మినరల్స్ గురించి ఇందాకా సోదరుడు కర్నె ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఫ్లోరైడ్, ఆర్సెనిక్ ఇట్లా ఎన్నో మినరల్స్ ఏవైతే ఉంటాయో, అవన్నీ కూడా నీళ్లలో కలిసిపోవడం వలన ఆరోగ్యం పూర్తి స్థాయిలో దెబ్బతినడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈరోజున ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా వ్యవస్థ వల్ల వచ్చే అవస్థలు అని చెప్పి మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

3.20 మ. ఇలాంటి సమస్యను అధిగమించాలంటే భూగర్భ జలాల ద్వారా గాని, లేదా ఫ్లోరైడ్ ద్వారా గాని వచ్చే ఇతరత్రా సమస్యలను ఎదుర్కోవాలంటే ఉపరితల జలాలను శుద్ధిచేసి, ప్రజలకు అందించవలసి ఉంటుంది. ప్రస్తుతం మనకు అలాంటి వ్యవస్థ లేదు. ఫ్లోరైడ్ లోపం వల్లగాని, లేదా నీటిలో ఫ్లోరైడ్ అత్యధిక శాతం ఉండటం వల్లగాని, లేదా ఐరన్ లోపం గాని మనుషులు అనారోగ్యానికి గురవుతుంటారు. ఇలాంటి వాటన్నిటికి శాశ్వత పరిష్కారం ఒక్కటే. ఇంతకుముందు నేను చెప్పినట్లు ఉపరితల జలాన్ని తీసుకుని, దాన్ని శుద్ధి చేసి, చక్కగా ఇంటింటికి అందించడమే మా ఏకైక లక్ష్యం. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కొరకు ఉద్దేశించిన ప్రాథమిక సూత్రం కూడా ఇదే.

వెనకటికి పెద్దలు పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు కూడా అంతటి గొప్ప ప్రాజెక్టు అనడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. ఈ తెలంగాణ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు కేవలం ఆలోచనకే అవార్డు అందుకున్న ప్రాజెక్టు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన హడ్కో వారు, మనం ఈ ప్రాజెక్టుకి డిజైన్ చేయగానే, వారి నుంచి ఋణాన్ని సేకరించే ప్రయత్నంలో భాగంగా, వారికి ప్రజంటేషన్ ఇచ్చిన తరువాత, వారు ఈ ప్రాజెక్టు యొక్క అంతరార్థాన్ని, పరమార్థాన్ని గ్రహించి, దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఇంత మంచి ప్రాజెక్టుని గుర్తించాలి, గౌరవించాలి అనే ఉద్దేశ్యంతో, వారు మనల్ని ఢిల్లీకి పిలిచి, అత్యుత్తమ నూతన మౌలిక వసతుల

ప్రాజెక్టుగా (Best Infrastructure Project) మనకు అవార్డును ప్రదానం చేయడం జరిగింది. దీనిని కేవలం ప్రస్తుత తాగునీటి అవసరాల కొరకు మాత్రమే మనం రూపకల్పన చేయలేదు. రాబోయే ముప్పై సంవత్సరాల కాలంలో ప్రజల తాగు నీరు, పారిశ్రామిక అవసరాల కొరకు పదిశాతం నీటిని కేటాయించడం జరుగుతుంది.

మన రాష్ట్రంలో రెండు జీవనదులు ఉన్నాయి. ఒకటి ఉత్తర భాగాన గోదావరి, రెండు దక్షిణాన కృష్ణా నది. ఈ రెండు జీవనదులలోని ఉపరితల జలాన్ని తీసుకుని, ఎక్కడెక్కడైతే మనకు రిజర్వాయర్లున్నాయో, లేదా లిఫ్టింగ్‌కి పాయింట్లున్నాయో, వాటినుంచి మనం నీటిని సేకరించబోతున్నాము. కృష్ణానదిని చూసినట్లైతే మనకు జూరాల-ప్రియదర్శిని, నాగార్జున సాగర్, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గాని, పాలేరు, వైరా ఇలా రకరకాల చోట్ల నుంచి మనం నీటిని తీసుకోబోతున్నాము. ఈ విధంగా మనం కృష్ణానది నుండి 19,62 టిఎంసిల నీటిని వాడుకోబోతున్నాము.

అదే విధంగా గోదావరి నుండి శ్రీరాం సాగర్, లోయర్ మానేర్ డ్యామ్, కడెం ప్రాజెక్టు, ఎల్లంపల్లి, హైదరాబాద్‌కు నీటిని సరఫరా చేస్తున్న సీవరేజ్ బోర్డు, ఇలా వివిధ పాయింట్ల దగ్గర నుండి మనం నీటిని తీసుకోబోతున్నాము. ఏ రకంగా చూసినా ఈ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ఒక భగీరథ ప్రయత్నం అని చెప్పుకోవచ్చు. ఇప్పటివరకు భారతదేశంలో ఏ ప్రభుత్వమూ చేయనటువంటి సాహసం. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే ఈ ప్రాజెక్టు కొరకు మనం 1,25,000Km. పైప్‌లైన్ వేయబోతున్నాము. ఇందులో4429Km. మెయిన్ లైన్ ఉంటుంది. గ్రామాల వరకు నీటిని సరఫరా చేయడానికి 46,931Km. Sub-main pipeline వేయవలసి ఉంటుంది. వీటితో పాటు మరొక 75,000 Km. మేరకు అంతర్గత పైప్‌లైన్లు కూడా వేయవలసి ఉంటుంది. క్లుప్తంగా చెప్పాలంటే భూమి చుట్టుకొలతను నాలుగుసార్లు చుట్టి వచ్చేంత బృహత్ కార్యక్రమం ఇది.

మనం వేసుకోబోయే 1,25,000Km. పైప్‌లైన్లు ఏవైతే ఉన్నాయో అవి భవిష్యత్ తెలంగాణకి లైఫ్ లైన్లుగా చెప్పుకోవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టుకి రూపకల్పన చేసే క్రమంలో ఇంజనీర్లతో సమావేశమైనప్పుడు, వారు మాకు ఒకటే విషయం చెబుతుండేవారు. ప్రకృతి నియమాలకు అనుగుణంగా రూపొందించిన ఏ ప్రాజెక్టయినా దీర్ఘకాలం మనగలుగుతుంది. ప్రజలకు శాశ్వతంగా లాభం చేకూర్చగలుగుతుంది. కాబట్టి మీరు మన తెలంగాణలో ఉండే భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా, తెలంగాణలో ఉండే unduly topographical conditions దృష్ట్యా, గ్రావిటీ అండ్ పంపింగ్ సమపాళ్లలో వినియోగించుకుని, ప్రకృతి నియమాలను దృష్టిలో పెట్టుకుని, చక్కగా రూపకల్పన చేయవలసిందని ఆదేశించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి పరిశీలన, అవగాహన ఎంత లోతుగా ఉంటుందో చెప్పకోవలసిన అవసరం ఉంది. ఒకసారి ఎత్తైన ప్రాంతానికి నీటిని పంపింగ్ చేసిన తరువాత, అక్కడ నుండి గ్రావిటీ ద్వారా నీటిని క్రిందకు తీసుకువచ్చి, ఇంటింటికి నీరు అందించే ప్రయత్నంలో భాగంగా ఒక ఊరికి నీరు చేరిన తరువాత, మరల అక్కడ కొత్తగా సంప్ కట్టడం, దానికి మోటర్ పెట్టడం, తిరిగి ట్యాంక్ మీదకు నీరు ఎక్కించడం వంటి పరిస్థితి రాకూడదని వారు భావించేవారు. OHRs headlevel వరకు గ్రావిటీ ద్వారా నీళ్లని ఎక్కించాలని ముఖ్యమంత్రిగారు మాకు ఆదేశమిచ్చారు.

అందుకు అనుగుణంగానే 90శాతం గ్రావిటీ ద్వారానే OHRs కు నీటిని ఎక్కించే ప్రయత్నం చేస్తున్నాము. అనువుగా లేని ప్రదేశాలలో మటుకు పంపింగ్ విధానం పాటిస్తున్నాము. ఈ రకంగా Gravity-cum-Lift పద్ధతిలో మనం గ్రామాలకు నీటిని సరఫరా చేయబోతున్నాము. నీటిని ఫిల్టర్ చేసిన తరువాత, reverse engineering పద్ధతిలో నీటిని గుట్టలపైకి పంపి, మరల అక్కడ నుండి గురుత్వాకర్షణ పద్ధతి ద్వారా మనం ప్రతి ఇంటికి నీరు అందించాలని ఇంజనీర్లకు గౌరవ ముఖ్యమంత్రిగారు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టడానికి ఆలోచనలు పేపరు మీద పెడితే చాలదు. గ్రామీణ నీటి సరఫరా విభాగాన్ని పరిపుష్టం చేసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. అందుకే గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఒక అసిస్టెంట్ ఇంజనీరు స్థాయి నుండి, పంచాయతీ రాజ్ సెక్రటరీ వరకు అందర్నీ భాగస్వాములను చేస్తూ, వారికి ఒక స్పష్టమైన దిశా నిర్దేశం చేయడం జరిగింది. క్షేత్రస్థాయిని బలోపేతం చేసే దిశగా వారికి అవసరమైన వనరులు సమకూర్చి, శాఖపరంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, యువతీయువకులు ఉద్యోగాలు దొరుకుతాయని ఎంతో ఆశతో ఉన్నారు. కొత్తగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు చేయబడిన తరువాత మొట్టమొదటి రిక్రూట్‌మెంట్ మా పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ నీటి పారుదల విభాగంలో జరిగిందని చెప్పడానికి నేను ఎంతో గర్విస్తున్నాను అధ్యక్షా. ఇప్పటికే 1238 వర్క్ ఇన్స్పెక్టర్ల పోస్టులను నోటిఫై చేసాము. ఇవి కాకుండా, వివిధ కేడర్లలో కొత్తగా మంజూరైన పోస్టులకు కూడా అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. త్వరలో నియామకాల ప్రక్రియ పూర్తవుతుందని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ జాఫ్రీగారు మరికొందరు సోదరులు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ గురించి మాట్లాడుతూ ఒక ప్రశ్న అడిగారు. గతంలో కూడా వాటర్ సప్లై పథకాలు ఉన్నాయి కదా అని వారు ప్రస్తావించారు. వాటిని, గతంలో వేసిన పైపు లైన్లను ఏం చెయ్యబోతున్నారని అడిగారు. గత ప్రభుత్వాలు ఖర్చుపెట్టిన ప్రతి పైసా కూడా ప్రజా ధనమే. వారు చేసిన నిర్మాణాలుగాని, పైప్ లైన్లు కాని, అన్నిటినీ సమన్వయం చేస్తూ, వాటిని కూడా సాధ్యమైనంత వరకు సద్వినియోగం చేస్తూ, ఈ కొత్త వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని అమలుచేస్తామని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం మన రాష్ట్రంలో 164 CPWS (Comprehensive Protected Water Supply) Scheme క్రింద వివిధ దశలలో పనులు జరుగుతున్నాయి. కొన్ని పూర్తి అయినాయి, మరికొన్ని చోట్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. కోరుట్ల నియోజక వర్గానికి మంచినీరు అందించడానికి గత ప్రభుత్వకాలంలో ఊరుకి సమీపంలో ఉన్న చెరువుని సోర్స్‌గా గుర్తించి, అక్కడ నుండి నీటిని తీసుకువచ్చే ప్రయత్నం చేసారు. పైప్‌లైన్లు వేసి, వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటుని నిర్మించారు. ఇన్‌టేక్‌వెల్ కూడా కట్టారు. కాని దురదృష్టమేమిటంటే కాలక్రమంలో ఆ చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల ఆ ప్రాజెక్టు నేడు నిరుపయోగంగా మారింది.

అదే విధంగా గత ప్రభుత్వాలు శాశ్వత నీటి వనరుల మీద సరైన దృష్టి పెట్టకుండా, కేవలం తాత్కాలిక అవసరాలకే పథకాలు రూపొందిండం వల్ల ఈ రోజు ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. అవకాశమున్న చోట అలాంటి వాటిని కూడా ఇంటిగ్రేట్ చేసి, వినియోగంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. చిన్నవి, పెద్దవి కలుపుకుని మొత్తం 60 నీటి శుద్ధి కేంద్రాలు మనకు ప్రస్తుతం అందుబాటులోఉన్నాయి. అవి కాక, అదనంగా మరొక 50 పెద్ద వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం కూడా చేయబోతున్నాము. మొత్తం కలిపి 110 నీటిశుద్ధి కేంద్రాలు, 1187 Overhead Balancing Reservoirs, Ground-level Balancing Reservoirs ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన మంచినీరు అందించబోతున్నాము. గ్రామాలలో 19,000 వాటర్ ట్యాంకులను ఈ బృహత్ కార్యక్రమంలో నిర్మించబోతున్నాము. కొందరు పనికట్టుకుని, లేనిపోని వదంతులు సృష్టిస్తున్నారు. ఈ వాటర్ గ్రిడ్‌కు నీళ్లు పంపింగ్ చేయడానికి కొన్ని వేల మెగావాట్ల విద్యుత్ అవసరముంటుంది, ఇది ఆచరణ సాధ్యం కాని ప్రాజెక్టు అని ఉద్దేశ్యపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. కాని ఇది వాస్తవం కాదు. ఇందుకు కేవలం 181MW. కరెంటు మాత్రమే వినియోగింప బడుతుందని మనవి చేస్తున్నాను. అందుకోసం ఇప్పటికే తెలంగాణ ట్రాన్స్‌కో మరియు జెన్‌కో వారితో ఒక ప్రాథమిక అవగాహనకు రావడం జరిగింది. రూ.100కోట్లు వారికి అడ్వాన్స్ రూపంలో చెల్లించడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుకు వెళ్లే ప్రక్రియలో ఎన్నో అవరోధాలు వస్తాయని మేము ముందే ఊహించాము. ఈ ప్రాజెక్టుకి అవసరమైన భూసేకరణకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దీని ప్రకారం భూములు కోల్పోయిన నిర్వాసితులకి గరిష్టస్థాయిలో ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

కొంతమంది అసలు Detailed Project Report (DPR) రూపొందించకుండానే ముందుకు వెళుతున్నారని విమర్శలు చేస్తున్నారు. ఈ విధంగా మాట్లాడేవారిలో బాధ్యత, అనుభవం కలిగిన మాజీమంత్రులు కూడా ఉండడం ఆశ్చర్యంగా ఉంది. మాకు నవ్వాలో, ఏడవాలో తెలియని పరిస్థితి. ఒకవైపు ఈ ప్రాజెక్టు అవసరం లేదంటారు. ఎనభైశాతం నీళ్లు మేమే ఇచ్చాము అంటారు. మరి వాస్తవాలు వివరించడానికి గ్రామాలకు రండి అంటే అందుకు సిద్ధంగా లేరు. అధ్యక్షా, హడ్కో లాంటి పెద్ద సంస్థ ఈ ప్రాజెక్టుకి రూ.15,000కోట్ల రుణ సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. అందులో భాగంగా రూ.2,500కోట్లను ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. అలాగే నాబార్డ్ కూడా రూ.3,000కోట్ల రుణ సహాయం అందించడానికి అంగీకరించడము, అందులోంచి ఇప్పటికే కొంత మొత్తాన్ని వారు విడుదల చేయడం కూడా జరిగింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ2,000కోట్లు రుణం అందించింది. ఈ విధంగా ఇప్పటికే రూ.20,000కోట్లను రుణ రూపంగా సమకూర్చుకోవడం జరిగింది.

అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు ఒక విషయం విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదొక ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. నోటిమాటల ఆధారంగా నాబార్డులు, హడ్కోలు వేలకు వేల కోట్ల రూపాయల ఋణాలు మంజూరుచేసేస్తాయా? కేవలం ప్రభుత్వం ఇచ్చిన పేపర్ ప్రకటనల ఆధారంగా ఫండింగ్ వచ్చేస్తుందా? బాధ్యతగల ఆర్థిక సంస్థలు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టుని క్షుణ్ణంగా అధ్యయనం చేయకుండా అంత పెద్ద మొత్తాన్ని రుణంగా అందించడం ఎక్కడైనా జరుగుతుందా? గౌరవ సభ్యులు ఒక్కసారి ఈ విషయాలన్నీ ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

డీటైల్డ్ ప్రాజెక్టుకి రూపకల్పన చేసే క్రమంలో గత ప్రభుత్వాలు ఆనవాయితీగా EPC అనే ఒక విధానం ప్రవేశ పెట్టారు. దాని విధానం ఏమిటంటే Engineering, Procurement and Construction. ఇంజనీరింగ్ చేసేది కాంట్రాక్టరే. నిర్మాణ సామాగ్రిని కొనుగోలు చేసేది

కాంట్రాక్టరే. చివరికి నిర్మాణం చేసేది కూడా కాంట్రాక్టరే. రేట్లు నిర్ణయం కూడా కాంట్రాక్టరే చేస్తాడు. మరి మన ఇంజనీర్లు చేసే పని ఏమిటి? ప్రభుత్వం ఏమి చేయాలి? కేవలం వారికి కావలసిన సంతకాలు చేయాలి. ఇది గతంలో పాటించిన లోపభూయిష్టవిధానం. ఇందువల్ల ప్రభుత్వ ఖజానాకి నష్టం చేకూరడమే గాక, ఇంజనీరింగ్ విభాగాల ప్రతిష్ట కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వమే ఇంజనీరింగ్ విభాగం పట్ల అవిశ్వాసం ప్రకటించి, వారిని చిన్న చూపు చూసిన తరువాత, మన ఇంజనీర్లు ఏ రకమైన నైతిక స్థైర్యంతో విధులు నిర్వర్తిస్తారు? అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకమంచి ఆలోచన చేసారు. ఒకవైపు ప్రజాధనాన్ని ఆదాచేయడంతో పాటుగా, ప్రభుత్వ ఇంజనీరింగ్ వ్యవస్థకి గౌరవాన్ని సంతరించిపెట్టే విధంగా, వారికే ప్రాజెక్టుని రూపకల్పన చేసే బాధ్యతను అప్పగించి, ఒకకొత్త విధానానికి నాందీ పలికారు.

పంచాయతిరాజ్ శాఖలోని ఇంజనీరింగ్ విభాగం అంచనాలు రూపొందించి, డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్‌ను తయారుచేయడం జరిగింది. నివేదిక మొత్తం క్షుణ్ణంగా చదివిన ముఖ్యమంత్రిగారు సంతృప్తి చెందినప్పటికీ, రేపు రాబోయే విమర్శలను ముందే ఊహించి, దుర్మార్గపు ప్రచారాలను పసిగట్టి, ఈ రిపోర్టును ఒక Third Partyతో చెక్ చేయించమని మాకు ఆదేశమిచ్చారు. ఆ సంస్థ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆమోదం తెలిపిన తరువాతనే టెండర్ల ప్రక్రియను చేపడదామని చెప్పారు. ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా, ప్రాజెక్టు రిపోర్టుని ప్రైవేట్ సంస్థలకు కాకుండా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వ్యాప్కోస్‌కి ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది. వారు మూడు నెలల సమయం అడిగారు.

అధ్యక్షా, నేనొక విషయం చెప్పదలచుకున్నాను. ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని, ప్రజలకిచ్చిన హామీలను మరచిపోయే నాయకులు మనకు తెలుసు. కాని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంటింటికి మంచినీరు అందించలేకపోతే, వచ్చే ఎన్నికల్లో మేము అసలు ఓట్లే అడగం అని చెప్పిన దమ్మున్న నాయకుడు. వ్యాప్కోస్‌కి మూడు నెలల గడువు ఇవ్వడం వల్ల, సమయం వృథా అవుతుందని కొందరు సహచర మంత్రులు అంటే, అది వృథా అని మనం అనుకోరాదు. వారిని క్షుణ్ణంగా అధ్యయనం చేయనివ్వండి. ప్రజలకు పారదర్శకంగా జరిగిందని చెప్పగలిగే స్థితిలో మనం ఉండాలి అని ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. వ్యాప్కోస్ వారు పూర్తిగా అధ్యయనం చేసి, సంతృప్తి చెంది, go ahead అని చెప్పిన తరువాతనే టెండర్లకు వెళ్లడం జరిగింది.

ఈ బృహత్ కార్యక్రమంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రిగారి కార్యాలయంలోగాని, నా కార్యాలయం, ఇంజనీర్-ఇన్-చీఫ్‌గారి కార్యాలయంలో కూర్చుని, క్షేత్రస్థాయిలో పనులు ఏ విధంగా జరుగుతున్నాయో తెలుసుకునే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి, Smart Water Grid పథకంగా దీనిని రూపొందించడం జరిగింది. ఎందుకంటే ఇంత పెద్ద కార్యక్రమంలో ఎక్కడ, ఏ చిన్న లోపం జరిగినా, కమాండింగ్ కంట్రోలింగ్‌కి వెంటనే తెలిసే విధంగా, ఒక డ్యాష్‌బోర్డుని ఏర్పాటు చేసి, ఎక్కడ నీటి సరఫరా జరుగుతున్నది, ఎక్కడ సమస్యలు తలెత్తుతున్నాయి అని తెలుసుకునే విధంగా అధునాతన పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. అభివృద్ధి చెందిన దేశాలలో ఏ విధంగానైతే నీటి ఫ్లోని పర్యవేక్షిస్తారో, మన దగ్గర కూడా ప్రతి ఇంటికి సమాన పరిమాణంలో, ఒకే ప్రెషర్‌తో నీరు వచ్చే విధంగా అధునాతనమైన, అద్భుత పరిజ్ఞానాన్ని ఈ వాటర్ గ్రిడ్ పథకంలో మనం వాడుకోబోతున్నామని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా.

3.40 ప.
ఇంకొక మాట తమరికి చెప్పాలి. ఈ వాటర్ గ్రిడ్‌కి సంబంధించి ఫైనాన్షియల్‌క్లోజర్ అయిందా అని అడిగారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నది. నేరుగా ప్రభుత్వపరంగా ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలంటే బడ్జెట్‌లో పెట్టుకున్నాము. మొదటి బడ్జెట్‌లో రూ.2000కోట్లు, తరువాత రెండో బడ్జెట్‌లో రూ.4000కోట్లు మొత్తం రూ.6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ పరంగా మనం కేటాయింపు చేసుకున్నాం. అయితే ప్రభుత్వానికి ఎఫ్.ఆర్.బి.ఎం పరిమితులుంటాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదివరకు శాసనపరిషత్తులో, శాసనసభలో చెప్పి ఉన్నారు. ఈ ఫిస్కల్ రెస్పాన్సిబుల్ బడ్జెట్ మేనేజ్‌మెంట్‌లో ఉండే పరిమితులేవైతే ఉంటాయో అప్పులు ఇంతవరకు మాత్రమే తెచ్చుకోవచ్చు, దానికి ఎబౌ అండ్ బియాండ్ తెచ్చుకునే దానికి వీల్లేదనే కండీషన్స్ ఏవైతే ఉంటాయో, ఇలాంటి ప్రాజెక్టులు పూర్తికావాలంటే మరి వాటిని అధిగమించాల్సి ఉంటుంది. దానికొరకు తప్పకుండా ఋణసేకరణ చేయాల్సిన బాధ్యత మామీద ఉంటుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ త్రాగునీటి సరఫరాను ఒక స్వయం ప్రతిపత్తిగల కార్పోరేషన్‌గా ఏర్పాటు చేసింది. దానిలో భాగంగానే ఈరోజు రూ.15,000కోట్ల రూపాయలతో హడ్కో ఋణమివ్వడానికి ముందుకొచ్చింది. ఇందాక తమరికి నేను విజ్ఞప్తి చేసినట్లు రూ.3,000కోట్లు నాబార్డు ఋణమిస్తోంది. రూ.2,000కోట్లు మన బ్యాంక్ ఆఫ్ ఇండియా ఋణమివ్వడానికి అంగీకరించింది.

మొత్తంగా రూ.36,000కోట్లల్లో రూ.6,000కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో మనం పొందుపరుచుకున్నాం. మిగతా

రూ.30,000కోట్ల రూపాయల్లో రూ.20,000కోట్ల రూపాయలు ఇప్పటికే ఋణాన్ని ఇప్పటికే సేకరించి ఉన్నాము. మిగతా రూ.10,000కోట్లకు సంబంధించి కూడా చర్చలు జరుగుతున్నాయి. జైకా అనేది జపాన్‌కు సంబంధించిన ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ ఏజెన్సీ. వారు కూడా చాలా తక్కువ వడ్డీకి పెద్ద మొత్తములో ఋణాలు ఇచ్చే సంస్థ. గతంలో కూడా మన రాష్ట్రంలో ఔటర్ రింగ్‌రోడ్డుకు కానీ, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళనకు కానీ వారు నిధులిచ్చి ఉన్నారు. వారిని కూడా సంప్రదించాము. అదే రకంగా ఇతర బ్యాంకులతో కూడా మనం చర్చలు జరుపుతూ ఉన్నాం. మిగతా రూ.10,000కోట్లు కూడా తప్పకుండా అతి త్వరలోనే సేకరిస్తామని మీద్వారా సభకు కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఇంకొక్కమాట కూడా మీద్వారా ఈ సభకు తెలియజేయాలి. మనకు ఒకటేసారి ఏకకాలంలో ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు అవసరముండవు. దశలవారీగా ఖర్చుపెడుతూ పోతాం. రాబోయే మూడు సంవత్సరాలలో ఎలా మన ప్రాజెక్టులు పూర్తవుతూ ఉంటాయో, పనులు పూర్తవుతూ ఉంటాయో, అలా డబ్బులు కూడా చెల్లిస్తూ పోతాం. కాబట్టి ఇప్పటికే మనం సేకరించిన రూ.20000కోట్లు ఏవైతే ఉన్నాయో మనకు రాబోయే రెండేళ్ళవరకూ ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చక్కగా ఈ ప్రాజెక్టును నడుపుకుంటూ సకాలంలో పూర్తిచేసే దిశగా ముందుకుపోతాం. ఆ దిశగా కూడా ఎలాంటి ఆందోళన లేదని కూడా తమరికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ కార్యక్రమంలో మెయింటెనెన్స్‌కు సంబంధించి కూడా కొంతమంది సోదరులు అడిగినారు. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. కాబట్టి రాబోయే రోజుల్లో గ్రామజ్యోతిలో భాగంగా ఏ త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం కమిటీలు గౌరవ సర్పంచ్‌ల సారథ్యంలో, గౌరవ మహిళా సోదరీమణుల సారథ్యంలో నియమించి ఉన్నారో, వాటికే ఈ కార్యక్రమ నిర్వహణ కూడా భవిష్యత్తులో గ్రామాలవారీగా త్రాగునీరు, పారిశుద్ధ్యం కమిటీలు ముఖ్యంగా మా ఆడబిడ్డలకే అప్పజెప్పబోతున్నారు. వారికి కేవలం నిర్వహణ మాత్రమే కాదు. ఈ పనులు జరిగే కాలంలో పర్యవేక్షణ, నాణ్యతా ప్రమాణాల తనిఖీ సరిగా జరుగుతోందా లేదా అనేది కూడా చూసే విధంగా ఉంటుంది. ఎందుకంటే ఇది ఖచ్చితంగా ప్రజల కార్యక్రమం. ప్రజల కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యముంటే కార్యక్రమాలు ఏ రకంగా అద్భుతంగా విజయవంత మవుతాయనడానికి ఒక మిషన్ కాకతీయ, ఒక గ్రామజ్యోతి గొప్ప నిదర్శనాలు.

అదేవిధంగా రేపటి రోజున త్రాగునీరు మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన కమిటీలను బలోపేతం చేయడం ద్వారా గ్రామ గ్రామాన కూడా వారికే ఈ కార్యక్రమాన్ని అప్పజెప్పబోతున్నాం. మా ఆర్.డబ్ల్యు.యస్ డిపార్టుమెంట్ వారికి ఎక్కడ ఎలాంటి సాంకేతిక సహాయం అవసరమయున్నా, మేము పర్యవేక్షించడానికి, సహకరించడానికి వారికి అందుబాటులో ఉంటాం.

ఔటర్ రింగురోడ్డు వెలుపల తొమ్మిది జిల్లాలు ఈ త్రాగునీటి గ్రిడ్ పరిధిలోకి వస్తాయి. ఔటర్ రింగురోడ్డు లోపల ఉండే గ్రామాలు కానీ, హైదరాబాద్ మహానగరం కానీ తెలంగాణ త్రాగునీటి ప్రాజెక్టు పరిధిలోకి రాదు. ఆ కార్యక్రమాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివరేజి బోర్డు వారు ప్రత్యేకంగా చేయబోతున్నారు. అయితే హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు వెలుపల ఉండే పురపాలక సంఘాలు కానీ, నగర పంచాయితీలు కానీ, కార్పొరేషన్ కానీ వాటన్నింటికీ కూడా శుద్ధిచేసిన బల్క్‌వాటర్‌ను మేము సరఫరా చేయబోతున్నాం. ఏ విధంగా అయితే వినియోగదారులకు నీళ్ళు ఇస్తామో అదేరకంగా బల్క్ వాటర్ సప్లైని ప్రతి పురపాలక సంఘానికి, నగర పంచాయితీకి సప్లై చేయబోతున్నాం. పురపాలక సంఘం కావచ్చు, కార్పొరేషన్ కావచ్చు, నగర పంచాయితీ కావచ్చు. వాళ్ళు కూడా మేము ఏ రకంగా గ్రామాల్లో కమిటీలు వేసుకున్నామో అదే పద్ధతిలో స్థానికంగా కమిటీలు వేసుకుని అంతర్గత పైపులైను కూడా వేసుకోవాల్సిన బాధ్యత వారిపైన ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే చాలా అవరోధాలుంటాయి.

అందులో ప్రధానంగా మనం చూసినట్లయితే లక్షా ఇరవై అయిదువేల కిలోమీటర్ల పైపులైన్‌ను తెలంగాణా వ్యాప్తంగా మనం వేయాల్సి ఉన్నప్పుడు చాలా చోట్ల క్రాసింగ్‌లుంటాయి. మనం ఈ ప్రాజెక్టును ఒక్కసారి చూసినట్లయితే 226 చోట్ల ఈ పైపులైను రైల్వేలైన్లను దాటాల్సి ఉంటుంది. రైల్వే క్రాసింగ్స్‌ను దాటాల్సి ఉంటుంది. 540 చోట్ల జాతీయ రహదార్లను దాటాల్సి ఉంటుంది. 3979చోట్ల రహదారులు భవనాల శాఖ రహదార్లను దాటాల్సి ఉంటుంది. 6715చోట్ల పంచాయతీరాజ్ రహదార్లను దాటాల్సి ఉంటుంది. అదేరకంగా 674చోట్ల కాలువలను, నదులను కూడా దాటాల్సి ఉంటుంది. అంటే ఇంతటి బృహత్కార్యం, ఇదొక భగీరథ ప్రయత్నమని ఇందాకే నేను చెప్పాను. ఇది ఆషామాషీగా జరిగే ప్రాజెక్టు కాదు. గౌరవ సర్పంచ్‌లు, ఎం.పి.టి.సిలు, తాగునీరు మరియు పారిశుద్ధ్య కమిటీలో ఉండే మా విలేజ్ ఆర్గనైజేషన్ మహిళా సోదరీమణులు, గౌరవ శాసనపరిషత్తు సభ్యులు, శాసనసభ్యులు, ఎం.పి.లు, జడ్.పి.టి.సిలు, పార్లమెంట్ సభ్యులు అందరూ గట్టిగా

అనుకుని రంగంలో దిగితే తప్ప, ఎక్కడికక్కడ అధికారులకు సహకారాన్ని అందిస్తే తప్ప ఈ కార్యక్రమం మనం అనుకున్నంత వేగంగా పూర్తిచేసుకునే అవకాశం లేదు. అందుకే అన్ని రకాల జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నాం.

స్థల సేకరణ గురించి కూడా కొంతమంది సోదరులు అడిగినారు. స్థల సేకరణకు సంబంధించి మొత్తంగా ఈ ప్రాజెక్టు చూసినట్లయితే 817.74 ఎకరాలను మేము సేకరించాల్సి ఉంది. అందులో ఇప్పటికే దాదాపుగా 400 ఎకరాల భూమి సేకరించి ఉన్నాము. 817 ఎకరాలలో ప్రభుత్వ భూమి 608 ఎకరాలు, అసైన్డ్ భూమి 60 ఎకరాలు, ప్రైవేటు భూమి 146 ఎకరాలు. చాలా చోట్ల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కడుతున్నామో, ఎక్కడైతే ఇతరత్రా నిర్మాణాలు చేస్తున్నామో అక్కడ మాత్రమే ఈ స్థలాన్ని సేకరిస్తాము తప్ప సాధారణంగా పైపులైను పోయే మార్గాన్ని చాలా ఆలోచించుకునే నిర్ణయించుకున్నాము. పైపులైన్లు సాధ్యమైనంతవరకు జాతీయ రహదారుల వెంబడి, పంచాయతీరాజ్ రహదారుల వెంబడే తీసుకుపోతాం తప్ప ఎక్కడా వ్యక్తిగతంగా ఎవరికీ కూడా నష్టం జరిగే విధంగా వారి పొలాలనుంచో, వారి ఇళ్ళముందునుంచో తీసుకెళ్ళే ఆలోచన మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

అధ్యక్షా, ఇప్పుడే సోదరులు నల్లగొండ జిల్లాకు సంబంధించిన శాసన పరిషత్తు సభ్యులు చెప్పినారు. ఏ రకంగా ఫ్లోరైడ్ అనే మహమ్మారి ఆ జిల్లాను పట్టి దశాబ్దాలపాటు పీడించిందో, ఏ రకంగా ఈరోజు విధివంచితుల మాదిరిగా ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన నిర్లక్ష్యానికి రెండు లక్షల మంది వారి బొక్కల్లో మూలుగ చచ్చిపోయి దురదృష్టవశాత్తూ ఈరోజు శాపగ్రస్తులుగా మారిపోయినారు. అన్నీ కూడా మన కళ్ళముందుండే అనుభవాలు.

గతంలో గౌరవ సభాపతిగారు ఒక బృందాన్ని ఆ ప్రాంతాలకు తీసుకొనిపోతే వారు ప్రస్తావించిన బట్లపల్లి, మునుగోడు, అదేవిధంగా పక్కనే ఉండే దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలన్నింటినీ శాసన సభ్యుడిగా నేను కూడా తిరిగి చూసి వచ్చాను. అనుభవపూర్వకంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఆనాడు జల సాధన యాత్రలో భాగంగా నల్లగొండ జిల్లాలో తిరగడం మాత్రమే కాదు, ఆయన స్వయంగా ఒక కవి, ఒక రచయిత, ఒక కళాకారుడు. ఆయన కూడా పాట రాసినారు. "చూడు చూడు నల్లగొండ – గుండె మీద ఫ్లోరైడ్ బండ" అంటూ ఆనాడు నల్లగొండ హృదయవేదనను మొత్తం ప్రపంచం ముందు పెట్టి ఆవిష్కరించిన ఆనాటి ఉద్యమ నాయకుడే ఈరోజు ప్రభుత్వ అధినేతగా ఉన్నారు కాబట్టి ఏ శాపగ్రస్థులైతే సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఫ్లోరైడ్ మహమ్మారితో వంచింపబడ్డారో, పీడింపబడ్డారో వారందరికీ కూడా శాపవిమోచనం చేయడానికి ముఖ్యమంత్రిగారు భగీరథ ప్రయత్నమేదైతే చేస్తున్నారో తప్పకుండా ఇది ముమ్మాటికీ ప్రజల సహకారంతో విజయవంతమవుతుందనే విశ్వాసం నాకుంది.

అధ్యక్షా, ఈ కార్యక్రమంలో అందుకే ఏ నల్లగొండ జిల్లా అయితే ఛిద్రమైందో, ఏ నల్లగొండ జిల్లా అయితే శాపగ్రస్తంగా మారిపోయిందో కేవలం మంచినీరును అందించలేక గత పాలకుల నిర్వాకంవల్ల ఈరోజు అదే నల్లగొండ జిల్లా చౌటుప్పల్ కేంద్రంగా మనం ఒక 60 అడుగుల పైలాన్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారి చేతులమీదుగా ఆవిష్కరించుకున్నాము. ఇందాక అనుకున్నట్లుగా కాలపరిమితితో టైమ్‌బౌండ్ ఫ్యాషన్‌లో పూర్తి చేసుకోబోతున్నాము. ఇలాంటి కార్యక్రమం చేస్తున్నాము. లక్షా ఇరవై అయిదు కిలోమీటర్ల పైపులైన్ వేస్తున్నాము. నేను రెండు శాఖలకు మంత్రిగా ఉన్నాను. పంచాయతీరాజ్ ఒకవైపు, ఐటి ఇంకొకవైపు. రాబోయే రోజులలో భారత్‌నెట్ అనే కార్యక్రమంద్వారా మొత్తం దేశంలో ఉండే అయిదులక్షల గ్రామాలన్నింటినీ కూడా చక్కగా బ్రాడ్‌బ్యాండ్ ద్వారా ఇంటర్నెట్ అందించాలని కేంద్ర ప్రభుత్వం చెప్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి ఆలోచించింది. కేంద్ర ప్రభుత్వం బ్రాడ్‌బ్యాండ్ ద్వారా గ్రామగ్రామానికి ఇంటర్నెట్ ఇస్తామని చెప్తోంది. మనం ఒక అడుగు ముందుకేసి ఆలోచించి లబ్ధిదారులమీద ఒక్కపైసా ఖర్చు పడకుండా ఇంటింటికి నల్లాను ప్రభుత్వ ఖర్చుతో ఇస్తున్నప్పుడు మనం అదే పైపులైనును, కందకాలేవైతే తవ్వుతున్నామో వాటిలో ఫైబర్ గ్రిడ్‌ను కూడా వేసి ఇంటింటికి ఇంటర్నెట్ ఎందుకు అందించకూడదు? ఇండియాకంటే తెలంగాణ డిజిటల్ ఒక అడుగు ముందుకెందుకు ఉండకూడదని చెప్పి ఆలోచించి మంచినీళ్ళతోపాటే నల్లానీళ్ళతోటి రాబోయే రోజుల్లో ఇంటింటికి ఇంటర్నెట్ కూడా అందించబోతున్నాం.

(అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

పాలకులకు కావలసింది ఆలోచనల్లో స్పష్టత, చేతల్లో నిజాయితీ. అవి రెండూ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారికి సంపూర్ణంగా ఉన్నాయి కాబట్టే ఒక సంవత్సర కాలంలోనే ఈరోజు మనం చాలా ముందడుగు వేశాము. పూర్తిస్థాయిలో హైదరాబాద్‌లో జరగాల్సిన పరిపాలనా తతంగం అన్నిరకాలుగా కూడా సంపూర్ణంగా ముగిసిపోయింది. టెండర్ల ప్రక్రియ పూర్తయిపోయింది. అత్యంత తక్కువ మొత్తంలో ఏజెన్సీలు ఏవైతో కోట్ చేసి ఉన్నాయో వాటికి Letter of Intent ఇచ్చి ఉన్నాము. ఇప్పుడు క్షేత్రస్థాయిలో పనిని ప్రారంభించాల్సి ఉంది. ఆ క్రమంలోనే నేను కూడా గౌరవ ప్రజాప్రతినిధులందరి సహకారం కూడా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇందాక నేను చెప్పినట్లు కేంద్రప్రభుత్వం ఇప్పటికే మనకు అవార్డులను ఇచ్చింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగారు అన్ని రాష్ట్రాలకు ఉత్తరాలు రాసినారు. ఈ ప్రాజెక్టును మీరు గమనించండి. ఈ ప్రాజెక్టును అధ్యయనం చేయండి. తెలంగాణలో చేస్తున్న విధంగా అన్ని రాష్ట్రాల్లో కూడా చేసినట్లయితే చాలా బాగుంటుంది. దేశం మొత్తంమీద రక్షిత మంచినీటి సరఫరా తొందరగా అందించే అవకాశముంటుందని కూడా కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగారు అన్ని రాష్ట్రాలకు కూడా ఉత్తరాలు రాయడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రాజెక్టుకు మేము ఆర్థిక సహాయం అందించడాన్ని గౌరవంగా భావిస్తున్నామని హడ్కో డైరెక్టర్ జనరల్‌గారు కూడా చెప్పినారంటే ఇది ఏ రకమైన ప్రాజెక్టో మనం అర్థం చేసుకోవచ్చు.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఇంకొక్కమాట కూడా చెప్పాలి. కదిపితేనే తేనెటీగలు కుడతాయని పెద్దలు చెప్పేవారు. కానీ కదపకపోయినా, నోరు మెదపకపోయినా క్షుద్ర రాజకీయాలు నిండు జీవితాలను కుడతాయని ఒక మహాకవి అన్నారు. ఈరోజు మన రాష్ట్రంలో ప్రతిపక్షాల పరిస్థితి అట్లాగే ఉంది. చాలా విచిత్రమైన, విడ్డూరమైన మాటలు మాట్లాడుతున్నారు. అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.36,000 కోట్లు ఏమి అవసరం అని ఒకాయన అంటాడు. మీరు కమీషన్ల కోసమే ఈ పథకాన్ని చేపడుతున్నారని అంటున్నారు. వారివి కమీషన్ల అలవాట్లు. మాది మాత్రం Mission modeలో పనిచేసే అలవాటు తప్ప ఇంకో అలవాటు లేదు. వారివి స్కాములు. తెలంగాణ ప్రభుత్వానివి స్కీములు. పచ్చకామెర్ల వాళ్ళకు లోకమంతా పచ్చగానే కనబడుతుందన్నట్లు వారు గతంలో చేసిన కార్యక్రమాలు, దరిద్రపు వ్యవహారాలన్నీ ఈ ప్రభుత్వం కూడా చేస్తుందేమో అనే ఒక ఆలోచనతో వారు మాట్లాడుతున్నారు తప్ప ఇంకోటి కాదు. ఒకాయన ఇందాక నేను చెప్పినట్లు రూ.36,000కోట్లు ఏమవసరమని మాట్లాడిన మహానుభావుడు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిగా పనిచేసిన వ్యక్తి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ మహానుభావుడు మంత్రిగా ఉన్నప్పుడు కిరణ్‌కుమార్‌రెడ్డిగారి ప్రభుత్వంలో ఒక పథకాన్ని ఆమోదించినారు.

అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారి స్వంత జిల్లా అయిన చిత్తూరు జిల్లా కోసం హడ్కో సహకారంతో రూ.7,000కోట్లతో ఇంటింటికి నల్లా ఇచ్చే కార్యక్రమాన్ని అదీ ఒక్క జిల్లాలో మాత్రమే. అదీ ముఖ్యమంత్రిగారి సొంత జిల్లా కాబట్టి దానికి పెద్ద పీటవేసి రూ.7,000కోట్లు ఆనాడు మంజూరు చేశారు. కేబినెట్‌లో ఈ మహానుభావులందరూ మమ అని సంతకాలు కూడా పెట్టినారు. నేను అడుగుతా ఉన్నా. ఒక జిల్లాలో ఇంటింటికి నీళ్ళు ఇవ్వాలంటే మరి రూ.7,000కోట్లు ఖర్చవుతుందని ఆనాడు సంతకాలు పెట్టిన మహానుభావులు తొమ్మిది తెలంగాణ జిల్లాల్లో 85లక్షల ఇండ్లకు మంచినీళ్ళు ఇవ్వాలంటే రూ.36,000కోట్లు ఖర్చవుతుందంటే దానికింత ఆశ్చర్యపోవడమెందుకు అధ్యక్షా. ఇది పారదర్శకంగా వివరణాత్మకమైన ప్రాజెక్టు నివేదికలు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. వారి ముందు కావాలంటే పెడ్తాము. దానికి ఇంత ఆశ్చర్యపోవడం, ఇన్ని రకాల వదంతులు వ్యాపింప చేయడం ఇది ఏ రకమైన సంస్కృతికి, ఏ రకమైన విపరీత మనస్తత్వానికి ధోరణో దయచేసి మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొకమాట కూడా చెప్పాలి. ఇందాకనేను చెప్పినట్లు వారు గతంలో కమీషన్ల కోసమే ప్రాజెక్టులు ఎన్నో కట్టినారు. కమీషన్ల కోసమే కాలువలు తవ్విన మహానుభావులు ఎంతోమంది ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల ప్రజా ధనాన్ని కొల్లగొట్టినవాళ్ళు ఎంతోమంది ఉన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇందాక నేను చెప్పినట్లు పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతో కొన్ని కఠినతరమైన నిబంధనలు కూడా మనం పెట్టుకున్నాము. మొట్టమొదటిది ఈపిసి విధానానికి తిలోదకాలు ఇచ్చినాం. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ అనే విధానము ఏదైతే కాంట్రాక్టర్లకు వరప్రదాయనిగా మారిందో ఆ విధానానికి తిలోదకాలిచ్చినాము. మన గ్రామీణ నీటిసరఫరా విభాగమే ఈ ప్రాజెక్టును డిజైన్ చేసింది.

ఇక రెండవ అంశానికి వస్తే గతంలో ఒక ఆనవాయితీ ఉంది. గతంలో ఏదైనా పెద్ద ప్రాజెక్టును తలపెట్టినప్పుడు అది ఇరిగేషనే కావచ్చు. ఇతర ప్రాజెక్టే కావచ్చు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఉండేది. అంటే ఒక ప్రాజెక్టు డిజైన్ చేసి, కాంట్రాక్టు ఇయ్యంగానే ముందే ఆ కాంట్రాక్టర్‌గారికి వందలకోట్లు అప్పనంగా సమర్పించడం. కాంట్రాక్టర్లకు వందలకోట్లు, నాయకులకు అందులో కమీషన్. ఇది గత ప్రభుత్వ ఆనవాయితీ. తెలంగాణ రాష్ట్రం వచ్చి మన ప్రభుత్వం వచ్చిన తరువాత మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు అనే విధానానికి మంగళం పాడిన ఘనత కూడా కె.సి.ఆర్ ప్రభుత్వానిదే అని నేను గర్వంగా చెప్తున్నాను.

(అధికారపక్షసభ్యుల హర్షధ్వానాలు)

ఎవరైతే కాంట్రాక్టర్లు మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల విధానంలో ప్రభుత్వం తీసుకున్న విధానాలకు కట్టుబడి ఉంటారో వారు మాత్రమే ఇందులో పాల్గొనండి అని స్పష్టంగా టెండరు కండీషన్‌లోనే పెట్టి ఉన్నాము.

ఇక మూడవ అంశానికి వస్తే, ఇబ్బడి ముబ్బడిగా గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన, పలుకుబడి ఉన్న నాయకుల కంపెనీలు. పేర్లు నేను చెప్తే బాగుండదు. గతంలో వాళ్ళందరూ పార్లమెంట్ సభ్యులుగా పనిచేసినవాళ్ళు. పెద్ద పెద్ద నాయకులు. వాళ్ళ పలుకుబడిని ఉపయోగించుకుని వాళ్ళ కంపెనీలకు వేలకోట్ల రూపాయల ప్రాజెక్టులను తెచ్చుకున్నారు. కానీ శక్తికి మించి పనులు తీసుకోవడంవల్ల చివరికి చతికిలపడ్డారు. చెయ్యలేకపోయారు. దానికి గొప్ప ఉదాహరణ మా కరీంనగర్ జిల్లాలో మిడ్‌మానేరు ప్రాజెక్టు. ఒక నిర్మాణ రంగం తీసుకున్నది. మూడేళ్ళలో ప్రాజెక్టు పూర్తికావాలి. ఆశపడి ఒకటేసారి గంపెడన్ని ప్రాజెక్టులు తీసుకున్నారు. ఆనాడు వాళ్ళకున్న పలుకుబడితో రకరకాలుగా తీసుకున్నారు. ఈరోజు చతికిలపడిపోయి మూడేళ్ళలో పూర్తికావాల్సిన ప్రాజెక్టు తొమ్మిదేళ్ళ తరువాత కూడా ఇంకా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది అంటే మరి ఇట్లాంటి నిర్వాకం వల్లనే జరిగింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వేగం పుంజుకున్నది. రాబోయే జూన్‌కల్లా తప్పకుండా ఆ ప్రాజెక్టు పూర్తవుతుందని కూడా ఆశిస్తున్నాం. అందుకే ఏ కంపెనీలైతే ఈ రకంగా ఆర్థికంగా తమ స్థాయికి మించి ప్రాజెక్టులు తీసుకున్న తరువాత చతికిలపడ్డాయో వాటి పరిస్థితిని గమనించి సి.డి.ఆర్ (కార్పొరేట్ డెట్ రీ–స్ట్రక్చరింగ్) అనే క్లాజు పెట్టినాము. అంటే ఏ కంపెనీలైతే వాటి ఆర్థిక వ్యవహారాలు, నిర్వహణా బాగాలేకసిడిఆర్‌కు లోనయ్యాయో ఆ కంపెనీలు ఇందులో పాల్గొనడానికి వీల్లేదనే నిబంధన విధించినాము. కేవలం తెలంగాణలో మాత్రమే పెట్టలేదు. మొత్తం భారతదేశంలోని పది పన్నెండు రాష్ట్రాలు, అందులో బి.జె.పి పాలిత రాష్ట్రాలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా ఉన్నాయి. పది, పన్నెండు రాష్ట్రాలు ఏ నియమాన్నయితే పెట్టుకున్నాయి. ఎందుకంటే ఈ ప్రాజెక్టు చాలా కీలకమైంది. మూడేళ్ళలో పూర్తిచెయ్యకపోతే ఓట్లు కూడా అడగమని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించి ఉన్నారు. మరి సకాలంలో పూర్తి కావాలంటే ఎవరుపడితే వాళ్ళొచ్చి మళ్ళీ ఆశపడి తీసుకుని చతికిలపడితే ప్రాజెక్టు ఆగిపోయే ప్రమాదముంది. అందుకే ఇతర పది, పన్నెండు రాష్ట్రాలు ఏ రకంగానైతే ఈ నిబంధనను పెట్టినాయో అదే రకంగా మనం కూడా పెట్టుకున్నాము. మరి దీని మీద కూడా కొంతమంది యాగీ చేస్తున్నారు.

మొత్తంగా ఒకసారి స్థూలంగా చెప్పాలంటే ఈ ప్రాజెక్టు ఇందాక నేను చెప్పినట్లు టెండర్ల ప్రక్రియ పూర్తయిపోయింది. నా దగ్గర చాలా సమాచారముంది. కానీ సమయమెక్కువగా లేదు. గత పదేళ్ళలో ఈ రాష్ట్రంలో ఎన్ని ప్రాజెక్టులకు టెండర్లు పిలిచినారు? వాటిని ఏ రకంగా ఆనాడు ఎంతమంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు? ఎంత ఎక్సెస్ టెండర్లు జరిగినాయి? ఇవన్నీ నేను చెప్పగలుగుతాను. తప్పకుండా మళ్ళీ సమయమొచ్చినప్పుడు సభ ముందు కూడా పెడతాను. ఈ రోజు మా ప్రతిపక్షనాయకులు కూడా లేరు. ప్రతిపక్షపార్టీలు కూడా లేవు. రైతు బంధులమని చెప్పి ఈరోజు దేశంమీద పడి వారు ప్రచారాలు చేసుకుంటూ ఉన్నారు. యాత్రలు చేస్తున్నారు. వారు మళ్ళీ వచ్చిననాడు తప్పకుండా మళ్ళీ మీరు అవకాశమిస్తే ఆ సమాచారం కూడా వారి ముందు పెడతాను. గత ప్రభుత్వాలు ఏ రకంగా టెండర్లు పిలిచినాయి? ఎంత ఎక్సెస్ టెండర్లకు పోయినారు? ఇవన్నీ కూడా మీ ముందు పెడతాను. ఈరోజు మన ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రూపొందించిన అంచనాలకంటే టెండర్ల ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత రాష్ట్రప్రభుత్వం పెట్టిన కఠినమైన నిబంధనలవల్ల రూ.122కోట్ల ప్రజాధనాన్ని ఆదా చేసినామని కూడా గర్వంగా చెప్తున్నాను. ఇది ఈ రాష్ట్ర చరిత్రలోనే ఒక రికార్డని చెప్పి కూడా తమరిద్వారా ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, కొంతమంది సోదరులు బహుశా రాములు నాయక్‌గారనుకుంటాను ఒక మాట అన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టుకు కూడా అడ్డంతగిలే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అది వాస్తవం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పెద్దలు వారు గతంలో మన తెలంగాణ ప్రాంతంలో పాలమూరు జిల్లాను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించినారు. పాలమూరు జిల్లాను దత్తత తీసుకుని ఆ జిల్లాకూ చేసింది ఏమీ లేదు. వలసపోతున్న ఆ జిల్లా ప్రజలకు తొమ్మిదేళ్ళ కాలంలో ముఖ్యమంత్రిగా ఉండి కూడా చేసిందేదైతే గుండుసున్నా. దత్తత తీసుకున్న జిల్లాకు ఆనాడూ ఏమీ చేసింది లేదు. ఈరోజు ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని చేపట్టబోతే వాటికి అనుమతులు లేవని కృష్ణాబోర్డుకు లేఖ రాస్తారు. అది త్రాగునీటి ప్రాజెక్టు. తెలంగాణలో గొంతెండిపోయిన పాలమూరులాంటి జిల్లాకు, ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న నల్లగొండలాంటి జిల్లాకు, ఏజెన్సీ ప్రాంతాలున్న ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మంలాంటి జిల్లాలకు నీళ్ళిచ్చే ప్రయత్నం చేస్తే దానికి కూడా అడ్డు తగులుతూ కేంద్ర ప్రభుత్వానికి, కృష్ణా అపెక్స్ బోర్డుకు ఉత్తరం రాసినారు. నీటి వాటాలు లేక, స్పష్టత లేకుండానే తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీన్ని ఆపండి అంటూ ఈరోజు లేఖలు రాసినారు. అధ్యక్షా, తమరి ద్వారా సభకు, అదేరకంగా ప్రజలకు కూడా నేను విన్నవించుకోదలచాను.

4.00 సా. ఇంకా కూడా ఈ కార్యక్రమానికి అడ్డుతగిలే కార్యక్రమం గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు మరియు వారి పార్టీ చేస్తుంది. ఈ అంశాన్ని వారికి మరియు ప్రజల విజ్ఞతకే వదిలివేస్తున్నాను. మేము చెప్పేది చెప్పాము. ఇంకా కూడా అడ్డుతగల దలచుకుంటే తప్పకుండా... ఎవరు అడ్డమొచ్చినా గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో ఏవిధంగా చెప్పారో, అసాధ్యమనుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని సుసాధ్యం చేసుకున్నాము, అదేవిధంగా ఎవరు అడ్డమొచ్చినా ఎన్ని రకాల కుట్రలు కుతంత్రాలు చేసినా, ఈ ప్రాజెక్టుని మూడేళ్లలో తప్పకుండా పూర్తి చేసి తీరతామని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

కొంతమంది సోదరులు మాట్లాడుతూ, మంచినీళ్లు లేని ఊర్లకు పిల్లనివ్వడం లేదని అంటున్నారు. నేను నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నెల్లవల్లపల్లి గ్రామానికి వెళ్లాను. అక్కడ ఒక మహిళా సోదరి మా ఊర్లో త్రాగు నీళ్లు బాగాలేవని, మా కొడుక్కి పిల్లనివ్వడం లేదని చెప్పింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఈ వార్తలు గత చరిత్ర పుటలలో తప్పకుండా మిగిలిపోతాయి. ఎక్కడా కూడా మంచినీళ్లు లేనందుకు పిల్లనివ్వరు అనే మాట లేకుండా చూసుకునే బాధ్యత మాది.

మా సోదరులు గిరిజన నాయకులు శ్రీ రాములు నాయక్ ఏజెన్సీ ప్రాంతాలలో, తాండాలలో మంచినీళ్లు సరఫరా చేస్తారా? అని అడిగారు. తాండాలు, గూడేలు, ఊరికి చివర విసిరేసినట్లు ఉండే ఏ బస్తీకైనా ఇంటింటికి నీళ్లు ఇవ్వవలసిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రిగారు మా మీద పెట్టారు. కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి నీళ్లు తీసుకుని వచ్చే గిరిజనపుత్రికల వార్తలు ఏనాడు కూడా పత్రికల్లో, పతాక శీర్షికల్లో రాకుండా కేవలం ఆర్ట్ గ్యాలరీల్లో మాత్రమే పరిమితం అయ్యేవిధంగా చేసే బాధ్యత తెలంగాణా ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

మా రాజకీయ ప్రత్యర్థులకు ముఖ్యమంత్రిగారి మీద చాలా స్పష్టత ఉంది, ముఖ్యమంత్రి నిబద్ధత మీద, ఆయన సంకల్ప బలం మీద, పట్టుదల మీద నాకంటే ఎక్కువ అవగాహన వారికే ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఈ ప్రాజెక్టు ఖచ్చితంగా పూర్తవుతుందని వారికి తెలుసు. అందుకే నేను ఒక్కటే ఒక్క మాట చెబుతున్నాను. ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి, మంచినీరు అందించడం ఎంత ఖాయమో ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత వారు రాజకీయంగా మూడు చెరువుల నీళ్లు తాగించడం కూడా అంతేపక్కాగా చేస్తామని తెలియజేస్తున్నాము. తరతరాలుగా దగాపడ్డ తెలంగాణ ఆడబిడ్డల కొరకు, ఖచ్చితంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి వారికి జలాభిషేకం చేస్తామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను మరో రెండు మూడు విషయాలు చెబుతాను. సోదరులు జాఫ్రీ గారు మున్సిపాలిటీలను ఏరకంగా సమన్వయం చేస్తారు? అనుసంధానం చేస్తారు? అని అడిగారు. తప్పకుండా అన్ని నగర పంచాయితీలు, మున్సిపాలిటీలను ఈ కార్యక్రమానికి అనుసంధానం చేస్తాము. We will be supplying bulk water directly to the Municipalities. We will be supplying bulk water to the Corporations and Nagar Panchayats also. From there on distribution pipe line will have to be laid by the respective Municipalities, and they will have to be taken care of.

రెండవది హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ కి సంబంధించి వచ్చే పైపు లైన్ హైదరాబాదు నగరానికి అటు ఎల్లంపల్లి నుంచి కానీ, Krishna Phase-III ని కానీ, సకాలంలో పూర్తి చేయాలన్నారు. నేను, గౌరవ మంత్రివర్యులు మహేందర్ రెడ్డి గారు కలిసి ఎల్లుండి ఈ కార్యక్రమం మీద ఒక సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. తప్పకుండా ఈ కార్యక్రమాన్ని....

جیسا کہ ہمارے رضوی صاحب اور جعفری صاحب نے کہا، میں آپ کو ہاؤز کی طرف سے یقین دلانا چاہتا ہوں کہ اس سال کے اندر پوری طرح گوداوری اور کرشنا کا جو پانی ہے، حیدرآباد کے جو بھی issues ہیں، جو بھی shortcomings ہیں، پوری طرح سے ان کو complete کریں گے، یہ تلنگانہ حکومت کا وعدہ ہے۔ اس کو آپ آگے دیکھیں گے۔ ہم نے یہ بھی کر دکھایا ہے آپ کو کہ یہ پہلا موسم گرما تھا جس میں کوئی پاور کٹ نہیں تھا۔ آگے آپ یہ بھی دیکھیں گے اس تلنگانہ ریاست میں پانی کی کوئی کمی نہیں ہوگی، یہ ہمارے ذمہ داری ہے۔ تیسری بات آپ نے پوچھی کہ نئے تالاب بنانے کی جو بات ہو رہی ہے۔۔۔

హైదరాబాదు కోసం ఏవైతే రెండు రిజర్వాయర్లు కడతామన్నామో, ఎందుకంటే చాలామంది హైదరాబాదుని మేమే కట్టినాము, ఇది హైటెక్ నగరం

حیدرآباد کی پریشانی یہ ہے صاحب حیدرآباد کا آج مقام یہ ہے اگر آپ دیکھیں کہ ایک معمولی بارش بھی ہوتی ہے تو پورا شہر رک جاتا ہے تو ہماری آپ سے بھی گزارش ہے کہ حیدرآباد کے آج کے حال کو دیکھتے ہوئے اس کے مدنظر سی ایم صاحب نے ایک فیصلہ لیا کہ ہم دو reservoirs بنائیں گے، اس میں ایک north کی طرف ہوگا، دوسرا south کی طرف ہوگا۔ اس کے لئے land acquisition کرنے کی ضرورت ہے۔ پوری capacity ان دونوں کو ملا کر 30 TMC کی ہوگی۔ باقی آگے چل کر جب بھی حیدرآباد اور زیادہ expand ہوگا، آج جیسے حیدرآباد کی آبادی تقریباً 70 لاکھ ہے official 2011 census کے حساب سے، آگے چل کر یہ double یا triple بھی ہو، پانی کی کمی نہ ہو حیدرآباد جیسے global city کو، اس واسطے سی ایم صاحب نے اس کا پلان بنایا۔ ہمیں امید ہے کہ جلد سے جلد یہ land acquistion بھی ہوگا اور حیدرآباد کی جو بھی کمیاں ہیں، پوری طرح سے ہم ان کی دیکھ بھال بھی کریں گے۔ distribution Pipelines کی جو بات ہوئی جیسا کہ میں نے کہا وہ HMWS کی ذمہ داری ہے اور HMWS اس کام میں لگی ہوئی ہے۔ میں کل متعلقہ لوگوں سے بات کر رہا تھا، انہوں نے بھی بتایا کہ HMWS بھی پہلے ان کو ایک رپورٹ دے چکی ہے اور وہ ایک پراجیکٹ کرنے کے بارے میں سوچ رہے ہیں۔ ہمیں پوری طرح سے امید ہے کہ ہم جلد سے جلد اس problem کا حل بھی نکالیں گے۔ اور جیسا میں نے کہا کہ پرسوں میں اور ہمارے مہیندر ریڈی صاحب اس کا review کر رہے ہیں، اور جلد سے جلد پوری طرح سے ہاؤز کے سامنے اور عوام کے سامنے رپورٹ بھی رکھیں گے اور تب تک حیدرآباد پوری طرح سے پانی کے بارے میں issue free اور problem free ہو جائے گا۔ یہ آپ سب کے سامنے رکھیں گے۔ یہ کہتے ہوئے۔۔۔

ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు గౌరవ ఛైర్మన్ గారికి, సభకు ధన్యవాదములు తెలియజేస్తూ, జై తెలంగాణ.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, ఇంక క్లారిఫికేషన్స్ లేవు గాని, ఇన్ని విషయాలు దాదాపు 50 నిముషాలు చెప్పిన తరువాత కూడా తెలంగాణసమాజానికి అనుమానం ఉండదు. అయితే ఒకటి, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. మంత్రిగారు తమ ప్రసంగంలో చాలా స్పష్టంగా ఓ.హెచ్.ఆర్.ఎస్.లకు సంబంధించిన విషయాలు చెప్పారు. ఓ.హెచ్.ఆర్.ఎస్. అన్ని గ్రామాలలో ఇప్పటి వరకు నిర్మాణం జరుగలేదు. ఒకవేళ లేని వాటికి మళ్లీ మనం ఇప్పుడు నిర్మిస్తామా? అది ఒకటి. రెండవది existing pipelineని వాడుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు. అయితే ఆ పైపు లైన్‌ని వీధి నుంచి ఇంట్లో ట్యాపు తిప్పే దాకా మనమే ఇస్తామా? మూడోది మనం మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పుకున్నాం. అది తప్పకుండా అవుతుందనే విశ్వాసం ఉంది. కానీ ఈ లోపు గ్రామాలలో తిరుగుతుంటే చాలా సమస్యలు కనిపిస్తూ ఉన్నాయి. ఇంతకు ముందు నేను ప్రస్తావించినట్లు ఇప్పటికి నేను సుమారు రూ.55 లక్షల రూపాయలు గ్రామాలలో ఇవ్వడం జరిగింది. So, within the time మళ్లీ ఆర్.డబ్ల్యు.ఎస్ వాళ్ల నుంచి ఎలాగూ వాటర్ గ్రిడ్ వస్తుంది కాబట్టి ఇప్పుడు మేము ఏమి చేయలేమనే మాట మనకు జిల్లాల్లో మరియు గ్రామాలలో వినపడుతోంది, దానికి సంబంధించిన సూచనలు ఇప్పటికే మీ నుంచి ఏమైనా వెళ్లాయా, లేదా చెయ్యాలా? ఎందుకంటే ప్రతి రోజు చాలా విలువైనదే కాబట్టి, ఇది నీళ్లకు సంబంధించిన సమస్య, అప్పటిదాకా ఆగుదామనేది కాదు. కాబట్టి, ఈమూడు సంవత్సరాలలో దీనికి సంబంధించినటువంటి మెకానిజం ఏమైనా బిల్డప్ చేశారా, ఉన్నటువంటి దానిని వాడుకునే ప్రయత్నం చేస్తున్నారా తెలియజేయవలసిందిగా దయచేసి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, శ్రీ కర్నె ప్రభాకర్ గారు చాలా విలువైన ప్రశ్నలు అడిగారు. మొదట ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ గురించి అడిగారు. తప్పకుండా ఇంతకు ముందు చెప్పినట్లు 19 వేల కొత్త ఓ.హెచ్.ఎస్.ఆర్ లు నిర్మాణం చేయబోతున్నాము. అయితే చివరి దశలో వాటి నిర్మాణం చేపడతాము. ఎందుకంటే ఇప్పుడు వాటిని నిర్మించి, ఖాళీగా ఉంచినట్లయితే రకరకాల ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది కాబట్టి చివరిదశలో అంటే ప్రాజెక్టు ప్రారంభమై రెండేళ్లు గడిచిన తరువాత ఆ నిర్మాణాలు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రతి గూడెంలో, ప్రతి తండాలో, ప్రతి హ్యామ్లెట్‌లో ఎక్కడ నీటి అవసరం ఉందనేది మన దగ్గర ఇప్పటికే ఒక అంచనా ఉంది.

శాసన సభ నియోజకవర్గాల వారీగా బుక్‌లెట్లు రూపొందిస్తున్నాము. నేను శాసనసభ్యులందరికీ వారివారి నియోజకవర్గాల బుక్‌లెట్లు అందజేస్తాను. ఎక్కడెక్కడ పైపులైన్లు ఎన్ని వెయ్యబోతున్నాము, ఎక్కడ కొత్త వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కడుతున్నాము, ఎక్కడ ఓ.హెచ్.ఎస్.ఆర్‌లు రాబోతున్నాయనే వివరాలను సంపూర్ణంగా ఇందులో పొందు పరిచాము. ఇలాగే మండల స్థాయిలో ఉండే ప్రజా ప్రతినిధులకు కూడా వారి వారి మండలాలకు సంబంధించిన బుక్‌లెట్లు ఇవ్వబోతున్నాము. ప్రజలకు కూడా మేము మా వెబ్‌సైట్లో పెట్టడంతో పాటు మండల కార్యాలయాల్లో కూడా పటాలు పెట్టబోతున్నాము. ఏ ఊర్లో కొత్తగా వాటర్ ట్యాంక్ కడతాము, కొత్తగా పైపు లైన్ వేయబోతున్నాము, ఎప్పటికల్లా ఆ మండలంలో నీళ్లు వస్తాయనే విషయాన్ని చాలా స్పష్టంగా ప్రజలకు తెలిసేటట్లు పెట్టబోతున్నాము. ఓ.హెచ్.ఎస్.ఆర్‌లో చాలా స్పష్టత ఉంది.

రెండవది వారు పైపులైన్లు కొత్తగా వేస్తారా అని అడిగారు. పైపులైన్లకు సాధారణంగా కొంత జీవిత పరిమాణం ఉంటుంది. కొన్ని 20 ఏళ్లు, 30 ఏళ్లు ఉంటే కొన్ని 50 ఏళ్ల వరకు కూడా మనగలిగే పైపులుంటాయి. ఎక్కడెక్కడైతే పైపులు అవసరమో అక్కడ రాబోయే 30 సంవత్సరాల అవసరాల దృష్ట్యా తప్పకుండా చేస్తాము. మేము ఇప్పటికే ఒక అసెస్‌మెంట్‌కి వచ్చాము, ప్రాథమిక అంచనాకు వచ్చాము. అవసరమైన దగ్గర పాతవాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాము. తప్పకుండా సంపూర్ణంగా వేస్తాము.

మూడోది, ముఖ్యమైనది, ఇంటిలోపలికి కూడా నల్లా ఇచ్చే కార్యక్రమాన్ని మేము మా డిపార్టుమెంటు పరంగా ప్రాజెక్టు కాస్ట్ తగ్గించుకోవడానికి ముఖ్యమంత్రిగారి దగ్గర ఒక ప్రతిపాదన పెట్టాము. మేము ఏం చెప్పామంటే ఇంటివరకు నీళ్లు తీసుకువచ్చి, ఇంట్లో పెట్టుకోమంటే ప్రజలు తప్పకుండా పెట్టుకుంటారు. ఎందుకంటే నీళ్లు రావడమే భాగ్యం కాబట్టి ప్రజలు పెట్టుకుంటారు, మనకు కూడా సుమారు రూ.1,000 నుంచి 1,200కోట్ల దాకా ప్రాజెక్టు కాస్ట్ తగ్గుతుంది. మీరు ఈ రకంగా ఆలోచిస్తే బాగుంటుందని, ముఖ్యమంత్రిగారిని అడిగితే ముఖ్యమంత్రిగారు అంగీకరించలేదు. ప్రజల కోసం రూ.35,000 కోట్లు ఖర్చుపెడుతున్నాము, ఇంకో వెయ్యికోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లైతే, మా ఆడబిడ్డలకు ఇంటిలోపలికి నీళ్లు ఇవ్వవచ్చు. ఆ బాధ్యత నాది, ఈ ప్రభుత్వానిదని ముఖ్యమంత్రిగారు ఆ వెయ్యి కోట్లు కూడా అదనంగా ప్రభుత్వమే భరిస్తూ వారికి నల్లా కనెక్షన్ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

వాళ్లడిగిన అతిముఖ్యమైన ప్రశ్న, ప్రాజెక్టు పూర్తి కావడానికి మూడేళ్లు పడుతుంది కాబట్టి ఈలోపల మా సంగతేంటి, పండుగ నాడు బిర్యాని పెడతారు కానీ, ఇప్పుడు పప్పన్నం ఉండాలి కదా అనే ధోరణి వాస్తవం. తప్పకుండా వారి చేసిన సూచన చాలా విలువైనది. దానికి సంబంధించి, మొన్నటి వేసవి కాలం కూడా చరిత్రలో ఏనాడూ లేదు. రూ.270కోట్లను రాష్ట్రప్రభుత్వ ఖజానా నుంచి సి.ఆర్.ఎఫ్, అదేవిధంగా నాన్-సి.ఆర్.ఎఫ్ ఎప్పుడూ కూడా గతంలో లేదు. మొట్టమొదటి సారిగా ప్రభుత్వం రూ.270కోట్లను ఇచ్చింది. భవిష్యత్తులో కూడా ఈ రాబోయే రెండు సంవత్సరాల కాలంలో కూడా ఎన్.ఆర్.బి.డబ్ల్యు.పి. నిధులు, మా స్టేట్ ఫైనాన్స్ నిధులు ఎక్కడెక్కడ అవసరమో వాటిని తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. ఇంకొక ముఖ్యమైన విషయం చెప్పాలి. ఈ వాటర్ గ్రిడ్ అనేది ఎలక్ట్రిక్ సర్క్యూట్ మాదిరిగా కాదు. ఉదాహరణకు ఖమ్మం జిల్లాకు పాలేరు రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుకుంటున్నాము. పక్కనే ఉండే పాలేరు, రఘునాథపల్లి, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, సూర్యాపేట నియోజకవర్గానికి చాలా స్వల్ప కాలంలో నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. కేవలం సుమారు ఏడాది, ఏడాదిన్నర కాలంలో నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. అంటే నీటి వనరుకి దగ్గరగా ఉండే వారికి, ఎస్.ఆర్.ఎస్.పి తీసుకున్నట్లయితే పక్కనే ఉండే ఆర్మూరు, బాలకొండ నియోజకవర్గాలకు వెనువెంటనే నీళ్లు ఇవ్వచ్చు. హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ పైపులైన్ నుంచి నీళ్లు తీసుకుని దాదాపుగా ఎనిమిది నియోజకవర్గాలకు నీళ్లు ఇవ్వబోతున్నాము.

వాటర్‌గ్రిడ్ సక్సెస్ ఫలితాలను కేవలం సంవత్సరంలోపల కొన్ని నియోజక వర్గాలలో మనం ఆస్వాదించబోతున్నాము. తప్పకుండా సంవత్సరంన్నర లోపలే నల్లగొండ జిల్లాలోని కొన్ని ఫ్లోరైడ్ ప్రాంతాలకి ఏ.కె.బి.ఆర్. నుంచి నీళ్లు తీసుకుని ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని సభకు నేను తెలియజేస్తున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్‌ః అధ్యక్షా, మంత్రివర్యులు నేను అడిగే ప్రశ్నకు ముందుగానే జవాబు చెప్పారు. నేను మండలాల వారీగా నీటిసరఫరా గురించి అడుగుదామనుకుంటే వారు సమాధానం చెప్పేశారు. వాటర్‌గ్రిడ్ వందకు వందశాతం ఫలించుతుంది. ప్రభుత్వం మీద ఆ నమ్మకం ఉంది. రెండవది మంచిపని చేసేటప్పుడు ఏనుగు నడుస్తూ ఉంటే, కొంతమంది అరుస్తూ ఉంటారు. ప్రతిపక్షాలు ఆ విధంగా ఉన్నాయి. తెలంగాణా ప్రజలు ప్రభుత్వం వెంట ఉండి వందకు, వంద శాతం ఈ వాటర్ గ్రిడ్ మీద పని చేస్తున్నారు. ఢిల్లీలో ఏవిధంగా ప్రభుత్వం వాటర్ మీద పడిపోయిందో, అదేవిధంగా వచ్చే ఎన్నికలలో ఇది సక్సెస్ అయితే, మాకు పుట్టగతులుండమనే ఉద్దేశ్యంతో మంత్రివర్యుల మీద ఏదో ఒక ఆరోపణలు చేస్తున్నారు. మంత్రివర్యులు వాటర్ గ్రిడ్‌పై ముందుకు వెళితే వందకు, వంద శాతం తెలంగాణా ప్రజలు మీ వెంట ఉంటారనే ఉద్దేశ్యంతో మీ ద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిః అధ్యక్షా, చాలా అద్భుతంగా సూక్ష్మ వివరాలతో సహా సభ్యులకే గాక, ప్రజలందరికీ తెలిసే విధంగా చెప్పినందుకు మంత్రిగారికి ధన్యవాదములు తెలియజేస్తూ, రెండు చిన్న సందేహాలు ఉన్నాయి. ఫైబర్ ఆప్టికల్ కేబుల్‌కి కేంద్రప్రభుత్వం గత ఐదారు సంవత్సరాలనుంచి రకరకాల ప్లాన్స్‌లో మేము చేస్తున్నామని చెబుతున్నారు. కేంద్రప్రభుత్వం దగ్గర ఇంకేమైనా కొత్త ప్లాన్‌లు ఉన్నాయేమో తెలుసుకొని, వాటిని కూడా దీనితోపాటే ఒకేసారి వేయడం వల్ల మనకు ఖర్చు తగ్గుతుందేమో చూసుకొని, వాటిని అనుసంధానం చేస్తే బావుంటుంది. చాలా రకాలుగా ఒకసారి బి.ఎస్.ఎన్.ఎల్ ద్వారా, కొన్ని సార్లు, ఇతర రకరకాలుగా ప్రణాళికలు చేస్తుంటారు కేంద్ర ప్రభుత్వం వారు. ఉన్నవాటిని వినియోగించుకోవడం, లేకపోతే కొత్త వాటిని ఉపయోగిస్తే బాగుంటుంది. అది ఖచ్చితంగా ఫైబర్ ఆప్టికల్ కేబుల్ ఉన్నట్లయితే చాలా ఉపయోగం ఉంటుంది. నీటితో పాటు ఇంకా ఇతర ఏ టెక్నాలజీనైనా ఉపయోగించుకొని పల్లెలన్నీ కూడా ప్రగతి పథంలో పయనించడానికి ఇది ఉపయోగపడుతుంది.

అలాగే, మనం చాలా సాంకేతికతని, సాఫ్ట్‌వేర్‌ని ఉపయోగిస్తున్నాం, ఎప్పుడు ఏ ప్రాజెక్టు పూర్తవుతుందనే విషయంలో చాలా స్పష్టంగా ఉంది ప్రభుత్వం. కానీ ప్రస్తుత అవసరాల రీత్యా మనం చాలాచోట్ల సి.ఆర్.ఎఫ్‌తో టెంపరరీ రిలీఫ్ చేస్తున్నాము. ఈ సమయంలో ఇక్కడివరకు చేరుకుంటామనే పక్కా ప్రణాళిక ఉన్నట్లయితే వాటి వరకు కొద్దిగా టెంపరరీ రిలీఫ్ చేసుకున్నట్లయితే మనం వేరే నిర్మాణాలకి పోకుండా ఉంటే, కొంత డబ్బు ఆదా అవుతుందనే ఉద్దేశ్యం ఉంది. దాని గురించి కూడా కొద్దిగా వివరించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావుః అధ్యక్షా, మొదట వారు చేసిన సూచన ఏదైతే ఉందో, నిజంగా కూడా ఈరోజు సాంకేతికతకి ఉన్న ప్రాధాన్యం, ముఖ్యంగా ఇంటర్నెట్ కనెక్టివిటీకి ఉండే ప్రాధాన్యం మనందరికీ తెలిసిందే. ఏరకంగా అది ప్రజల జీవితాల్లో విశేషమైన వెలుగులు నింపుతుందో మనందరికీ తెలిసిందే. ఫైబర్ గ్రిడ్ వేయాలన్నా, ఇంకా గ్యాస్ పైపులు వేయాలన్నా లేదా అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ కేబుల్ వేయాలన్నా, ఆ కేబుల్‌కి అయ్యే ఖర్చు తక్కువ, త్రవ్వకాలకు రిస్టోరేషన్‌కు అయ్యే ఖర్చు ఎక్కువ. ఒకవైపు తవ్వుతున్నాం, రిస్టోర్

చేస్తున్నాం కాబట్టి దీనిని పిగ్గీబ్యాక్ చేయాలి. అంటే దానితోపాటు మనం చేసుకున్నట్లయితే ఖర్చు తగ్గుతుందనే ఉద్దేశ్యంతో ఫైబర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వంతో జోడించే ప్రయత్నం చేస్తున్నాం. అయితే కేంద్రప్రభుత్వం చెబుతున్నదేమంటే, ఇంతకు ముందు నేను చెప్పినట్లు, కేవలం గ్రామ పంచాయితీ వరకు ఇస్తామంటుంది. మనమేమంటున్నామంటే, అక్కడి దాకా ఖర్చు మేమే పెట్టుకుంటాము, లాస్ట్ మైల్ మీరివ్వండి అని వారిని అడుగుతున్నాము.

ఒక విషయాన్ని ఈ సందర్భంగా చెప్పాలి. ఇది సంపూర్ణంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్నాము. కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా లేదు. తెలంగాణ త్రాగునీటి ప్రాజెక్టు గురించి కేంద్రంలో మంత్రిగారిని కూడా అడిగాము. అడగలేదని కాదు, మన ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రిని కలిసినప్పుడు కొంత సహాయం చేయండని అడిగాము, చేయలేదు. ఇప్పుడు కేంద్రమంత్రిని కూడా అడిగినా, ఒక్కపైసా సహాయం రాలేదు. అయినప్పటికీ ఎవరో వస్తారని, ఏదో చేస్తారని మనం ఎదురు చూడడం లేదు. వారు వచ్చినా రాకపోయినా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇస్తాం. తప్పకుండా ప్రతి ఇంటికీ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కూడా ఇస్తాం. ఆ విషయంలో మీకు ఎలాంటి అనుమానం వద్దు. తప్పకుండా ఎన్ని రకాలుగా ఆదా చేయగలిగితే అన్ని రకాలుగా ఆదా చేసే ప్రయత్నం చేస్తున్నాము. రెండవది వారు మొదటగా నీళ్లు ఎక్కడ వస్తాయి, దానిని బట్టి మేము కూడా రేపటి రోజున మూడు జిల్లాలకు నేను ఎం.ఎల్.సి గా ఉన్నాను కాబట్టి ఖర్చు పెట్టే విషయంలో నాకు అండర్‌స్టాండింగ్ ఉంటే బావుంటుందని వారు అడిగారు. తప్పకుండా నేను చెప్పినట్లు మండలాల వారీగా, నియోజక వర్గాల వారీగా పూర్తయ్యే తేదీతో సహా మేము వివరాలను అందజేస్తాము. దానికనుగుణంగా మీరు మీ ప్రాధాన్యాలను నిర్దేశించుకోవచ్చు. మీరు అమెరికా నుంచి తిరిగి వచ్చే లోపల మీకు తప్పకుండా వివరాలు సమర్పిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.రాజేశ్వర్ రావు: అధ్యక్షా, మంత్రిగారు ఒక చిన్న విషయం కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో ఒక ప్రాజెక్టు కట్టడం జరిగింది. అది చెరువు ఎండడం వల్ల నీరు ఇవ్వలేకపోతున్నాం. ఆ స్కీము నిరుపయోగమయిందని చెప్పారు. మహారాష్ట్రలో గానీ, కర్ణాటకలో గానీ త్రాగునీటికని నీటినంతా మళ్లించుకుంటున్నారు. మనం ఇన్ని వేల కోట్లు పెట్టేసి మనం రాష్ట్రమంతటా డ్రింకింగ్ వాటర్ ఇచ్చినప్పుడు, ఒక రెండు సంవత్సరాలు సరిపోయేటట్లు, ఇటు కృష్ణానది, అటు గోదావరి రెండు నదులు మనకు ఉన్నాయి కాబట్టి త్రాగునీటి కొరకు నీటిని తీసుకునేందుకు ఇప్పటినుంచే దాని గురించి మీరు ఆలోచిస్తే బావుంటుంది. మనం ఇప్పటికే కరువు కాటకాలతో మూడు సంవత్సరాల నుంచి చాలా కష్టపడుతున్నాము. కాబట్టి రాబోయే దినాలలో ఈ స్కీము బ్రహ్మాండంగా నడవాలంటే ఈ గోదావరి, కృష్ణా నదుల నుండి మనకు రెండు సంవత్సరాలు సరిపోయేంత త్రాగునీటిని నిల్వ చేసుకునేందుకు ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండోది, మంత్రిగారు ఒక మంచి పని చేపట్టారు. గిరిజనులకు, గుట్టలలో ఉండే వారికి ఖచ్చితంగా వాటర్ ఇస్తామని చెప్పారు. మేము వారికి ధన్యవాదములు తెలుపుతూ, ఎస్సీలకు కూడా గ్రామానికి కొంచెం దూరంగా ఉంటారు కాబట్టి, వారికి కూడా ప్రత్యేకంగా ఈ వాటర్‌గ్రిడ్ ఇవ్వాలని మీకు అప్పీల్ చేస్తూ , మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

4.20 సా. శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, వారు చేసిన మొదటి సూచన ప్రకారం, మనం ఈ కార్యక్రమాన్ని ఆలోచనతో రెండు జీవనదులపైన వివిధ పాయింట్స్ నుంచి నీళ్లు డ్రా చేస్తున్నాము. ఉదాహరణకు మీరు ఆ నీళ్లను చూసినట్లయితే, మొన్న శ్రీశైలంలో డ్రా చేసిన నీళ్లను ఎల్లూరు అనే ఊరు దగ్గర మనం నీళ్లను డ్రా చేస్తున్నాము. ఎల్లూరు నుంచి తీసుకున్న నీటి మట్టాన్ని dead storage లో నుంచి మనం తీసుకుంటాము. ఆ సమయానికి లెవెల్ ఏంటి, దానికంటే ఎంత కిందికి పోతుందనే విషయాన్ని గమనించడం జరుగుతుంది. ఎందుకంటే ఎప్పుడైనా, ఏ ఇరిగేషన్ ప్రాజెక్టులో కూడా మొదటి ప్రయారిటీ ఆల్‌వేస్ త్రాగునీరని చెప్పవచ్చు. కరువు వచ్చినా, కరువు కాటకాలు వచ్చినా, ఎంతటి పెద్ద ఇబ్బంది వచ్చినా కూడా dead storage లో 10 శాతం ఖచ్చితంగా మనం నీళ్లను డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. అందుకు గొప్ప ఉదాహరణ సిద్ధిపేట స్కీమ్ అని చెప్పవచ్చు. లోయర్ మానేరు డ్యామ్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడు ఆలోచనతో dead storageలోను మరియు వారి intake structureను కూడా నిర్మింప చేయడం జరిగింది. అందువల్ల ఎంతటి కరువు వచ్చినా, వర్షాలు లేకపోయినా సిద్ధిపేట స్కీమ్ వలన గత 15, 16 సంవత్సరాలుగా ఏనాడు కూడా మంచినీళ్లసమస్య మాత్రం రాలేదు. అదే పద్ధతిలో, దానికి స్ఫూర్తిగా మనం ఈ ప్రాజెక్టును డిజైన్ చేయడం జరుగుతుంది. ప్రతి ప్రాజెక్టులో dead storage లెవెల్ వరకు వెళ్లి మనం నీళ్లను డ్రా చేయబోతున్నాం.

కృష్ణా, గోదావరి నదుల మీద ఎక్కడైతే రిజర్వాయర్లు ఉన్నాయో, వాటి ద్వారా dead storage లెవెల్ నుంచి నీళ్లు తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి అత్యవసర పరిస్థితిలో ఇరిగేషన్ కోసం అన్ని నీళ్లను ఆపేసి, త్రాగునీటి కోసమే నీళ్లను కాపాడుకునే వెసులుబాటు ఉంది కాబట్టి, ఆ ఆలోచనతోనే ముందుకు వెళుతున్నాము. అదే విధంగా ఎస్‌సి కాలనీల గురించి వారు చెప్పడం జరిగింది. తప్పకుండా ఎస్‌సి కాలనీలు గానీ, ఎస్‌టీ తాండాలు గానీ అన్నింటికి కూడా నీళ్లు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా వారు చెప్పిన సూచన విలువైన సూచన, వాటిని పరిగణలోకి తీసుకుంటాము.

## ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that answers pertaining to 19 starred questions, 2 un-starred questions which were not included in the business till date are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are hereby, directed to furnish the replies directly to the Members as regards remain as regards remaining Starred, Un-starred and Short Notice Questions and notice under Rule 70 which were admitted and communicated to the Departments and for which, answers have not been furnished under intimation to this Secretariat.

STATISTICS FOR THE SECOND MEETING OF THE
THIRD SESSION OF THE
TELANGANA LEGISLATIVE COUNCIL
HELD FROM 23.09.2015 TO 07.10.2015

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat. | ::: | 07 |
| 2. | No. of Hours for which the Council worked. | ::: | 26 Hrs. 21 Mts. |
| 3. | No. of Starred Questions answered / Deemed answered | ::: | 33 |
| 4. | No. of answers to Starred Questions placed on the Table of the House on 07.10.2015 | ::: | 19 |
| 5. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 07.10.2015 | ::: | 02 |
| 6. | No. of Shot Discussions Answered | ::: | 03 |

PARTY POSITION IN THE COUNCIL AS ON 07.10.2015

| | | | |
|---|---|---|---|
| 1. | Telangana Rashtra Samithi | :: | 11 |
| 2. | Indian National Congress | :: | 06 |
| 3. | All India Majlis Ittehad-Ul-Muslimeen | :: | 02 |
| 4. | Bharatiya Janata Party | :: | 01 |
| 5. | Progressive Recognized Teachers Union | :: | 02 |
| 6. | Nominated | :: | 06 |
| 7. | Vacant | :: | 12 |
| | TOTAL | :: | 40 |

Now, with the consent of the House, I adjourn the House ***sine die***.

(The House then adjourned *sine die* at 4.22 P.M.)

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**